# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, డిశంబరు 10, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VII నంబరు --4

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 19

**FRIDAY, THE 10th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VII No. - 4**

19 - Agrahayan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాన్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

**( రెండవ సమావేశపు నాల్గవ రోజు )**

**శుక్రవారము, డిశంబరు 10, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**10-12-2004**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానము గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. అధికార తీర్మానము – షెడ్యూల్ కులాల కేటగరైజేషన్ గురించి
7. ప్రతి పక్షం నుండి అధికార తీర్మానానికి సవరణ ప్రతిపాదన
8. అధికార తీర్మానము (ఆమోదించబడినది)
9. సంతాప ప్రతిపాదనలు
10. ప్రభుత్వ బిల్లులు
    1. 2004, భారత స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
    2. 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థల మరియు దేవాదాయ (సవరణ) బిల్లు

    (ప్రతిపాదించబడినవి)
11. లఘుచర్చ

    రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తిచేయుట, వాటికి సంబంధించిన టెండర్ల గురించి

    (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానము గురించి

MR.SPEAKER: I have received notices of Adjournment Motions.

1) Adjournment Motion given notice of by Sri N. Janardhana Reddy and others regarding the plight of farmers due to non availability of electricity, water, supply of quality seeds, minimum support price to the agriculture products is disallowed.

2) One more Adjournment Motion given notice of by Sri M.A. Gafoor and others regarding the failure of the Government to meet the genuine demands of 50,000 Grama Sevaks of whom 90% are S.C., S.T. and B.Cs. is also disallowed.

3) The other Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy and others regarding the plight of thousands of middle class people, pension holders etc. due to cancellation of licence of Prudential Bank by the Reserve Bank of India and the need to merge it with some other bank is disallowed.

4) The other Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding agitation among ryots in the State due to the Government's decision to disconnect 3.5 lakhs pumpsets connections and the Government's inaction towards the farmers who applied for the pump sets connection is also disallowed.

5) And the final Adjournment Motion given notice of by Sri K. Ramulu regarding the need to declare Metpalli as drought mandal in view of severe drought prevailing there is also disallowed.

Now, I am going to the question hour.

(తెలుగుదేశం, సిపిఐ (ఎం), సిపిఐ మరియు బిజెపి పార్టీలకు చెందిన గౌరవ సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: I am going to the question hour.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, 50 వేల పై చిలుకు గ్రామ సేవకులకు సంబంధించిన సమస్య ఇది. వారి సమస్యలు మీకు కూడా తెలుసు.....

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): అప్పులు తెచ్చుకొని,బోర్లు వేసుకుని, పంటలు పండించుకునే దశలో ఎలక్ట్రిసిటీ సప్లయ్‌ను డిస్‌కనెక్టు చేస్తున్నారు, రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ........

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను చదివి వినిపించాను. The contents of the notices I have read out. You are all senior Members. You are aware of the Rules.

(అంతరాయం కొనసాగింపు )

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తే సరిపోతుంది. ఇంతకు ముందు వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పారు. పది, పదిహేను వేల మంది గ్రామసేవకులు ఈ రోజు హైదరాబాద్‌కు వస్తున్నారు. కాబట్టి వారికి కొంత ఊరట కల్పించవలసిన అవసరం ఉంది. ప్రకటన చేయమనండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): సార్, రోశయ్యగారిని చెప్పమనండి. ఇదేమి పెద్ద సమస్య కాదు.

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ, నర్సింహయ్యగారు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చదివి వినిపించాను. మీరు చెప్పిన విషయాలకు ప్రాధ్యాత లేదని అనడం లేదు. పోతే, you come under a different rule. Definitely, we will examine it.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి):అధ్యక్షా, ప్రూడెన్షియల్ బ్యాంక్ గురించి మేము ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ : అది డిస్‌అలౌ అయిపోయిందండీ !

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేశారు. అంతా ముసలి వాళ్లు. వారికే వేరే మార్గం లేదు, చావు తప్ప. ప్రూడెన్షియల్ బ్యాంక్‌ను నమ్ముకుని, డబ్బులు డిపాజిట్ చేశారు. వారందరిని నిండా ముంచేశారు. వాసవి బ్యాంక్, చార్మినార్ బ్యాంకులు కూడా ఇలాగే చేశాయి......

మిస్టర్ స్పీకర్ : ప్రతి అడ్జర్న్‌మెంట్‌మోషనూ ఇంపార్టెంటే. నేను కాదనడం లేదు. You know the provisions and limitations. కావున మీరు వేరే రూపంలో రండి, I will examine and definitely allow whatever is permissible.

శ్రీ చాడా వెంకట రెడ్డి : దాని మీద చర్చ జరగాలి....

MR.SPEAKER: Now, let us go to the question hour.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, 50 వేల మంది గ్రామసేవకుల్లో 90 శాతం ఎస్.సి., ఎస్.టి., బిసి.లే ఉన్నారు. గవర్నమెంట్ రెడీగా ఉంది, మీరు రూలింగ్ ఇవ్వండి.

MR.SPEAKER: I am not denying the importance of it. I am only requesting the Hon'ble Members to come under a different Rule. We will examine it. Kindly bear with me.

డా.ఎన్.జనార్ధన రెడ్డి : మద్ధతు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.....

(తెలుగుదేశం, ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌ.సభ్యుల నుండి ఇంకా అంతరాయం కొనసాగుతూనే ఉంది)

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, ప్రూడెన్షియల్ బ్యాంక్ మీద స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR.SPEAKER: You have made your point. Please take your seat.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ద్వారా మూవ్ చేసిన ప్రస్తావన గురించి ఇదివరకే చాడా వెంకటరెడ్డిగారు 304 నిబంధన కింద నోటీసు ఇచ్చారు. అది వస్తుంది. అప్పుడు దాని మీద సమగ్రంగా చర్చించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు ప్రభుత్వానికి. మీ అందరి ఆలోచనలు వినాలనే ఉంది. మీ ఆలోచనలను వినకూడదు అనే భావంతో లేదు. తప్పకుండా చర్చిద్దాము. అయితే అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో కాకుండా, 304 నిబంధన కింద వస్తుంది, దాని కింద మాట్లాడుదాము.

MR.SPEAKER: Yes, Question No.1208.

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా అడిగారు)

ఎస్....చంద్రబాబునాయుడుగారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, మేము ప్రభుత్వాన్ని రెక్వెస్టు చేసేది రైతుల విషయమై షార్ట్ డిస్కషన్ తీసుకోండి. అందులోనే ఈ రెండు, మూడు ఇష్యూస్ కవర్ అవుతాయి. ఇంకొక ప్రక్క, ప్రూడెన్షియల్ బ్యాంక్‌లో చాలా మంది వృద్ధులు తమ డబ్బుల్ని డిపాజిట్ చేసుకుని, బాధపడుతున్నారు అది క్లోజ్ చేసిన తరువాత. కాబట్టి దాని మీద కూడా ఒక స్టేట్‌మెంట్......

(మీ హయాంలో ఏమి చేశారని కాంగ్రెస్‌పార్టీ సభ్యులు అడిగారు)

ఇవ్వండి. దాంతో ఒకా క్లారిఫికేషన్ వస్తుంది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ప్రూడెన్షియల్ బ్యాంక్ గురించి చెప్పారు చాలా సంతోషము. ఇప్పుడు తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, నేను ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయమై ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి, గతంలో అధికారంలో ఉన్నవారు చాలా వాగ్దానాలు సభకు ఇచ్చారు. కాబట్టి ఈ రోజున పది, పదిహేను వేల మంది గ్రామ సేవకులు ఈ రోజు హైదరాబాద్ వస్తున్నారు. ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మినిస్టర్‌గారూ సభలో ఉన్నారు. రెవిన్యూ మినిస్టర్‌గారు సానుకూలంగా స్పందించారని తెలిసింది. మేము కూడా వారితో మాట్లాడాము. కాబట్టి గ్రామ సేవకులకు కొంత ఊరట కల్గించే విధంగా స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. గ్రామ సేవకుల్లో ఎక్కువ మంది అణగారిన వర్గాల వారే ఉన్నారు. ఒక స్టేట్‌మెంట్ ఇప్పిస్తే సరిపోతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి : సార్, 304 నిబంధన కింద చర్చకు అవకాశం వస్తుందని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషము. ప్రూడెన్షియల్ బ్యాంక్‌లో అనేక మంది వృద్ధులు వడ్డీ వస్తుంది అనే ఆశతో డబ్బుల్ని డిపాజిట్ చేసుకున్నారు. అయితే అది ఈ రోజున దివాళా తీసి, మూసివేయబడింది. కాబట్టి ఆ బ్యాంక్‌ను ప్రభుత్వమే టేకప్ చేస్తే బాగుంటుంది. అదే విధంగా 304 కింద చర్చకు తీసుకునేటప్పుడు ప్రాపర్ టైమ్ మేయిన్‌టేన్ చేస్తూ చర్చిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఎప్పుడు వస్తుందో మాకు నమ్మకం ఉండటం లేదు. కాబట్టి మీరు ఈ అంశానికి ప్రాపర్ టైమ్ ఇచ్చి, చర్చ జరిగేటట్లు చూస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : టైమ్ మేయిన్‌టేయిన్ చేయాలంటే మీ అందరి సహకారం కావాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): రాష్ట్రంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక, సరైన విద్యుత్ సరఫరా లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి ఈ అంశాల మీద షార్ట్ డిస్‌కషన్ కావలసిందే. అదే విధంగా ప్రూడెన్షియల్ బ్యాంక్ డిపాజిట్‌దార్లను ఏ విధంగా ఆదుకుంటారో, వారి విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియవలసి ఉంది కాబట్టి చర్చకు తీసుకోవాలి. గతంలో రాజశేఖర్‌రెడ్డిగారూ కూడా చెప్పడం జరిగింది. నేషనలైజ్డ్ బ్యాంకు లేదా షెడ్యూల్డు బ్యాంకుతో మర్జ్ చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. కాబట్టి షార్ట్ డిస్‌కషన్‌కు తీసుకుంటే ఒక క్లారిటీ వస్తుంది.

MR.SPEAKER: Now, we will go to question hour.

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్): సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ ....

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు మెన్షన్ చేసిన దానిని మీరు బి.ఏ.సి.లో డిస్‌కషన్ చేసి, ఈ సమావేశాల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమయం కేటాయించాలని తమరు నిర్ణయం చేస్తే, ప్రభుత్వం ఆ రకంగా ప్రొసీడ్ కావడానికి ఏ రకమైన అభ్యంతరం లేదు. ఏ ఫార్మ్‌లో పెట్టినా కూడా, బిఎసిలో తమరు డిసైడ్ చేయండి, దాని ప్రకారం ప్రొసీడ్ అవుదాము.

శ్రీ నోముల నరసింహయ్య : గ్రామ సేవకులకు సంబంధించి ఒక మాట చెప్పమనండి అధ్యక్షా. దాని గురించి పెద్దగా డిస్‌కషన్ అవసరం లేదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, రైతులకు సంబంధించి పంపుసెట్లు, డిస్‌కనెక్షన్ అనేది ఒక సమస్య. ప్రూడెన్షియల్ బ్యాంక్‌ను ఇంకొక బ్యాంక్‌తో మర్జ్ చేయాలా వద్దా అనేది ఇంకొక సమస్య. మూడవది, గ్రామ సేవకులకు సంబంధించినది........

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ ప్రభుత్వంలో అన్నీ సమస్యలే ...

శ్రీ కె. రోశయ్య : కిషన్‌రెడ్డిగారూ, మీరు, మీ స్నేహితులు ఇచ్చిన వారసత్వం అది. మీరు అప్పగించిన వారసత్వం అటువంటిది. అధ్యక్షా, తమరి అనుమతితో .....

MR.SPEAKER: We will go into the question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### వరి ఊక నుండి విద్యుదుత్పాదన

ప్రశ్న నెం. 31(1208)

శ్రీ ఎస్.రామలింగారెడ్డి(దొమ్మాట), శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్)– గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) దొమ్మాట నియోజకవర్గంలో తోగూట మండలంలోని తొక్కపూర్ గ్రామంలో వరి ఊక నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంటును ఏర్పాటు చేసిన విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) అయితే, సదరు విద్యుత్ ఉత్పాదక ప్లాంటుకు ప్రభుత్వం ఎంత ఆర్థిక సహాయం సమకూర్చింది?

ఇ) సదరు ప్లాంటు ఇప్పటి వరకు ఎన్ని మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది?

**ఆర్థిక శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరఫున)(శ్రీ కె. రోశయ్య):**

అ)అవునండీ. హైదరాబాదులోని మెస్సర్స్ హర్ష పవర్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ వారు మెదక్ జిల్లా మిర్‌దొడ్డి మండలం కనగల్ గ్రామం వద్ద గ్యాసిఫికేషన్ రూటుపై 1.00 ఎం.డబ్ల్యూ. సామర్థ్యం గల బయోమాస్ ఆధారిత విద్యుత్తు ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరిగింది. 6-3-1999 తేదీన ఈ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. ఈ ప్రాజెక్టు తొక్కపూర్ గ్రామానికి చాలా దగ్గరగా ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్టు స్థలం కనగల్ గ్రామ రెవిన్యూ హద్దులలోకి వస్తుంది.

ఆ) ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 188.35 లక్షలు కాగా, కొత్త ఢిల్లీలోని ఐఆర్ఇడిఏ రూ. 131.90 లక్షల కాలిక రుణాన్ని మంజూరు చేసింది. కొత్త ఢిల్లీలోని సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ సబ్సిడీ నిమిత్తం రూ. 7.02 లక్షల మొత్తాన్ని కూడా మంజూరు చేసింది.

ఇ) ఈ ప్రాజెక్టు స్థాపిత శక్తి 1.00 ఎం.డబ్ల్యూ. 1999 ఏప్రెల్ నుండి 2000 జూలై వరకు 3,99,230 యూనిట్ల విద్యుత్తును ఈ ప్రాజెక్టు ఉత్పత్తి చేసింది. 2000 ఆగష్టు నుండి సాంకేతిక సమస్యల వల్ల ఈ ప్రాజెక్టు పనిచేయడం లేదు.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి : అధ్యక్షా, మా దొమ్మాట నియోజకవర్గంలో ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నియోజకవర్గాల్లో కంటే ఎక్కువుగా రైతులు ఆకలిచావులకు గురవుతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మా నియోజకవర్గం ఇందులో అగ్రస్థానంలో ఉంది. దీనికి కారణం గత ప్రభుత్వాల చర్యలే.....

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :ప్రశ్న వేయండి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : మా నియోజకవర్గంలో తొక్కాపూర్ గ్రామం వద్ద వరి ఊక నుండి విద్యుత్ ఉత్పత్తి చేస్తామంటూ, బోగస్ పేరుతో ఒక ప్రాజెక్టును నిర్మించారు. దానికి గాను రూ.131 లక్షల రుణం ఇచ్చారు. అదే విధంగా 7 లక్షల రూ.లకు పైగా సబ్సిడీ కూడా ఇచ్చారు. ఈ రుణం మరియు సబ్సిడీలను ఇటువంటి బోగస్ కంపెనీలకు కాకుండా, మా నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టి ఉండి ఉంటే, మా దొమ్మాట నియోజకవర్గంలో దారిద్ర్యమే ఉండేది కాదు. ఈ పవర్ ప్రాజెక్టు నుండి 3 లక్షల యూనిట్ల పైగా విద్యుత్ ఉత్పత్తి అయిందని మంత్రిగారు చెపుతున్నారు,అది పచ్చి అబద్దము. 1999 సంవత్సరంలో ప్రారంభించబడిన ప్రాజెక్టు 2000 సంవత్సరానికే మూసివేయడంలోని ఆంతర్యం ఏమిటో ఆలోచించాలి. మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి స్వగ్రామంలో ఈ పవర్ ప్రాజెక్టు ఉంది. కేవలం బినామీ పేర్లతో ఈ ప్రాజెక్టును నడిపిస్తున్నారు. దీనిమీద సమగ్ర విచారణ జరిపించాలి......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం, అంతరాయం )

MR.SPEAKER: It is not allowed.

(అంతరాయం )

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : నన్ను మాట్లాడనీయండి. వీరికి ప్రతిరోజూ ఇదొక అలవాటు అయింది. అధ్యక్షా, గ్రామాల్లో ఈ రోజున ఒక సామాన్య రైతుకి వేయి రూపాయలు అప్పు ఇస్తే, అది కట్టకపోతే బ్యాంకులు రైతుల ఇళ్ల మీద దాడులు చేస్తున్నారు ఋణాలు చెల్లించాలని. అదే 130 లక్షల రూ.ల అప్పు, 7 లక్షల రూ.ల రాయితీ తీసుకొని, బోగస్ పేర్లతో కంపెనీలు ఏర్పాటు చేసిన వారి మీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం శోచనీయం . టి.డి.పి.కి చెందిన వ్యక్తులకు చెందిన ఇటువంటి ఫ్యాక్టరీలు చాలా ఉన్నాయి.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రామలింగారెడ్డిగారూ, ప్రశ్న వేయండి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : 131 లక్షల రూ.ల కుంభకోణం జరిగింది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు కనీసం 5 వేల రూ.లు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. కాని ఇలాంటి దొంగ సంస్థలకు ఇన్ని లక్షల రూ.లను ఇలా ధారాదత్తం చేశారు. కాబట్టి, ఈ కంపెనీ తీసుకున్న ఋణాన్ని, రాయితీలను వెంటనే వసూలు చేసి, ఆ సొమ్మును ప్రజల సంక్షేమం కొరకు, అదే విధంగా ముఖ్యమంత్రి చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, బెంగళూరులో ఉన్నటువంటి Indian Institute of Science వారు ఒక నూతనమైనటువంటి టెక్నాలజీని కనుక్కొన్నారు. ఇది Non-Conventional Energy Ministry కిందకు వస్తుంది. వారిది మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు తొలి ప్రయత్నము. 30 శాతం డీజిల్ మాత్రమే వాడి, 70 శాతం బయోమాస్ వాడి, రెండూ కలిపి పవర్ జనరేట్ చేయడానికి గాను కొత్త టెక్నాలజీని వారు ప్రవేశపెట్టారు. అయితే ఈ పవర్ ప్రాజెక్టు వెనుక ముత్యంరెడ్డిగారు ఉన్నట్లుగా గౌ.సభ్యులు చెపుతున్నారు. వారు ఉన్నారో లేదో నాకైతే తెలియదు, కాని హర్ష పవర్ ప్రాజెక్టు ప్రయివేట్ లిమిటెడ్ అనే సంస్థ ముందుకు వచ్చింది. వారు టేకప్ చేశారు. మొత్తం 1 కోటి 88 లక్షల 35 వేల రూ.ల వ్యయంతో ఈ ప్రాజెక్టును టేకప్ చేశారు. వారు చెప్పినట్లుగానే , 1999 మార్చి, నెల ఆరవ తారీఖున ప్రారంభమై, 2000 సంవత్సరం జూలై వరకు పనిచేసింది. ఆ కాలంలో 3,99,230 యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది. ...

శ్రీ ఎస్. రామలింగారెడ్డి :అది కరెక్టు కాదు ....

శ్రీ కె. రోశయ్య : ఇవన్నీ ప్రభుత్వం దగ్గర ఉన్న అంకెలు. అధికారులు ఇచ్చిన అంకెలు. కాబట్టి దానిని డౌట్ చేయవలసిన అవసరం లేదు. 30 శాతం డీజిల్ మాత్రమే వాడితే, 70 శాతం బయోమాస్ వాడితే ప్రాజెక్టు వయబుల్‌గానే ఉంటుంది. కాని టెక్నాలజీ లోపం వల్ల కాని, మరో కారణం వల్ల కానివ్వండి, 70 శాతం డీజిల్ వాడితే తప్ప అసలు పవర్ జనరేట్ అయ్యే పరిస్థితి రాలేదు. అది టెక్నాలజీ లోపం . అందువల్ల అసలు ప్రాజెక్టునే నడపకుండా ఉండటం మంచిది, విపరీతమైన నష్టాలు వచ్చే దాని కన్నా అని ప్రాజెక్టును మూసివేయడం జరిగింది తప్ప, దీంట్లో మనం ఇంత కంటే అనుమానించవలసిన వ్యవహారం ఏమీ లేదు. ఇది తొలి ప్రాజెక్టు. తొలి ప్రయత్నమే ఇట్లా విఫలం అయింది కాబట్టి ఇక ఇటువంటి ప్రాజెక్టుల ఏర్పాటు కొరకు రాష్ట్రంలో ప్రయత్నాలు జరగడం కాని, అప్లికేషన్స్ రావడం కాని జరగలేదు. ఈ టెక్నాలజీ సరైనటువంటి టెక్నాలజీ కాదని ఈ ప్రాజెక్టు అనుభవం మనకు చెపుతున్నది.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి : గౌరవ మంత్రివర్యులు చెప్పిన సమాధానం చూస్తే, ప్రభుత్వాన్ని సమర్థించాలి కాబట్టి ఆ విధంగా చెప్పినట్లుగా తెలుస్తున్నది, కాని అది కరెక్టు కాదు. ఈ రోజున గ్రామీణ ప్రాంతాల్లో వేయి రూపాయల అప్పు తీసుకున్న రైతుల నుండి, పంట పండకపోయినా, బలవంతంగా వసూలు చేస్తున్నారు. అప్పు మాఫీ చేయడం లేదు, రాయితీ మాఫీ చేయడం లేదు. కాని ప్రాజెక్టులు సాంకేతికపరమైన సమస్యల వల్ల నడవలేదనే కారణాలు చూపుతూ అప్పులు ఎగ్గొడుతున్న కంపెనీల మీద చర్యలు తీసుకోవడం లేదు. తెలుగుదేశం పార్టీ వాళ్లకు చెందిన ప్రాజెక్టులు ఇలాంటివి ....

(తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అంతరాయం )

మా డిమాండ్ ఒక్కటే అధ్యక్షా, బోగస్ కంపెనీకి ఇచ్చిన అప్పును, రాయితీని వసూలు చేసి, ఆ సొమ్మును మా దొమ్మాట నియోజకవర్గ పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలి. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఆలోచించాలి అని కోరుతున్నాను.

MR.SPEAKER: Minister for Finance, do you want to add anything more?

SRI K.ROSAIAH: Nothing.

SRI P.JANARDHANA REDDY: Sir, please allow me to speak.

MR.SPEAKER: This pertains to the Hon'ble Member's Constituency.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు జవాబులో చెప్పినట్లుగా 188 లక్షల 35 వేల రూ.లు ఈ ప్రాజెక్టుకు వ్యయం అయిందన్నారు. అయితే ఇందులో 131 లక్షల రూ.లు మంజూరు చేయడం అయింది, 7 లక్షలరూ.ల సబ్సిడీ ఇవ్వడం జరిగింది. రామలింగారెడ్డిగారు అసలు ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తే కాలేదని చెపుతున్నారు. ఆ రోజున ఉన్న ఆఫీసర్స్ ఈ కంపెనీకి ఋణం ఇప్పించేందుకు సహకరించారు. యాజమాన్యం కూడా లోన్ తీసుకున్న వెంటనే దానిని మూసివేయాలనే ఉద్దేశ్యంతో ప్రాజెక్టును పెట్టినట్లుగా ఉంది. అది వాస్తవమా కాదా ఎంక్వయిరీ చేయిస్తే తెలుస్తుంది. ముందు 30 పర్సెంట్ డీజిల్‌తో నడిపించి విద్యుత్ ఉత్పత్తి చేయాలని అనుకున్నారని, అయితే అది రాను రాను 70 పర్సెంట్ డీజిల్‌ను వాడితే కాని పవర్ జనరేట్ కాని పరిస్థితి వచ్చిందని మంత్రిగారు చెప్పడం జరిగింది. అటువంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎవరు రికమెండ్ చేశారు?

ఉ. 8.50

అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పైన ఆ బాధ్యత ఉన్నదా? రాష్ట్ర ప్రభుత్వం రికమెండ్ చేసిందా లేదా? ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం రికవరీ చేసే ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కె. కళా వెంకట రావు (వునుకూరు): అధ్యక్షా, రాష్ట్రంలో బయోమాస్ ప్లాంట్సు ఎన్ని ఉన్నాయి? ఇందులో ఏ ఏ టెక్నాలజీతో ఎన్ని నడుస్తున్నాయి? బెంగళూరు నుంచి కొత్త టెక్నాలజీ తెచ్చారని వారు చెప్పేరు. అలాంటి టెక్నాలజీలో ఇది ఒకటి అన్నారు. ఇంకా వేరే టెక్నాలజీతో ఏమి నడుస్తున్నాయి? మెదక్‌లో వచ్చిన ఫ్యాక్టరీ గురించి గెలిచిన ఎమ్మెల్యే గారు ఓడిపోయిన ఎమ్మెల్యే గారి మీద అభియోగాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్సులో ఉన్నటువంటి వాటిని కలిగినవి ముఖ్యమంత్రి గారికి, జానారెడ్డి గారికి, ఇంకా కొందరికి ఉన్నాయి. ఆ విధంగా ఎవరెవరికి ఎన్ని ప్లాంట్సు ఉన్నాయి? అవి కూడా బయోమాస్‌తో నడుస్తున్నాయా? వేరే వాటితో నడుస్తున్నాయా, హైడ్రాలిక్‌తో నడుస్తున్నాయా చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Kindly, do not deviate.

శ్రీ కె. రోశయ్య : గౌరవనీయులైన జనార్దన రెడ్డి గారు అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాచారం నమ్మేదానికి వారు తయారుగా లేరు. ఈ సమాచారం పైన మరల ఒకసారి ఆఫీసరు గారితో లేటెస్టుగా చూపించమన్నారు. తప్పనిసరిగా చూపిస్తాము.

( ' జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి ' అని తెలుగుదేశం పక్షం నుండి ఒక గౌరవ సభ్యుడు అన్నారు.)

రోజూ మీరు జుడీషియల్ ఎంక్వయిరీ అంటారు. నిన్న దేవేందర్ గౌడ్ గారు హౌస్ కమిటీ అడిగేరు. అధ్యక్షా, ఈ టెక్నిక్ చూడండి . ఇక్కడ జుడీషియల్ ఎంక్వయిరీ అంటారు. బయటకు వెళ్లి చంద్రబాబు నాయుడు గారు టీవీ కెమెరాల ముందు ' చూశారుగా ఎంత దారుణంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందో! మమ్మల్ని లోపలికి తొయ్యడం కోసమే కదా! ఇబ్బంది పెట్టాలనే కదా!' అని మాట్లాడతారు. ఇది న్యాయంగా ఉందా? దయచేసి ఒక మాట అర్థం చేసుకోండి. మీరు జుడీషియల్ ఎంక్వయిరీ కావాలంటే నిజంగా ఏదైనా కేసు ఉన్నపుడు ఆలోచిద్దాము. ప్రతి దానికి అవహేళన చేసే దానిలాగా ఉండకూడదు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా ..

MR.SPEAKER: Let us not deviate. జనార్దన రెడ్డి గారూ కూర్చోండి. Anything more from the Government? Please take your seat. I am not allowing anything more.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ రకంగా ఎంక్వయిరీ వేయాలంటే హైకోర్టు జడ్జీలు చాలరు. బహుశా సుప్రీం కోర్టు నుంచో, ఇతర రాష్ట్రాల నుంచో కూడా తేవాలి. అందుకని వాటి జోలికి వెళ్లడం లేదు. నేను చెప్పేది ఒకటే. సందేహం ఉన్నపుడు ఒక అధికారిని పంపించి, ఈ సమాచారం కరెక్టా కాదా అని క్రాస్ చెక్ చేయించడంలో తప్పు లేదు. అది ఎంక్వయిరీ కాదు.

రెండవది, గౌరవనీయులైన కళా వెంకటరావు గారు అడిగేరు. బయోమాస్‌తో ఉన్న ప్రాజెక్టులు ఎన్ని నడుస్తున్నాయి రాష్ట్రంలో అని. దీనికి సంబంధించినది కాకపోయినా ఫిగర్సు ఉన్నాయి కాబట్టి చెప్పగలను. మీరు చెప్పినట్లు, ముఖ్యమంత్రి గారికి

ఉంది, జానారెడ్డి గారికి ఉంది, ఇంకా ఎవరికి ఉన్నాయో అన్నారు. కోడెల శివప్రసాదరావు గారికి ఉందని మా వాళ్లు అంటున్నారు. నా వద్ద అయితే సమాచారం లేదు. నేను ఎంతవరకూ చెప్పగలను అంటే ..

MR.SPEAKER: Other than the main question, you please do not answer. Please stick to the main question and answer to that.

శ్రీ కె. రోశయ్య : నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం బయోమాస్‌తో మంజూరైన ప్రాజెక్టుల సంఖ్య 64. 393.25 మెగావాట్ల కెపాసిటీతో మొత్తం కలిపి 64 శాంక్షన్ చేశారు ఇప్పటి వరకూ. కమిషన్ అయి, పని చేస్తున్న ప్రాజెక్టుల సంఖ్య 38. వాటి సామర్థ్యం 206.75 మెగావాట్లు.

బయోమాస్ అంటే, ఫారెస్టు ఉడ్ వాడవచ్చు, లేదా ముళ్ల కంప వాడవచ్చు, పంచదార ఫ్యాక్టరీలలో తయారయ్యేదానిని వాడవచ్చు, వరిపొట్టు వాడవచ్చు. ఇంకా ఇలాంటి మెటీరియల్ అన్నీ కలిపి బయోమాస్ అంటారు. అది ఎక్స్‌పెరిమెంట్ కాదు. బయోమాస్ వాడి పవర్ జనరేట్ చేస్తున్న యూనిట్సు బాగా పని చేస్తున్నాయి. కాని అది new type of experiment. ఇంతకు ముందు రాష్ట్రంలో ఎక్కడా లేదు. ఒక ప్రయత్నం చేశారు. కాని ఆ ప్రయత్నం జయప్రదం కాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రోశయ్య గారికి బాగా తెలుసు. ఈ హౌసులో మా పేర్లు మెన్షన్ చేయడం, ఎంక్వయిరీలు వేయడం అలవాటైపోయింది. నిన్న సాఫ్ట్‌వేర్‌కి వేశారు. పాత ప్రభుత్వం చేసింది కాబట్టి ఇమీడియెట్‌గా ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు. ఈ రోజు కూడా అలాగే వేస్తారనుకుని మావాళ్లు చెప్పారు. మీరు చాలా హుషారుగా ఉన్నారు అన్నిటిమీద వేద్దామని. దీని మీద మాత్రం వెనక్కు పోయారు. నిన్న కూడా ఈజీగా ఒప్పుకున్నారు. మేము టెండర్ల విషయంలో చాలా స్పష్టంగా 4 డిమాండ్సు పెట్టాము. ఆ 4 డిమాండ్సు మీద కూడా ఒప్పుకుంటే బాగుంటుంది. కాబట్టి ఇమీడియెట్‌గా ఒప్పుకోవాలి.

శ్రీ కె. రోశయ్య : ఇది ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చిన ప్రశ్న కాకపోయినా ప్రతిపక్ష నాయకుల పట్ల గల ప్రత్యేకమైన గౌరవం, గుర్తింపుతో జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. మీ తొమ్మిదేళ్ల పరిపాలనా కాలంలో ఎప్పుడైనా తీవ్రమైన ఆరోపణలలో ఒక్క దానికైనా నిలబడి, విచారణకు సిద్ధమై వుండి వుంటే మేము కూడా తయారుగా ఉన్నాం. 9 ఏళ్ల కాలంలో ఆరోపణ లన్నింటినీ తుడిచివేసుకుని, విచారణ అక్కర లేదని మొండిగా భావించిన మీరు – స్థానం మారగానే, 6 మాసాలు కూడా కాకుండానే కొత్త ప్రభుత్వం మీద, ప్రాజెక్టుల మీద, మొదలు పెట్టని ప్రాజెక్టుల మీద అక్షింతలు వేసే ప్రక్రియ చేపట్టడం న్యాయమా? దీని అర్థం ఏమిటండీ?

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా ..

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : అధ్యక్షా.

MR.SPEAKER: The point is clear. There is no deviation. We are in question hour. Let us not get into debate. Kindly take your seat. రామలింగా రెడ్డి గారూ మీరు కూర్చోండి. I will come back to you at a later stage. Let us not deviate. I have called Minister for Commercial Taxes. It has been answered adequately. I am not allowing.

## వర్తకులు పన్నులను ఎగవేయుట

ప్రశ్న నెం.32(1607)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. రాష్ట్రంలో వంట నూనెల అమ్మకాలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్న విషయం వాస్తవమేనా?

బి. నూనె వర్తకులు నిల్వలను ఇతర రాష్ట్రాలలోని తమ బ్రాంచీలకు పంపడ మయిందని రికార్డులలో చూపుతూ పన్నును ఎగవేస్తున్న విషయం వాస్తవమేనా?

సి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి ( కె. రామకృష్ణ) :**

ఎ, బి. కొన్ని కేసులలో అవకతవకలు, పన్ను ఎగవేత జరిగినట్లు గుర్తించడం జరిగింది.

సి. డిమాండ్లను లేవనెత్తిన తరువాత ఎగవేసిన పన్నును వసూలు చేయడమవుతున్నది.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వర్తకులు ఇతర రాష్ట్రాలలో బోగస్ సంస్థలు స్థాపించి, ఇక్కడ పన్నులు ఎగవేత వేస్తున్నారన్నది వాస్తవమని చెప్పారు. సంవత్సరానికి రూ.20-30 కోట్లకు పైన ఎగవేత జరుగుతోంది. వీళ్ల రిటర్న్‌లు దాఖలు చేస్తూ, ఎఫ్ బుక్‌లో నమోదు చేసిన నెంబర్సు ఏవైతే వున్నాయో ఆ వెహికిల్సు నెంబర్లు ఆటోలు, అంబులెన్సులు, బస్సుల నెంబర్లుగా ప్రూవ్ అయిన మాట వాస్తవమా? ప్రూవ్ అయినాక ఆఫీసర్సు ఆ వర్తకుల వద్దకు వెళ్లి అయిపోయిందేదో అయిపోయింది, ప్లీజ్, ఎంతో కొంత కట్టి, తాజాగా రిటర్నులు దాఖలు చేసి, 4 శాతం పన్ను ఎడ్జస్టు చేస్తే చాలని అడిగినది వాస్తవమా? అలా దొరికిన వర్తకుల నుంచి 10 శాతం వసూలు చేయడం పోయి, ఈ విధంగా బ్రతిమలాడటం వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం జరుగుతున్న మాట వాస్తవమా? ఇటువంటి బోగస్ వర్తక సంఘాలు సుమారు 30-40 వరకూ ఉన్నాయి. ఈ విధంగా ఇంకా కంటిన్యూ అవుతోంది. దాని మీద ఏం యాక్షను జరుగుతోంది. వాళ్ల వద్ద ఏ విధంగా రికవరీ చేస్తున్నారు? మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది పూర్తిగా వాస్తవం. చాలా మంది రాష్ట్రంలో ఎడిబుల్ ఆయిల్ మిల్లర్సు టాక్సు ఎగవేస్తున్నారు. గత 2000-01 సంవత్సరం నుంచి ఈ ప్రక్రియ జరుగుతోంది ఈ రాష్ట్రంలో. పూర్తిగా కన్‌సైన్‌మెంట్ సేల్ అని పంపించి, ఇతర రాష్ట్రాలకు పంపించి, టాక్సు కట్టకుండా బోగస్ ఫారమ్సు ఇచ్చి, బోగస్ వెహికిల్సు పెట్టి ఇవన్నీ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఎంక్వయిరీ ఆఫీసర్సును పంపించడం జరిగింది. వాళ్ల పంపించిన ఎసెస్‌మెంటు అయిన రిటరన్సును అన్నింటినీ తెప్పించి, ఎంక్వయిరీ చేయించి, కర్ణాటక, తమిళనాడు, మహరాష్ట్ర, ఒరిస్సా వంటి రాష్ట్రాలకు పంపించి, ఆయిల్సు నిజంగా వెళ్లాయా లేదా అని ఎంక్వయిరీ చేయిస్తే అవి తప్పని ప్రూవ్ అయింది. ఆ రాష్ట్రాలలో టాక్సు కట్టడం లేదు. ఆ వెహికిల్సు అన్నీ అంబులెన్సులు గాను, బస్సులు గాను వేరే పేర్ల మీద వెళ్లాయి. వాటి మీద తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరిగింది. నోటీసులు ఇవ్వడం జరిగింది. క్రిమినల్ కేసులు, ఎఫ్.ఐ.ఆర్.లు పెట్టడం జరిగింది. ఒక వ్యక్తిని అరెస్టు కూడా చేయడం జరిగింది. వాటి మీద డిమాండు నోటీసులు ఇచ్చేక సుమారు రూ.7 కోట్ల 96 లక్షలు టాక్సు రికవరీ చేయడం జరిగింది. ఇంకా రికవరీ చేయాల్సిన అవసరం ఉంది. 4 సంవత్సరాలు దాని మీద ఎంక్వయిరీ వేస్తున్నాము. ఎక్కడెక్కడ ఈ రాష్ట్రంలో ఉన్నాయన్నది చూస్తున్నాము. ఎక్కువగా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో ఉన్నాయి. ఇంకా రాయలసీమ, కాకినాడ, విజయవాడ ప్రాంతాలలో ఉన్నాయి. వాటి మీద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ 9 .00

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, నేను అడిగిన దానికి మంత్రిగారు ఒప్పుకున్నారు . నేను కాదని అనడంలేదు . తాజా రిటరన్స్ దాఖలు చేసే పేరుతో రుసుము 10 శాతం వసూలు చేయకుండా 4 శాతం వసూలు చేస్తున్నారు . దీనిని చూచి ఇతర వర్తకులు మేము కూడా ఈ పని చేయవచ్చు, తాజా రిటరన్ దాఖలు చేయడం వలన 4 శాతం మాత్రమే వసూలు చేస్తున్నారు అనే ఆలోచన వచ్చింది . 12 సంఘాల మీద మాత్రమే మీరు యాక్షన్ తీసుకున్నారు . బోగస్ సంస్థలు ఇంకా 14, 30 వరకు రావడం జరిగింది . వీటిపై మీరు యాక్షన్ తీసుకున్నారా అని అడుగుతున్నాను .

శ్రీ డి నరేంద్ర కుమార్ (పొన్నూరు): నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను . రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి వర్తకులను, కేసులను ఎన్నింటిని ఇప్పటివరకు గుర్తించడం జరిగింది ? వారి దగ్గర పన్ను రు 7 . 5 కోట్లు వసూలు చేశామని చెప్పడం జరిగింది . రికవరీ చేయాల్సిన మొత్తం ఎంత ? రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి వారిని గుర్తించడానికి ప్రభుత్వపరంగా ఏమన్నా ప్రత్యేకచర్యలు చేపడుతున్నారా ?

శ్రీ వి వసంత కుమార్(ఉంగుటూరు): మీ ద్వారా మంత్రిగారిని కోరేది గత ప్రభుత్వంలో టార్గెట్ 2000 ఇండస్ట్రియల్ ప్రమోషన్ స్కీము ఉంచారు . రకరకాల వంటనూనెలు ఉత్పత్తిచేసే చాలా పరిశ్రమలు ఈ స్కీము ద్వారా సేల్స్‌ట్యాక్స్ డెఫర్‌మెంట్, సేల్స్‌ట్యాక్స్ హాలిడే అనే పేరులో వేల కోట్ల రూపాయలు మిస్‌యూజ్ చేశారు . కొన్ని కంపెనీలు ఈ స్కీమును ఉపయోగించుకుని బయట నుండి సెకండ్ హ్యాండ్ మెషీనరీ ఉపయోగించుకొని, కొత్త మెషీనరీగా చూపించి కొన్ని వందల కోట్ల సేల్స్‌ట్యాక్స్ బెనిఫిట్ పొందారు . దయచేసి దానిపై ఎంక్వయిరీ జరిపిస్తారా ? ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన కుంభకోణం విలువ ఎంత ?

శ్రీ కె రామకృష్ణ : ఎడిబుల్ ఆయిల్‌కు సంబంధించి నంతవరకు సమాచారం ఉంది . వాస్తవానికి ఈ రాష్ట్రంలో అమ్మినా, ఇతర రాష్ట్రాలలో అమ్మినా 4 శాతం ట్యాక్స్ కట్టాలి . వారికి నోటీసు ఇవ్వడం వాస్తవం . మళ్లీ వారి దగ్గర రివైజ్డు రిటరన్స్ తీసుకుని అవి కూడా ఇతర రాష్ట్రాలలో వెరిఫై చేసి అవి సక్రమంగా లేకపోతే ఒన్‌టైం ట్యాక్స్ పెనాల్టీగా వేయడం జరిగింది . తరువాత యాక్ట్ 15 (3) ప్రకారం 33 శాతం లెవీ చేయడం జరిగింది . ఈ రకంగా చేయడం వలన రాష్ట్రంలో ఎపిజిఎస్‌టి 41 శాతం గ్రోత్ రేటు రిజిస్టర్ కావడం జరిగింది . వచ్చే 4 సంవత్సరాలలో వీటికి కూడా రు 120 కోట్లు రాష్ట్ర ట్యాక్సెస్ టర్నోవర్ రిబేట్ ఉంటే రు 12 కోట్ల ట్యాక్సెస్‌కు డిమాండ్ ఇవ్వడం జరిగింది . ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వలన ఎడిబుల్ ఆయిల్ సెక్టారులో రు 25 కోట్ల ఆదాయం రాష్ట్రానికి పెరుగుతుంది .

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, నేను అడిగేది అపరాధ రుసుము 10 శాతం ఎందుకు వేయడం లేదు ?

శ్రీ కె రామకృష్ణ : అధ్యక్షా, 4 శాతం ట్యాక్స్ ప్లస్ వన్ టైం 4 శాతం ట్యాక్స్ తీసుకోవడం జరుగుతున్నది . దీనికి సంబంధించి జివో కూడా ఇష్యూ చేశాము . వారితో మీటింగ్ పెట్టాము . రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులర్ రిటరన్స్ ఇచ్చేట్లు, లారీ నెంబరుతో పాటు పవర్ కన్జంప్షన్ డీటెయిల్స్ కూడా ఇవ్వమని అడిగాము . ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేస్తున్నాము . ఈ రకంగా మానీటరింగ్ పెట్టి నీతి, నిజాయితీగా వ్యాపారం చేస్తామని అండర్‌టేకింగ్ వారి దగ్గర తీసుకుని ఇటువంటి వెసులుబాటు ఇవ్వడం జరిగింది .

## జలపాతాల వద్ద మినీ పవర్ ప్రాజెక్టులు

ప్రశ్న నెం . 33 (973)

సర్వశ్రీ జి దేముడు(చింతపల్లి), పి. వెంకట రెడ్డి(మనుగోడు), షేక్ నాజర్ వల్లీ(విజయవాడ – పడమర), ఆర్ రవీంద్ర కుమార్(దేవరకొండ) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ః

ఎ మన రాష్ట్రంలో జలపాతాల వద్ద మినీ పవర్ ప్రాజెక్టులను నిర్మించే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

బి అయితే, ఆ వివరాలేమిటి ?

**ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ( గౌ . ముఖ్యమంత్రిగారి తరఫున )(శ్రీ కె రోశయ్య ):**

ఎ అవునండీ .

బి మన రాష్ట్రంలో షెడ్యూలు ప్రాంతాలు, నాన్ షెడ్యూలు ప్రాంతాలలోని జలపాతాలు వద్ద మినీ పవర్ ప్రాజెక్టుల వివరాలను అనుబంధంలో తెలియజేయడమయింది .

అనుబంధం

రాష్ట్రంలోని జలపాతాల వద్ద మినీ పవర్ ప్రాజెక్టుల వివరాలు ః

1 . నాన్ షెడ్యులు ప్రాంతాలలో ప్రతిపాదనలు ః

| వరుస సంఖ్య | ప్రాజెక్టు ప్రాంతం | జిల్లా | సామర్థ్యం ఎం .డబ్ల్యు | చేపట్టినవారు |
|---|---|---|---|---|
| 1 | ఎత్తిపోతల జలపాతం | గుంటూరు | 1 .000 | ప్రైవేటురంగం ( అటవీ, పర్యాటక శాఖల నుండి ఎన్ ఓసి ఆమోదం కోసం సాగు నీటి శాఖకు డిపిఆర్‌ను పంపడమయింది |
| 2 | తలకోన జలపాతం | చిత్తూరు | 3.000 | ప్రైవేటు రంగం (సాగునీరు, అటవీ, పర్యాటక శాఖల నుండి ఆమోదాలు అందవలసి ఉంది |
| 3 | కృష్ణానదిపై గుండాల జలపాతం | మహబూబ్‌నగర్ | 20 .00 | ఎ . పి . జి . ఇ . ఎస్ . సి . ఓ . |

--------------------------------------------------------------------------
---

రెండవ షెడ్యూలులోని ప్రతిపాదనలు

--------------------------------------------------------------------------
---

| | | | | |
|---|---|---|---|---|
| 1 | కుంటల జలపాతం | ఆదిలాబాదు | 2 .500 | ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి . |
| 2 | దుచెర్తిమట్ట జలపాతం | తూర్పుగోదావరి | 3 .000 | డిటో |
| 3 | జిన్నెలకోట జలపాతం | విశాఖపట్టణం | 2 .000 | డిటో |
| 4 | బల్లుగూడ జలపాతం | విశాఖపట్టణం | 4 .000 | డిటో |
| 5 | పావురాలగుమ్మ జలపాతం | డిటో | 1 .100 | డిటో |
| 6 | రాణాజిల్లెడ జలపాతం | డిటో | 2 .000 | డిటో |
| 7 | కులుకుందన్న కొండ జలపాతం | డిటో | 0 .400 | డిటో |
| 8 | ధరకొండ జలపాతం | డిటో | 3 .000 | డిటో |

--------------------------------------------------------------------------
---

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ఈ జలపాతాల వద్ద మినీ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు ఉంచారు . రాష్ట్రంలో ఎత్తిపోతల జలపాతం, గుంటూరు, తలకోన చిత్తూరు లను ప్రైవేటు రంగానికి, గుండాల జలపాతం, మహబూబ్ నగర్ దగ్గర ఎపిజిఇఎస్ఇవో నిర్మించాలని అనుకున్నారని తెలియజేశారు . ప్రైవేటురంగంలో నిర్మించితే ప్రయోజనం ఏమిటి ? ప్రభుత్వరంగంలో నిర్మించే ఆలోచన ఉందా ? షెడ్యూలు ప్రాంతాలలో 8 ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు . ఇవి కూడా పరిశీలనలో ఉందని అన్నారు . వీటిని ఎప్పటివరకు టేకప్ చేస్తారు ? ఎప్పుడు రూపకల్పన చేస్తారు ? ప్రైవేటు పరంగా చేస్తారా లేక ప్రభుత్వ పరంగా చేసే ఆలోచన ఉందా తెలియజేయాలని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ కె రోశయ్య ః పై రెండు ఒకసారి చదవమనండి . అటవీ పర్యావరణ శాఖల నుండి ఎన్ ఓ సి ఆమోదం కోసం సాగునీటి శాఖకు డిపిఆర్ను పంపడమయింది . షెడ్యూలు ప్రాంతాలలో ఉన్న 8 బహుశా జెన్కో లో ప్రతిపాదన ఉండవచ్చు . ఈ 8 కూడా పరిశీలనలో ఉన్నాయి . దీనికి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన ఇందన శక్తి సంస్థ అనే కొత్త సంస్థ ద్వారా ప్రాజెక్టులను నిర్వహించే ఆలోచన ఇంతవరకు ఉంది . ఇందులో టెక్నికల్గా నాలెడ్జి వున్నవాళ్లు లేరు . గిరిజనులను అన్స్కిల్డ్

వర్కర్లుగా వాడుకుంటాము తప్ప వారితో పవర్ జనరేట్ చేయించడం సాధ్యం కాని మాట . ఇప్పటికే దేశంలో జెన్‌కో మంచి సామర్థ్యం కలిగిన సంస్థగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి . జెన్‌కో ఈ ప్రాజెక్టులను మనకు అప్పగించితే పవర్ ప్రాజెక్టు దగ్గర రెగ్యులర్‌గా వాడుకుని వారి సేవలను నిర్వహిస్తామనే మాట అంటున్నారు . ఈ రెంటి మధ్య ప్రభుత్వ స్పష్టంగా నిర్ణయం తీసుకోలేదు . వారితో చేయించితే ఆ ప్రాంతానికి మేలు జరుగుతుంది, పది మందికీ లపాధి కలుగుతుంది దానితోపాటు పవర్ పర్‌ఫెక్ట్‌గా జనరేట్ అవుతుందని ఎ పి గిరిజన ఇంధన శక్తి సంస్థ ఏర్పాటుచేసేప్పుడు ఈ జలపాతాల దగ్గర సంవత్సరం పొడవునా నీరు ఉంటుంది అనే దానికి అవకాశం లేదు . సవత్సరానికి మూడు నాలుగు మాసాలు వర్షం పడితే అప్పుడు మాత్రమే అవకాశం ఉంటుంది . మిగిలిన సమయం ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉంది . గవర్నమెంట్ తుదినిర్ణయం తీసుకుని , నీటిని ఐడెంటిఫై చేసి, సర్వే చేసి టేకప్ చేస్తే అదనంగా పవర్ జనరేట్ అవుతుందనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, గత ప్రభుత్వం ఏజెన్సీ ఏరియాలలో హైడ్రో జనరేషన్‌కు ఎక్కడ స్కోప్ ఉందో అక్కడ ప్రిఫరెన్స్ ఇస్తే బాగుంటుంది, ఆదాయం వస్తుంది, వయబిలిటీ ఉంటుంది, డ్వాక్రా, సిఎంఇవైకి ఇచ్చి టెక్నికల్ అసిస్టెన్స్ జెన్‌కోకు ఇస్తే సులభంగా ఉంటుందని ఆలోచించాము . ఇది వెలుగు ద్వారా ఎంప్లాయిమెంట్ జనరేషన్ కోసం డబ్బులు మ్యాచ్ చేయడానికి అవకాశం ఉంటుంది . ఇది చేయగలిగితే కొంతమంది పేదవారిని సభ్యులుగా పెడితే వచ్చే లాభాలతో వారు ఎకనామిక్‌గా పైకి వచ్చే అవకాశం ఉంది . అయితే గిరిజనులలో ఒక అపోహ ఉంది . గిరిజన ప్రాంతాలలో వేరేవారు ఇవన్నీ చేస్తున్నారు అని వారు భావిస్తున్నారు . అది పోవాలంటే ప్రభుత్వం ఈ 8 గిరిజన ప్రాంతాలలో స్థానికులకే ఇచ్చి టెక్నికల్, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ చేయగలిగితే వారు పేదరికం నుండి బయటకు వచ్చే అవకాశం ఉంది .
ఉ.9.10

దానిని గురించి ఏమైనా ఆలోచిస్తారా ? ఎందుకంటే ఇంతకు ముందే నిర్ణయం తీసుకున్నాము, మీరు ఆ ఫైల్స్‌ను ఒకసారి చూస్తే మీకు ఒక ఆలోచన వస్తుంది, ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుల సూచనను కూడా దృష్టిలో పెట్టుకుని, జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము. ఇందులో ఒక విషయం ఏమిటంటే, గిరిజన ఇంధన సంస్థ అనే ఒక సంస్థను ఏర్పాటు చేసినపుడు, వారికి ' వెలుగు ' ద్వారా కాని, మరొక పథకం ద్వారా కాని, మరికొంత డబ్బును ఫైనాన్షియల్ సపోర్ట్‌గా ఇవ్వడానికి అవకాశం వుంది. ప్రభుత్వ ఆద్వర్యంలో నడుస్తున్న సంస్థల పనితీరు ఏ విధంగా వుంటుందో తమకు తెలియంది కాదు. ఉదాహరణకు 'లిడ్‌క్యాప్' అనే సంస్థను ఏర్పాటు చేసాము. అయితే దురదృష్టవశాత్తు మేలు జరగవలసిన వారికి జరగకుండా పోయింది. అట్లా కాకుండా, వారి సూచనను దృష్టిలో వుంచుకుని, జాగ్రత్తగా ఫైల్స్‌ను స్టడీ చేసి, గిరిజనులకు మేలు చేకూర్చే ఉత్తమమైన పద్ధతిని అవలంభించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని ఒకటే ఒకటి అడగదలచుకున్నాను. మంత్రి రోశయ్య గారు మాట్లాడుతూ, అన్‌స్కిల్డ్ వర్క్‌ను గిరిజనులకు ఇస్తామని అంటున్నారు. కాని గిరిజన ప్రాంతాలలో కూడా విద్యావంతులైన యువకులు వున్నారు. వారికి మినీ హైడల్ పవర్ ప్రాజక్ట్‌లను ఇస్తున్నారా లేదా ? బినామీ పేర్లతో ముందుకు వచ్చే వారికి కాకుండా అసలైన గిరిజన యువకులను తీసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని చెప్పమని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పాను. ఇంకా ఫైనల్‌గా ఒక డెసిషన్ అంటూ తీసుకోలేదు. గవర్నమెంట్ ఎగ్జామిన్ చేస్తూ వచ్చింది. గతంలో వున్న ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని పరిశీలన చేసారు. అనేకమైన కరస్పాండెన్స్ జరిగింది. ఇప్పుడు కూడా నిజంగా గిరిజనులలో టెక్నికల్‌గా క్వాలిఫైడ్ పీపుల్ వుండి, వారికి నిర్వహించగలిగే సామర్ధ్యం వుంటే, అంతకంటే

ఆహ్వానించదగ్గ పరిణామం ఇంకొకటి లేదు. టెక్నికల్‌గా కావలసిన వారిని బయట నుంచి తీసుకుని పెట్టి నాన్ టెక్నికల్ సర్వీసెస్‌ను లోకల్‌గా తీసుకుంటే ఎట్లా వుంటుంది అనేది కూడా బాగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఇంతకు ముందు నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు. అది కరెక్ట్ కాదు. మేము అప్పుడు నిర్ణయం తీసుకున్నాము. ఆ రోజున ఈ 8 ప్రాజక్టులను కూడా గిరిజనులకే ఇవ్వాలి, గిరిజన ప్రాంతాలలోకి ఎవరూ ప్రైవేటు వ్యక్తులు రావడం కరెక్ట్ కాదు, హైడల్ జనరేషన్‌లో లాభాలు ఎక్కువగా వుంటాయి, ఆ లాభాలు గిరిజనులకు వెళితే బాగుంటుందని నిర్ణయం తీసుకున్నాము.

ఇంకొక విషయం వారు ఏమంటున్నారంటే, గిరిజనులు చేయగలుగుతారా లేదా అని. ఇనీషియల్‌గా వారికి టెక్నికల్ అసిస్టెన్స్ ఇచ్చి, కొంతవరకూ ఆర్థిక సహాయం చేసినట్లయితే వారే సెటిల్ అవుతారు. అక్కడ వచ్చే లాభాలను వేరే వారికి పంచడం కూడా సబబు కాదు. శాసన సభ్యులు గిరిజన ప్రాంతాలనుంచి వచ్చారు, ఇప్పుడు వారు బాగా మాట్లాడ గలుగుతున్నారు, పని చేయగలుగుతున్నారు. అందువల్ల గిరిజన ప్రాంతాలలో వారు కూడా బాగా చదువుకున్న వారు వున్నారు. ఉదాహరణకు 'డ్వాక్రా' గ్రూప్స్ కూడా గిరిజన ప్రాంతాలలో బాగా పనిచేయగలుగుతున్నాయి. కానుగ గింజల నుంచి డీజిల్ కూడా తీయగలుగుతున్నారు. దయచేసి ఆలోచించండి, దీనిని ఎగ్జామిన్ చేయడమే కాకుండా గిరిజనులకు ప్రోత్సాహం కలిగించే విధంగా గిరిజన ఎంటర్‌ప్రెన్యూర్స్‌కే ఇవ్వండని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారి కాలంలో నిర్ణయం జరిగి వుంటే, నిర్ణయం జరగలేదు, పరిశీలనలో వుందని చెప్పే పరిస్థితి లేదు. ఇంతకు ముందు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ నిర్ణయం జరిగితే జరిగిందని చెప్పాను కాని పరిశీలనలోవుందని చెప్పలేదు. పరిశీలనలో వుంటే పరిశీలనలో వుందని చెబుతాను. కాబట్టి It is under examination. అయినా కూడా ప్రతిపక్ష నాయకుల మాట మీద గౌరవంతో మరొకసారి ఆ ఫైల్స్ చూస్తాను.

వారి స్థాయిలోనే డిఫరెంట్ ఆప్షన్స్ వున్నాయి. అసలు ఈ సర్వేను చేసిన వారెవరో చెప్పమనండి. ఒక ప్రైవేటు వ్యక్తి చేసారు. వారు తమకే అవకాశం ఇవ్వమంటే, గిరిజనులను దృష్టిలో వుంచుకుని, మీకు ఇవ్వడం సాధ్యం కాదని వారు చెప్పారు. అనేకమైన ప్రతిపాదనలు జరిగాయి. ఇక్కడ మీ అభిప్రాయం వేరు, మా అభిప్రాయం వేరు అని కాదు. మనందరి అభిప్రాయం కూడా గిరిజనులకు మేలు జరిగేటట్లు చూడాలని. ఇది 'ఎగ్జామినేషన్'లో వుంది. ఈ ప్రభుత్వ భావన కూడా గిరిజనులకు మేలు జరగాలనే. వారి సంక్షేమానికై అనేకమైన కార్యక్రమాలను చేపడుతున్నాము.

ఒక చిన్న సబ్మిషన్ ఏమిటంటే, నిన్న రామకృష్ణుడు గారు వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ – జనరల్‌గా మాకు వచ్చే సమాధానాలు, 'ఎస్ ', 'నో' అని వస్తూ వుంటాయి – అంతవరకే చదివి వినిపించాను. 'ప్రెస్'లో ఇంకొక రకమైన భావన వచ్చింది. మీ పర్మిషన్‌తో నేను దానిని క్లారిఫై చేస్తాను.

శ్రీ వై.రామకృష్ణుడు : సర్, అది కరెక్ట్ కాదు.

MR. SPEAKER: He has clarified. That is enough. He sought my permission.

SRI Y. RAMAKRISHNUDU: But, it is not the right way.

MR. SPEAKER: He is seeking my direction. నిన్న ఈ విధంగా రిపోర్ట్ అయింది, దానికి కొంచం క్లారిఫికేషన్ ఇస్తాను అన్నారు.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఇప్పుడు క్వశ్చన్ అవర్ అవుతోంది. ఇది ఈ రోజు క్వశ్చన్ అవర్ కాని, నిన్నటి క్వశ్చన్ అవర్ కాదు. రోశయ్య గారు కావాలంటే బయట క్లారిఫై చేయవచ్చు. హౌజ్‌లో ఇచ్చిన మెటీరియల్‌ను పత్రికా ప్రతినిధులు అందరూ వ్రాసుకొన్నారు. వారి మీద వేరే అభిప్రాయం వుంటే, వారు వేరేగా చెప్పుకోవచ్చు . కాని నేను క్లారిఫై చేయమని అడగలేదు. Nobody has asked him to clarify yesterday's issue. నిన్నటి విషయం మీద ఇప్పుడు క్లారిఫై చేయడం మంచి సాంప్రదాయం కాదు, తమరు అలౌ చేయకూడదని నా రిక్వస్ట్.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారు వినడానికి తయారుగా లేకపోతే చెవులకు చెయ్యి అడ్డం పెట్టుకోమనండి. నేను తమరి పర్మిషన్ అడిగాను. If you permit I will try to clarify. లేకపోతే ఇనేను బయట క్లారిఫై చేసుకోలేనంత అసమర్ధుడిని కాదు. సభలో ప్రశ్నకు సరిగ్గా సమాధానం చెప్పలేకపోయానే అన్న భావనతో, సభ పట్ల అమితమైన గౌరవంతో చెబుతామనుకున్నాను. రామకృష్ణుడు గారు ప్రశ్న వేసి ఎక్కడికో వెళ్లిపోయారు. నేను ఇప్పుడు చెబుతామనుకుంటున్నాను, మీరు వద్దంటే కూర్చుంటాను. మీరు మరీ అంత టెక్నికాలిటీస్‌లోకి వెళితే I have no objection. If you permit.

MR. SPEAKER: The issue is over. I am going on to the next question. He is only bringing it to my notice.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, మిమ్మల్ని పర్మిషన్ అడగడం గురించి కాదు. రోశయ్య గారికి చాలా ఎక్స్‌పీరియన్స్ వుంది. అంత ఎక్స్‌పీరియన్స్ వుండీ కూడా ఈవాళ క్వశ్చన్ అవర్‌ను నిన్నటి క్వశ్చన్ అవర్‌తో లింకప్ చేయడం ఎంతవరకూ సమంజసం ? It was the property of the House. మా సభ్యులు క్వశ్చన్ అడిగారు, దానికి వారు జవాబు చెప్పారు. పత్రికల వారు వ్రాసుకున్నారు. అది ప్రెస్‌లో వేరే విధంగా వస్తే, మీరు బయట క్లారిఫికేషన్ ఇచ్చుకోవాలి, లేకపోతే సెకండ్ ఆప్షన్ ఏమిటంటే, మేము మిమ్మల్ని అడగాలి. లేనట్లయితే, మీరు దానిని పోస్ట్‌పోన్ చేసి వుండాలి. అంతే కాని, మేము మిమ్మల్ని ఏమీ అడగకుండానే నిన్నటి క్వశ్చన్ గురించి ఈ రోజు క్వశ్చన్ అవర్‌లో చెబుతానంటే ఎట్లా ? రోశయ్య గారి తెలివితేటలు అన్నీ బయటపడుతున్నాయి.

MR. SPEAKER: Now, let us go to the next question.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను రామకృష్ణుడంత చదువుకున్న వాడినీ కాదు, అంత తెలివైనవాడినీ కాదు. ఏదో మామూలు ఎలిమెంటరీ పాఠశాలలో చదువుకున్న వాడిని. If you permit అన్నాను. వారు అడగవచ్చుట. వారు అడిగితే నేను జవాబు చెప్పాలట. మరి వారు నిన్నటి ప్రశ్నను గురించి ఈ రోజు ఎట్లా అడుగుతారండీ ? ఎక్కడనుంచి వచ్చింది వారికి ఆ హక్కు ? అది కరెక్టా ?

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER: I am not allowing anyone on this. The issue is over. I cannot allow debate. Now, Q.No.1777. The mater is closed now.
ఉ.9.20

## రిజిస్ట్రేషన్ – స్టాంపుల శాఖలో అవినీతి చర్యలు

ప్రశ్న నెం.34(1777)

Sri P. Shankar Rao(Shadnagar) - Will the Minister for Revenue be pleased to state:

(a) Whether the Government have received any complaints about the corrupt activities of the Joint Inspector General, Registration & Stamps;
(b) Whether it is also a fact that said officer is continuing in the same place for the several years without transfer; and
(c) If so, the action being taken by the Government in this regard.

**MINISTER FOR REVENUE (SRI D. PRASADA RAO):**

(a) No, Sir.
(b) The cadre strength of Joint Inspector General is only one post in Registration & Stamps Department. Therefore, it is not a transferable post.
(c) Does not arise.

డా. పి. శంకరరావు: మంత్రిగారు ఆన్సర్ టు ఏ ' నో 'అని అన్నారు. ఇది కరెక్ట్ కాదు. వీరి పైన నంబర్ ఆఫ్ కంప్లయింట్స్ ప్రభుత్వానికి వచ్చాయి. ఇంతవరకూ ఎంక్వయిరీ చేయలేదు. బోగస్ స్టాంప్ ఇష్యూలో ఈ అధికారి ఇన్‌వాల్వ్‌అయి ఉన్నారు. నేను స్పెసిఫిక్ కంప్లయింట్ మీ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. మంత్రిగారు ఈఇష్యూని ఏ.సి.బి. ద్వారాకానీ, విజిలెన్స్ ద్వారా కానీ, హౌజ్ కమిటి ద్వారా కానీ ఎంక్వయిరీ చేయిస్తారా? అదే విధంగా వారిని అక్కడి నుండి బదిలీ చేసి ఎంక్వయిరీ చేయించాలి. జాయింట్ ఇన్స్‌పెక్టర్ జనరల్ క్యాడర్‌లో ఒకే ఒక పోస్ట్ ఉందన్నారు. అది బదిలీ చేయదగిన పోస్ట్ కాదన్నారు. స్పెసిఫిక్ కంప్లయింట్ ఉంది. పెద్ద స్టాంప్ స్కాండిల్‌లో ఇన్‌వాల్వ్‌అయి ఉన్నారు. వారిని సస్పెండ్ చేసి తక్షణమే ఎంక్వయిరీ చేయాలి. వారు ఎంత కాలం నుండి అక్కడ ఉన్నారు. ఎంత మంది అధికారులను వారి కాలంలో ట్రాన్స్‌ఫర్ చేశారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. సదరు స్పెసిఫిక్ కంప్లయింట్ తమ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఉప లోకాయుక్త ఇచ్చిన సూచనలు అన్నీ పరిగణనలోకి తీసుకొని, తరువాత ఎటు చర్య అవసరం లేదనే డిసీషన్‌కి డిపార్ట్‌మెంట్ వచ్చింది. ఇంకా ఏమయినా ఇతరత్రా సమాచారం ఉంటే అది పరిశీలన చేస్తాను.

మిస్టర్ స్పీకర్: ఇన్‌ఫర్మేషన్ వస్తుంది. నేను ఫార్‌వర్డ్ చేస్తాను.

## కొండవీడును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం: 35(1170)

సర్వశ్రీ ఎం. రాజశేఖర్ (చిలకలూరిపేట), వై. వెంకటేశ్వర రెడ్డి(సత్తెనపల్లి), ఆర్. వెంకట రమణ (ప్రత్తిపాడు)- గౌ.న పాఠశాల విద్య, పురావస్తు, మ్యూజియం శాఖల మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) కొండవీటి హిల్స్‌పై రెడ్డి రాజుల పాత నిర్మాణాన్ని సంఘ వ్యతిరేక శక్తులు కూల్చివేస్తున్న విషయం వాస్తవమేనా?
బి) అయితే, ఈ నిర్మాణాలను పరిరక్షించేదుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?
సి) కొండవీడును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

**పాఠశాల విద్య, పురావస్తు, మ్యూజియం శాఖల మంత్రి ( శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ) :**

ఎ) అవునండి. అసాంఘిక శక్తులు కొన్ని కొండవీటి ప్రాంతంలో గుప్త నిధుల అన్వేషణకై తవ్వకాలు జరుపుతూ రెడ్డిరాజుల పురాతన కట్టడాలు కొన్ని కూల్చివేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

బి) గతంలో ఈ మాన్యుమెంటు రక్షణకై కాపలాదారులెవ్వరూ నియమించబడలేదు. ఇటీవలి కాలంలో ఆర్కియాలజీ మరియు మ్యూజియం విభాగం ఈ మాన్యుమెంటు వద్ద కాంట్రాక్టు పద్ధతిలో ఇద్దరు సెక్యూరిటి గార్డులను కాపలాకై నియమించింది. స్థానిక గ్రామస్థులను ఈ మాన్యుమెంటును పరిరక్షించుకునే దిశలోచైతన్యవంతులను చేయడం జరుగుతోంది. ఆర్కియాలజీ అసిస్టెంట్ డైరెక్టరు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ఈ ప్రాంతాన్ని తరచుగా సందర్శించి ఈ కట్టడాలను పర్యవేక్షిస్తున్నారు. కొంత కాలంగా ఎటువంటి తవ్వకాలు జరిగిన దాఖలాలు లేవు.

సి) అవునండి. అటువంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎం. రాజశేఖర్ః క్రీ.శ. 14వ శతాబ్దంలో రెడ్డిరాజులు ప్రస్తుత గుంటూరు జిల్లాలో ఉన్న కొండవీడు ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలన చేస్తూ కొండవీడు కొండలపై షుమారు 30 ఎకరాల మైదాన ప్రాంతంలో కోట నిర్మించి దేవాలయాలు నిర్మించారు. ప్రస్తుతం కొన్ని అసాంఘిక శక్తులు, వాటిలో రాజులు నిధులు దాచారని వాటిని కొల్లగొడుతున్నారు. అయితే ఇంతవరకూ ఎటువంటి చర్యలు వాటిని నిరోధించడానికి తీసుకోలేదు. అంతేకాకుండా, ఈ కొండ ప్రాంతాన్ని సందర్శించడం కోసం పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలు ప్రతీ శనివారం, ఆదివారాలలో సందర్శనకు వెళుతున్నారు.

కొండ ఎక్కడానికి ఏ మాత్రమూ సౌకర్యం లేదు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికిగాను ఎప్పటిలోగా చర్య తీసుకుంటారు. అక్కడ సెక్యూరిటీ గార్డ్‌ని పని చేయడానికి ఎప్పటి నుండి నియమిస్తారో తెలియచేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల)ః అధ్యక్షా, 14వ శతాబ్దంలోని ఈ రెడ్డి రాజుల పరిపాలనలో కొండపల్లి సంస్థానం బాగా ప్రసిద్ధి చెందింది. వారంతా బాగా డెవలప్ చేశారు. రెడ్డిరాజులు అక్కడే అంతం అయ్యారు. అది చరిత్ర చెబుతోంది. కొండవీడును ఏ పద్ధతిలో టూరిస్ట్ సెంటర్‌గా డెవలప్ చేస్తారో వివరాలు చెప్పమనండి. రాజశేఖర్‌గారు చెప్పారు. 14వ శతాబ్దంలో వారంతా ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని నెగ్లెక్ట్ చేశారు. కాబట్టి ఈ ప్రాంతాన్ని వెంటనే డెవలప్ చేయాలి. ఎంత కాలం లోపల దీనిని టూరిస్ట్ సెంటర్‌గా డెవలప్ చేస్తారు, ఏ పద్ధతిలో చేస్తారనేది తెలియచేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అధ్యక్షా, ఇది చారిత్రాత్మకంగా చాలా ప్రాముఖ్యత ఉన్న కోట. అక్కడ గుప్త నిధులు ఉన్నాయి. వాటి కోసం అక్కడికి వెళ్లి త్రవ్వడం, కూల గొట్టడం జరుగుతోంది. ఆ కోటను పరిరక్షించాలి. సెక్యూరిటీ గార్డ్‌ని పెట్టడమేకాక ఇతరత్రా చర్యలు ఎంతైనా తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ కోటను పిల్లలు, ఇతరులు చూడడానికి వెళ్లాలన్నా సరయిన రోడ్డు సౌకర్యం, కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, కనీస వసతులు కల్పించే విధంగా ఏ విధమైన చర్యలు చేపడతారో చెప్పాలని కోరుతున్నాను. ఈ ప్రాంతాన్ని ఎప్పటిలోగా టూరిస్ట్ సెంటర్‌గా తీసుకొని ఈ ప్రాజెక్ట్‌ని అభివృద్ధి చేస్తారు. ఇది పురాతనమైనది, కాబట్టి తక్షణమే ఆ విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః ఈ కొండవీడు దుర్గం గుంటూరుకు 25 కి.మీ దూరంలో ఉంది. 13వ శతాబ్ది కాలంలో రెడ్డి రాజులు ఈ చారిత్రక కట్టడాన్ని నిర్మించారని సభ్యులు చెప్పారు. దీని ప్రాశస్త్యం గురించి చెప్పారు. అక్కడ ఉండే గుప్త నిధుల కోసం త్రవ్వకాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇప్పుడు దీని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అక్కడ విద్యార్ధులు శని, ఆదివారాలలో సందర్శిస్తున్నారని అన్నారు. దానికి ముఖ్యంగా ఘాట్ రోడ్డు కావాలి. ఎత్తైన ప్రదేశంలో ఉంది. కొండవీడు కొండ పైకి రోడ్డును నిర్మించాలని అప్పటి శాసనసభ్యులు 27.2.2002నాడు ప్రభుత్వానికి లేఖ రాశారు.

దీని మీద ప్రభుత్వం కలెక్టర్‌కు వివరణ కోరింది. రోడ్డు నిర్మాణం నిమిత్తం రోడ్డు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్‌గారు రోడ్డు నిర్మాణానికి రు.3 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు తయారుచేసి కలెక్టర్‌గారికి పంపారు. అయితే ఈ మొత్తం చాలా ఎక్కువగా ఉననదనీ, ఇంత మొత్తంలో ఖర్చు అవసరం ఉందా లేదా అని కలెక్టర్‌గారు టూరిజం శాఖవారిని అడిగారు. టూరిజంలో నిపుణులైన వారిని పంపి ఘాట్ రోడ్డు నిర్మాణం అవసరం, కొండవీటి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. దీనిపై అప్పటి టూరిజం మేనేజింగ్ డైరెక్టరుగారు 28.12.02 వ తేదీన ఒక లేఖ వ్రాస్తూ కొండవీడు ప్రాంతం టూరిజం అభివృద్ధికి చాలా అనువుగా ఉందని దీని కోసం వాహనా లు నడవగలిగే రోడ్డును నిర్మించాల్సిన అవసరం ఉందనీ అభిప్రాయపడ్డారు.

దీని కోసం ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేయాలని ఆయన సూచించారు. ఈ కొండకు కనీస సదుపాయాలను ఏర్పాటు చేయకుండా టూరిజంని అభివృద్ధి చేయలేమనీ, ఈ విషయంలో రోడ్డు భవనాల శాఖవారు, ఆర్కియాలజీ మ్యూజియం శాఖా వారు చొరవ తీసుకోవాలని టూరిజం యం.డి కోరారు. ప్రస్తుతానికి టూరిజం నిపుణులను పంపించాల్సిన అవసరం లేదని ఆ రోజు ఆయన తిరస్కరించారు. అప్పటి నుండి కొండవీడు కోట అభివృద్ధి ప్రతిపాదన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉండిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన చొరవ తీసుకోవడం జరుగుతోంది. కొండవీడును సమగ్రంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలంటే ముందుగా కొండ మీదకు ఘాట్ రోడ్డును నిర్మించాలి. ఘాట్ రోడ్డు నిర్మాణానికి రు.3 కోట్లు అవసరమని చెప్పడం జరిగింది. ఆర్కియాలజి శాఖకు ఇది తలకు మించిన భారం. ఈ శాఖలో అభివృద్ధి పనులు చేపట్టడానికి గత ఏడాది రు.58 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ ఏడాది బడ్జట్‌లో దీన్ని రు.2.5 కోట్లకు పెంచడం జరిగింది. బహుశా ఈశాఖ ఏర్పాటైన తరువాత ఇంత పెద్ద మొత్తంలో ఇలా కేటాయించడం ఇదే మొదటిసారి. రాష్ట్రంలో ఉన్న అపురూప చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.

ఉ.9.30

ఫలితంగానే ఈ సంవత్సరం నుండి బడ్జెటుని పెంచడం జరిగింది. ప్రాచీన వారసత్వ కట్టడాలకు ఇతరత్రా సంస్థల నుండి ఏదైనా సహాయం లభిస్తుందో ఏమో అనే ప్రయత్నం చేయడం జరుగుతోంది. పర్యాటకశాఖ వారిని కూడా సహకరించాల్సిందిగా కోరుతున్నాము. ఇవన్నీ అందుబాటులోకి వచ్చిన తరువాత, తప్పకుండా అభివృద్ధికి కృషి చేద్దామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- అధ్యక్షా, మంత్రిగారు మూడు శాఖల సమన్వయంతో చేస్తే బాగుంటుందని చెప్పారు. ఈ మూడు శాఖల వారితో సమావేశాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు. ఎప్పటిలోపు నిర్మాణాలు చేపడతారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు చాలా చక్కగా సమాధానం చదివారు. 2002వ సంవత్సరం నుండి వివిధ శాఖల మధ్య కరస్పాండెన్స్ జరుగుతున్నా ఫలితం సూన్యంగా ఉంది. ఆర్కియాలజీ, టూరిజం, దేవాదాయ శాఖ లు ఇన్వాల్వై చేస్తే బాగుంటుదని మంత్రి గారు చెపుతున్న దృష్ట్యా, ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని, చర్యలు గైకొనాలని కోరుతున్నాను. ఈ

చారిత్రాత్మక ప్రదేశం ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురౌతున్న దృష్ట్యా, టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా కొన్ని భవనాలను కట్టించండి. శిధిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్ధరించండి. ఘాట్ రోడ్డు వేయించ ండి, సమగ్రమైన ప్రణాళికను తయారుచేసే నిమిత్తం శాసన సభులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. This act has involved three departments. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొన్నప్పుడే అభివృద్ధి జరుగుతుంది గానీ, కరస్పాన్‌డెన్స్‌ల వల్ల జరగదు. Thank you for giving me this opportunity, Sir.

శ్రీ ఎం. రాజశేఖర్ :- అధ్యక్షా, ఘాటు రోడ్డు నిర్మాణానికి రూ. 3కోట్లు ఖర్చౌతుందని చెప్పారు. కనీసం పిల్లలు కొండపై ఎక్కేందుకు వెంటనే మెట్లనైనా వెంటనే నిర్మించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, ఈ ప్రాచీన కట్టడాల ప్రాధాన్యతను గుర్తించి ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఆర్కియాలజీ, టూరిజం, దేవాదాయ శాఖ మూడింటిని సమన్వయం చేసి ఈ శాఖను పునరుద్ధరించడం జరుగుతుంది. సభ్యులు ఇచ్చిన సూచనల కంటే ముందుగానే, నేను టూరిజం,ఎండోమెంట్ శాఖల మంత్రులకు ఒక ప్రపోజల్ ఇవ్వడం జరిగింది. సంబంధిత విషయమై ఈ మూడు శాఖలు కలిసి, సమగ్రమైన రెవ్యూ జరిపి, అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. మెట్లు కట్టడమా లేకా దారి ఏర్పాటు చేయడమా అన్న అంశాలపై ఆలోచించి చర్య తీసుకొంటాము.

## మెగా లెదర్ పార్కులను నెలకొల్పుట

ప్రశ్న నెం. 36(1622)

శ్రీమతి జి. కుతూహలమ్మ(వేపంజేరి), శ్రీ పి. రామచంద్రారెడ్డి (పీలేరు)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తున్నానుః

ఎ. రాష్ట్రంలో లెదర్ పరిశ్రమ అభివృద్ధి కోసం మెగా లెదర్ పార్కులను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

బి. అయితే, వాటిని నెలకొల్పడానికి గుర్తించిన ప్రదేశాలు ఏమిటి?

సి. చిత్తూరు జిల్లా, వేపంజరి నియోజకవర్గంలో అట్టి పార్కునొకదానిని నెలకొల్పేందుకు ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ బి. సత్యనారాయణ ):**

ఎ. అవునండి.

బి. 1. గంగాధార, నెల్లూరు, చిత్తూరు జిల్లా. 2. విశాఖపట్టణం జిల్లా 3.మహబూబ్‌నగరు జిల్లా 4.గుంటూరు జిల్లా 5. వరంగల్ జిల్లా 6. రంగారెడ్డి జిల్లా

సి. అవునండి.

శ్రీమతి జి.కుతూహలమ్మ :- సంతోషం. గత ప్రభుత్వంలో ఈ ప్రశ్ననే అడగడం జరిగింది. అప్పుడు కూడా సరైన సమాధానమే రావడం జరిగింది. కానీ ఆచరణలో మాత్రం సఫలీకృతం కాలేదు. మంత్రిగారు చెప్పినట్లు,చిత్తూరు జిల్లా వేపంజరి గంగధార,నెల్లూరు జిల్లా, హెడ్‌క్వార్టర్స్ లో ఈ మెగా లెదర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని 2001వ సంవత్సరంలో నిర్ణయించడం జరిగింది. దానికి రూ.40కోట్లు కేటాయించారు. పేద, బలహీనవర్గాల వారికి చెందిన డి.కె.టి. పట్టా 400 ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 2001వ సంవత్సరంలో చేసిన ఆలోచన ప్రకారంగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంగానీ

ప్రారంభించడం కానీ చేయలేదు. ఈ 400 ఎకరాల పేద, బలహీన వర్గాల వారికి ఆల్‌టర్నేటివ్‌గా సైట్ ఎందుకు చూపించ లేదని మంత్రిగార్ని అడుగుతున్నాను. లెదర్ ప్రాజెక్టు రాకపోవడం వల్ల, మా భూమిని మాకు ఇప్పించండని , లేక ఆల్‌టర్‌నేటివ్ ల్యాండ్‌ని చూపించడని పేదవారు కోరుతున్నారు. మళ్లీ వారి భూములు వారికి ఇప్పించే ప్రతిపాదన చేయవద్దని కోరుతున్నాను. ప్రభుత్వం చెప్పిన 'మెగా లెదర్ ప్రాజెక్టుని' ఎప్పటిలోపు చేపడతారు. ఎన్ని నిధులు కేటాయించారు. మాది రిజర్వుడు నియోజకవర్గం బలహీన వర్గాల వారు, నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్న దృష్ట్యా వీరికి జీవనోపాధి కల్పించడానికి ఈ ప్రాజెక్టు చాలా అనువైనది. కాబట్టి దీనికి నిధులను ఎప్పుడు కేటాయించి చేపడతారో చెప్పాలి. ప్రాజెక్టు చేపట్టే దిశగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ :-గౌరవ శాసనసభ్యురాలు చెప్పినట్లు 2001వ సంవత్సరంలో దీనిని నిర్దేశించడం జరిగింది. వారు రూ.40 కోట్లు కేటాయించినట్లుగా చెప్పారు. కానీ, ఆరు మెగా లెదర్ ప్రాజెక్టుల నిమిత్తం పది కోట్ల రూపాయలనే ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. 2002 సంవత్సరంలో భూ సేకరణ నిమిత్తం 417 ఎకరాలు సేకరించడం జరిగింది. వాస్తవం. దానికి సంబంధించి ఒక కోటి రూపాయలను ప్రభుత్వం 26.7.2002న విడుదల చేయడం జరిగింది. కలక్టర్‌గార్కి ఆ సొమ్ముని ఇంతవరకు పంపడం జరగలేదు. వారు భూ సేకరణ నిమిత్తం ఆ సొమ్ముని ఈ మధ్య కాలంలో పంపించమని కోరడం జరిగింది. గత రెండు నెలల క్రితం జరిగిన లిడ్‌క్యాప్ బోర్డు మీటింగ్‌లో లెదర్ పార్క్‌ని పెడదామా, వద్దా అన్న అంశాన్ని పరిశీలన చేద్దామని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ లెదర్ పార్క్ పెట్టలానే ఆలోచనతో వాళ్ల నిర్ణయాన్ని పరిశీలించమని ఆ Board of Directors ని కోరడం జరిగింది. ఏదేమైనప్పటికి, సభ్యులు చెప్పిన విధంగా అక్కడే లెదర్‌పార్క్ నిర్మించాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. భూసేకరణ క్రింద, ఇంకో భూమి కావాలా అని సభ్యులు చెపుతున్నారు. అది మా దృష్టికి రాలేదు. వారి నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి, ఆ విషయం పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డా.జి.కుతూహలమ్మ :- అధ్యక్షా, ఉపాధి కల్పించ లేదని అడిగాము కానీ, ఆ స్థలాన్ని మార్చమని వారిని కోరడం లేదు. మంత్రి గారు పది కోట్ల రూపాయలని అంటున్నారు. కానీ, ఆనాటి ప్రభుత్వం రూ.40 కోట్లు కేటాయించినట్లుగా హౌస్‌లో జవాబిస్తూ చెప్పారు. గోపాలకృష్ణారెడ్డి గారు మంత్రిగా ఉండి ఈ హౌజ్‌లో కమిట్ అయ్యారు. పది కోట్లు ఇస్తామని ఇప్పుడు మంత్రి గారు అంటున్నారు. అది ఇప్పుడు పరిశీలించాలి. గతంలో నిర్ణయించిన ప్రాంతంలోనే ఈ ప్రాజెక్టుని నిర్మించాలని కోరుతున్నాను. ఆర్థిక పరిస్థితిని బట్టి ఎంతైనా నిధులను కేటాయించి త్వరలో ఈ ప్రాజెక్టుని ప్రారంభించాలని కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన రూ. 40 కోట్లు ఎందుకు చెప్పారు అన్నది నాకు తెలియదు. అయితే మెగా లెదర్ పార్క్ అంటూ రూ. 10 కోట్లతో దాని ప్రపోజల్ ఉంది. రాష్ట్రంలో దానిని నెలకొల్పడానికి సంబంధించి రూ. 2.50 కోట్లు స్టేట్ గవర్నమెంట్ నుంచి, రూ. 7.50 కోట్లు అదనపు సోర్స్ నుంచి ఆ పార్క్ తాలూకు ప్రపోజల్ ఉంది. గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా వాస్తవాలను తెలియజేస్తున్నాను. నేను చెప్పింది భూమి గురించి. ఆ స్థలాన్ని బదలాయించరాదమ్మా. ఇంకో స్థలాన్ని పేదలకు ఇవ్వడానికని అడిగారు. లెదర్ పార్కు మాత్రమే అక్కడ పెట్టడం జరిగింది. కానీ వారికి భూములు కావలసిన విషయమై దానిని ప్రభుత్వం పరిశీలించే నిమిత్తం , ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని స్పీకర్ గారి ద్వారా తమకు తెలియజేస్తున్నాను. మీరు స్పెసిఫిక్‌గా ఎప్పటిలోపు చేస్తారని అడుగుతున్నారు. ప్రపోజల్స్ ఉన్నాయి కాబట్టి ఇంకొకసారి మా ప్రభుత్వం బోర్డులో చర్చించడం త్వరలో జరుగుతుందని, ఆ విషయాలను లిఖిత పూర్వకంగా తమకు తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## పి.వి.సి. పైపులపై పన్ను తగ్గింపు

ప్రశ్న నెం.37(1658)

Sri E.Dayakar Rao (Wardhanapet), P.Keshav (Uravakonda), K.Atchannaidu(Harichandrapuram) - Will the Minister for Commercial Taxes be pleased to state:

a) whether it is a fact that the rate of tax on P.V.C. pipes has been reduced from 12% to 4% on the representation of Sudhakar and Nandi Companies;
b) whether it is also a fact that the Central Government has expressed its displeasure about the same; and
c) if so, the action taken by the Government in this matter?

MINISTER FOR COMMERCIAL TAXES (SRI KONATHALA RAMAKRISHNA):

a) No Sir.
b) No Sir
c) Does not arise.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే , కేంద్ర ప్రభుత్వం దీని మీద డిస్ ప్లజర్ వ్యక్తం చేసిందా అంటే, మంత్రి గారు దానిలో వాస్తవం లేదని అంటున్నారు. రెండవ విషయం గతంలో ఎంత టాక్సు ఉంది? ప్రస్తుతం ఎంత టాక్సు ఉంది? దానిని ఒకసారి క్లారిఫై చేయాల్సిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను. ఎందుకంటే రైతాంగం పి.వి.సి పైపులను ఎక్కువగా వినియోగించుకుంటుంది. కాబట్టి మనం వారికి ఈ పైపులను తక్కువ ధరకు అందించవలసిన అవసరం ఉంది. వారికి బెనిఫిట్ కలిగించాలి, కానీ మనం ఇస్తున్న బెనిఫిట్స్ అందడం లేదు. అందువల్ల మంత్రి గారిని నేను ఆ విషయమై స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ పైపు ధర ప్రస్తుతం ఎంత ఉంది? వారు చెప్పిన తర్వాత నేను సప్లిమెంటరీ అడగడానికి అవకాశం ఉంటుంది. వారు చెప్పిన దానిలో నాకు క్లారిటీ రాలేదు. వారు లేదు, లేదు అంటున్నారు. But we have information that it has been reduced. వారు తగ్గించాము అని సమాధానం చెప్పినట్లయితే ఫర్దర్‌గా నేను ఏమీ అడగవలసింది ఉండదు. నేను క్లారిటీ కోసం అడుగుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ : అధ్యక్షా, గతంలో పి.వి.సి పైపుల మీద 12 శాతం టాక్స్ ఉండేది. జూలై, 2003 న ఫ్లాప్సీ నుంచి ఒక రిప్రజెంటేషన్ వచ్చింది. దానిలో పి.వి.సి పైప్స్ రేట్స్ తగ్గించాలని, ఎందుకంటే ఇతర రాష్ట్రాలలో గుజరాత్, కర్ణాటకలలో తక్కువ ఉందని అడిగారు. 4 శాతం తక్కువ ఉందని మనకు 4 శాతం తగ్గించమని అడిగారు. ఆ ప్రాతిపదికన నివేదికను సమర్పించిన మీదట 4 శాతం టాక్సును తగ్గిస్తూ జి.ఓ.ఎమ్ఎస్. నెం . 1342, తేదీ. 22-12-2003 న జి.ఓ ఇష్యూ చేయడం జరిగింది. దాని ప్రకారం రేట్ తగ్గించాము. దీనిపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాలేదు. యూనిఫార్మ్ ఫ్లోర్ రేట్ విషయంలో ఈ జి.ఓ ఇవ్వడం జరిగింది. దానిని 6 మాసాలకు ఇచ్చారు. అంటే జూన్ మాసం 30 వ తేదీకి ఈ జి.ఓ టైం అయిపోతుంది. మళ్లీ కూడా ఫ్లాప్సీ నుంచి రెప్రెజెంటేషన్స్ వస్తే ఫర్దర్‌గా మళ్లీ ఈ ప్రభుత్వం దానిని పొడిగించడం జరిగింది. ఎందువల్ల నంటే ఏప్రెల్‌లో వ్యాట్ వస్తుందని, అది వచ్చిన తర్వాత పి.వి.సి లకు 4 శాతం తగ్గిస్తుందనీ, కాబట్టి ఇప్పుడు ఎక్కువ చేయడం, వ్యాట్ వచ్చిన తర్వాత మరల తగ్గించడం ఎందుకని గత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉంటుంది. ఒకసారి పెంచి మరల తగ్గించడం కాకుండా ఈ టాక్సును మళ్లీ మేము పెంచే ఆలోచన కాకుండా రియలిస్టిక్‌గా ఉండాలన్న ఉద్దేశ్యంతో రైతులకు ఉపయోగం ఉండే విధంగా ఈ 4 శాతం టాక్సును కంటిన్యూ చేస్తున్నాము. దీని మీద కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవు..

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఈ విషయంలో గత ప్రభుత్వం 4 శాతం టాక్స్‌ను తగ్గించింది. అయితే ఆ బెనిఫిట్ కింది వారికి సర్క్యులేట్ కావడం లేదు. రైతులకు చేకూరవలసిన లాభాలు చేరడం లేదు. ఎలక్షన్స్ మూలంగా ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటేషన్

జరిగిందా? కనీసం ఇప్పుడయినా రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రత్యేకంగా మానిటర్ చేయవలసిన అవసరం ఉంది. ఇది కింది వరకు పోయి రైతులకు లబ్ధి చేకూరేలా చూడాల్సి ఉంది. అలా కాకుండా ఆ బెనిఫిట్ కంపెనీలకే పోతున్నది. ఎందుకంటే కంపెనీలలో ప్రధానంగా ఈ రోజు పార్లమెంట్ సభ్యులు ఉంటున్నారు. పొలిటికల్ గా చాలా పవర్‌ఫుల్ కంపెనీలు ఉన్నాయి. కాబట్టి లాభాలు కంపెనీకి పోకుండా రైతులకు పోయే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవ విషయం, కేంద్ర ప్రభుత్వం నుంచి మినిమం ఫ్లో ప్రైస్ ఎంత ఉంది? యునీఫార్మ్ రేట్ ఎంత ఉంది అన్న విషయాలను మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. ఒకవేళ యూనీఫార్మిటీ ఫ్లో రేట్ ఎక్కువ ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఒక రెజల్యూషన్ పంపించి శాశ్వతంగా యూనిఫార్మ్ ఫ్లో రేట్ తగ్గించి రైతులకు ఇదే రేటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ: సుధాకర్ పి.వి.సి. పైప్స్ సంస్థ అని సూర్యాపేట్‌లో ఒకటి ఉంది. నందీ గ్రూప్స్, నంద్యాలలో ఒకటి ఉంది. ఈ రెండే మేజర్ ఇండస్ట్రీస్ . మిగతావి మైనర్‌వే ఉన్నాయి. రాజకీయంగా అంటే ఎమ్.పి కి ఇప్పుడు ఇచ్చారు కానీ గతంలో ఇచ్చినటువంటి కన్సెషన్ వ్యక్తులను బట్టి ఇచ్చేది కాదు. రైతులకు మేలు జరుగుతుందని గతంలో కూడా ప్రభుత్వం ఇచ్చి ఉంటుంది. అదే బిజినెస్ మేము కూడా కంటిన్యూ చేశాము. యూనీఫార్మ్ ఫ్లో రేట్ విషయంలో పి.వి.సి. పైప్స్ 12 శాతం మాత్రం ఉండటం వాస్తవం . అది ఆ విధంగా డిజైన్ చేశారు. కానీ దీనిని యూనీఫార్మ్ ఫ్లో రేట్ మనం ఫాలో కావాలంటే ఏప్రిల్ ఫస్ట్ నుంచి వ్యాట్ వస్తుంది కాబట్టి వ్యాట్‌లో ఎంపవర్‌మెంట్ కమిటిలో 4 శాతం పి.వి.సి పైప్స్‌కి ఉండాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువల్ల ఏప్రిల్ ఫస్ట్ నుంచి ఎలాగూ 4 శాతం కాబట్టి మళ్లీ ఈ 6 మాసాలకు డీవియేట్ చేయడానికి ఇష్టం లేక 4 శాతం కంటిన్యూ చేస్తున్నాము. తరువాత వారు అడిగింది రైతులకు ఇది నేరుగా ఉపయోగపడే విధంగా చేయాలి అంటున్నారు. తప్పనిసరిగా అందుకు కావలసిన చర్యలు తీసుకుంటామని, మిస్‌యూజ్ కాకుండా చూడటం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

L.A.Q.No.1401

MR.SPEAKER: Question No.1401 is postponed at the request of the Member.

L.A.Q.No.1727.

MR. SPEAKER: Question No.1727 is postponed at the request of the Member.

## విశాఖ పట్టణంలోని గీతం కళాశాల వారిచే భూమి దురాక్రమణ

ప్రశ్న నెం. 40(1152)

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ (ఇచ్ఛాపురం) – గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. విశాఖపట్నం గీతం కళాశాల వారికి ప్రభుత్వ భూమిని కేటాయించిన విషయం వాస్తవమేనా?

బి. అయితే, కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత, నిర్ణయించిన రేటు ఎంత?

సి. కాలేజీ యాజమాన్యం ప్రక్కనే గల గుట్ట పోరంబోకును ఆక్రమించుకుని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించిన మాట కూడా వాస్తవమేనా?

డి. అయితే, ప్రభుత్వం తిరిగి సర్వేని నిర్వహించి ఆక్రమణలను తొలగిస్తుందా?

రెవెన్యూ శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు) :

ఎ. అవునండీ.
బి. యండాల గ్రామం సర్వే నెం. 17/1 నుండి 17/28 లోని 71 ఎకరాల 15 సెంట్ల విస్తీర్ణాన్ని ఎకరా ఒక్కింటికి రూ.18,000 వంతున, చెల్లింపు చేసే తేదీ వరకూ 10 శాతం సాధారణ వడ్డీ పై కేటాయించడం జరిగింది.
సి. అవునండీ. గీతం కాలేజీ వారు 6 ఎకరాల 0.9 సెంట్ల విస్తీర్ణాన్ని ఆక్రమించారు.
డి. ఈ భూమిని తిరిగి 2002 సంవత్సరంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. అయితే, నిర్మించిన ప్రహరీ గోడను తొలగించలేదు. ప్రహరీ గోడను తొలగించవలసింది గాను, లేనట్లయితే ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని గీతం కాలేజీ వారికి ఇప్పుడు నోటీసును జారీ చేయడమయింది .

శ్రీ ఎ. నరేష్ కుమార్ : అధ్యక్షా, 71.15 సెంట్స్ జి.ఓ.ఎమ్ఎస్. నెం .414, తేదీ. 12.6.1998 అని మంత్రి గారు చెప్పారు. దీనిలో రూ. 18 వేల చొప్పున ఇచ్చామని అంటున్నారు. మార్కెట్ వాల్యూ అని చెప్పి స్పష్టంగా చెప్పారు. నాకు తెలియక అడుగుతున్నాను, మార్కెట్ వాల్యూ అన్నది గవర్నమెంట్ ఫిక్స్ చేసిన రిజిస్ట్రేషనా? సబ్ రెజిస్ట్రార్ వాల్యూనా? లేదూ ఆ ప్రాంతంలో ఉన్న భూమి తాలూకు వాల్యూనా? దీనికి సంబంధించి మధుర వాడ సబ్ రెజిస్ట్రార్ ఆఫీసులో ఒక ఎకరా రూ. 1,30,000 లక్షలకు తగ్గించారు. దానికి తగ్గకుండా రూ. 1 లక్షా, 99 వేలకు ఉందని చెప్పి సర్టిఫై చేయడం జరిగింది. రూ. 18 వేలు ఇవ్వడం ఎందుకు జరిగింది అన్నది ఒకటి. అలాగే రిషి కొండ ' ఉడా ' వారు వేసిన ప్లాట్స్ రూ. 445 చొప్పున చదరపు గజం అమ్మినది వాస్తవం కాదా? అది ఫిబ్రవరి 1997లో 'ఉడా' వాళ్లు వేశారు. అలాగే ఆ కాలేజీకి సంబంధించిన 13 ఎకరా 56 సెంట్లు డీ పట్టా భూమిని ఆక్రమించుని గవర్నమెంట్ వద్ద ఉండే సర్వే రికార్డులలో కూడా పేర్లు మార్పించుకుని ఈ రోజు గీతం కాలేజీ గానీ దానికి సంబంధించిన ఎక్స్ ఎమ్.పి . మూర్తి గారికి సంబంధం ఉందా లేదా?
ఉ.9.50

అధ్యక్షా, రిట్ పిటిషన్ నెం .18304/201 హైకోర్టులో ఇవాళ్టికి పెండింగ్‌లో వుంది. ఎసిబి ఎంక్వైరీ కావాలని , దీనికి సంబంధించి శ్రీ ఎం .లక్ష్మణరావు, శ్రీ వి. అప్పలరాజు అనే వ్యక్తులు హైకోర్టులో రిట్ వేయడం జరిగింది. సర్వే నెం .19లో 62 సెంట్లు పార్టు 20లో 6.71 సెంట్లు భూమిని ఆక్రమణ చేసుకొని ఆ ఆక్రమణలో ట్రాన్సుఫార్మర్ పెట్టి ఉండేటటువంటి పరిస్థితి వాస్తవం కాదా? ప్రభుత్వం ఎంత భూమి ఇచ్చింది. ఆ భూమిని ఎప్పుడైన కొలిపించారా? ఇవాళ దాని స్టేజి ఏమిటి? 18 వేల రూపాయలకు ఇవ్వడానికి కారణాలు ఏమిటి? మార్కెటు వ్యాల్యు ప్రభుత్వం ఫిక్సు చేసిందే కదా? అక్కడ ఉండేటటువంటి భూముల మార్కెట్ వ్యాల్యు తీసుకుంటే ఎకరా 30 లక్షల రూపాయలకు హుడా వాళ్లు అమ్మితే 18 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం వాస్తమేనా? దీని విషయంలో మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అసలు ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంటు అయినదా? లేదా? అయినది అని ప్రభుత్వం ఒప్పుకొనేటప్పుడు సర్వే చేయించారా? లేదా? సర్వే చేస్తే మొత్తం ఎంత ల్యాండ్ వున్నది? అప్పుడు ప్రభుత్వం ఎంత ఇచ్చింది? 18 వేల రూపాయలకు ఎందుకు ఇవ్వడం జరిగింది? ఒక పేదవానికి సెంటు భూమి ఇస్తే ఒప్పుకోని ప్రభుత్వాలు ఎకరాలు, ఎకరాలు భూమి మాజీ ఎంపిలకు, పారిశ్రామిక వేత్తలకు ఎందుకు ఇవ్వవలసిన అవసరం వచ్చింది. స్పష్టంగా మీ ద్వారా మంత్రిగారిని సమాధానం కోరుతున్నాను.

శ్రీ డి.ప్రసాదరావు: అధ్యక్షా, మార్కెటు వ్యాల్యు 18 వేల రూపాయలని 1998 సంవత్సరంలో నిర్ణయించారు. మార్కెటు వ్యాల్యు ఎందుకు నిర్ణయించారు అంటే చాలా వివరాలు లోకి వెళ్లవలసి వుంటుంది. జి.ఒ. ద్వారా 1998లో 71 ఎకరాలు భూమి ఇచ్చారు.అదనంగా మరొక 6 ఎకరాల 9 సెంట్లు ఆక్రమించినట్లు ఎస్టాబ్లిష్ అయినది. కాంపౌండ్ వాల్ తొలగించి తిరిగి తీసుకోవలసిన అవసరం వుంది. ఈ భూమిని వెంటనే తిరిగి తీసుకొనే ప్రయత్నం అవుతుంది. తప్పకుండా వెనుకకు

తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదనంగా మరి కొంత భూమిని ఆక్రమించి అది ఎసైండ్ ల్యాండ్ కదా అనే విషయాన్ని అడుగుతున్నారు. ఇది ఎసైండ్ ల్యాండ్ అక్కడ గీతం కాలేజే కాదు, రాష్ట్రవ్యాప్తంగా 9 ఆఫ్ 1977 యాక్టు ప్రకారం ఎసైండ్ ల్యాండ్ ట్రాన్సుబల్ అవుతాయి. ప్రభుత్వం నోటీసుకు వస్తే అది రెజ్యూమ్ చేసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంలో ఈ భూమి గీతా కాలేజి అసైండ్ చేసిన ల్యాండ్ ఆక్రమించిన వెనుకకు తీసుకొనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఒక ఎడ్యుకేషన్ ఇన్స్టూ ్యషన్ అనే ఉద్దేశ్యంతో తక్కువ చేసి ఇచ్చారా? లేదా? వివరాలను మరింత డిటేల్సు స్టడీ జరుగుతుంది.

శ్రీ ఎ. నరేష్‌కుమార్: అధ్యక్షా, ఈ ఇస్యూని ఆషామాషిగా, సింపుల్‌గా తీసుకోడానికి వీలులేదు. 13.58 ఎకరాలు డి.ఫార్మా భూమికి సంబంధించి ప్రభుత్వ రికార్డు ఇది. ఎం .వి.ఎస్.మూర్తి గారి పేరు గీతం కాలేజిలో చేర్చడం జరిగింది. అంతే కాకుండా 6.71 ఎకరాలు, 6.9 ఎకరాలు కాదు. ఈ భూమికి సంబంధించిన ఫుటో పేపర్సుని మీ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. ట్రాన్సుఫార్మస్ అవి అన్ని ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. ఇంత పెద్ద కుంభకోణం సింపుల్‌గా ఒక నిముషంలో తేల్చివేస్తామంటే ఇది భావ్యం కాదు. గత ప్రభుత్వమా, ఈ ప్రభుత్వమా అనేది కాకుండా హౌస్ కమిటి వేసి, దీని మీద చర్చ పూర్తిగా జరగాలని హౌస్ కమిటికి టైమ్ నిర్ణయించి, నిర్ణయించిన టైమ్‌లో హౌస్ సబ్‌మిట్ చేసి దాని మీద యాక్షన్ తీసుకొని అసలు ల్యాండ్‌గ్రాబ్ కేసులో ఎందుకు ఇన్‌వాల్వుమెంటు చేయకూడదో అనే విషయాన్ని...

MR.SPEAKER: Please send the papers to me.

SRI A.NARESH KUMAR: Yes, I will send. Please hear me. It is not a simple issue. I request you please to hear me. ఇంత అన్యాయంగా ఇంత ఘోరంగా , ఎవరైనా మామూలుగా 2,3 సెంట్లు ఆక్యుపేచేస్తే ప్రభుత్వం ఎంఆర్‌ఒలను సర్వేయర్లును పంపించే తీసివేసే పరిస్థితులో గవర్నమెంటు సొంతంగా ఒప్పుకొని , విశాఖపట్టణం రూరల్ ఎంఆర్ఒ ఇచ్చిన నోటీస్, నేను చేసింది కాదు, రికార్డ్సు వాళ్లవి, సంతకం వాళ్లది, హౌస్ కమిటి వేయాలని మేము ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము. హౌస్ కమిటి తాలుకా నిర్ణయానికి కట్టుబడి ఉండాలని చెప్పి స్పష్టంగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అంతే కాని..

MR.SPEAKER: Please send the copies. You made the point clear. Is there anything from the Government side?

శ్రీ డి.ప్రసాదరావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా 3 విషయాలు ప్రస్తావించారు. 71 ఎకరాల 15 సెంట్ల భూమిని 18 వేల రూపాయలు రేటు 1998 సంవత్సరంలో ఫిక్సు చేయడం అన్యాయం . రెండు, కేటాయించిన భూమినే కాకుండా 6.15 ఎకరాల భూమిని అదనంగా తీసుకున్నారు. అదనంగా తీసుకున్న భూమికి ఇప్పటికే నోటీస్ ఇవ్వడం జరిగింది. నెల రోజుల్లో వెనక్కు తీసుకొనే కార్యక్రమాన్ని చట్ట ప్రకారం స్టెప్పు తీసుకోవలసివున్నది డిఫనెట్‌గా భూమిని తీసుకుంటాము, గోడను పడగొట్టి అయినా వెనక్కు తీసుకుంటాము. 13.56 ఎకరాల భూమి ఎసైండ్ ల్యాండ్ కూడా గీతా కాలేజిలో పేర్లు చేర్చినారు అన్నారు. ఇది చట్ట విరుద్ధం . 9 ఆఫ్ 1977 యాక్టు ప్రకారం గవర్నమెంటు వెనుక్కు తీసుకుంటుంది. రికార్డ్సు వెరిఫై చేస్తాము అట్లాంటివి ఏమైనా జరిగివుంటే డిఫనెట్టుగా వెనక్కు తీసుకొనే ప్రయత్నం చేస్తాము. ఈ రేటు ఇప్పుడు నిర్ణయించిది కాదు 1998లో నిర్ణయించారు. మళ్లా హౌస్ కమిటి అవసరం లేదు. దీని మీద ఫర్మంగా యాక్టు చేస్తామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: నరేష్‌కుమార్‌గారు మీరు డాక్యుమెంట్సు పంపించారు, అవి గవర్నమెంటుకు ఫార్వర్డు చేశాను.

శ్రీ ఎ.నరేష్‌కుమార్: అధ్యక్షా, విశాఖపట్టణానికి సంబంధించి భీమిలీ బీచ్ రోడ్డు వుంది ఒకవైపు నేషనల్ హైవే వుంది. ఇలా 2,3 నెలలు వదిలివేస్తే భీమిలి బీచ్‌రోడ్డు, ఎన్.హెచ్.5 రోడ్డు వరకు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. లేదా ఎన్.హెచ్. 5రోడ్డు

నుంచి భీమిలి బీచ్‌వరకు వేళ్లే పరిస్థితులు ఉన్నాయి. ఇంత అన్యాయాన్ని ఇంత ఘోరాన్ని చూస్తూ వూరుకోవడం ధర్మమా ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఎందుకు ఉదాసీన వైఖరి అవలంబిస్తోంది.
ఉ.10.00

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 71 ఎకరాల 15 సెంట్లకు ధర నిర్ణయించి వారికి ఇవ్వటం జరిగింది. అంతేకాకుండా 6 ఎకరాల 54 సెంట్లు అదనంగా ఆక్రమించుకున్నది ఎస్టాబ్లిష్ అయినది. అక్రమంగా ఆక్రమించినదానిని తీసుకోవటానికి ఒక నెల గడువు తీసుకుంటున్నాము. గోడ పడగొట్టి ప్రభుత్వం వెనక్కు తీసుకుంటుంది. ఇదికాకుండా 13 ఎకరాల 50 సెంట్ల ఎసైన్డ్ ల్యాండ్ కూడా వారు ఆక్రమించుకున్నారని వారి పేర్లు నమోదుచేశారు. ఇది నిజమైతే ఈ చర్య చట్ట విరుద్ధం కాబట్టి దీనిపై కూడా చర్య తీసుకుంటాము. ఆ భూమి బీదలకు పంపిణీ చేస్తాము. ఇవికాకుండా సభ్యులకు ఇంకా అదనంగా ఏ ఎస్యూరెన్స్ కావాలి? అవసరం లేదు. ఇవి చేయకపోతే మీరు చెప్పినట్లు చూద్దాం.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## ఎస్.సి., ఎస్.టి స్కాలర్‌షిప్ మొత్తాల దుర్వినియోగం

స్వల్పవ్యవధి ప్రశ్న సంఖ్య.40-ఎ (1870-ఎఫ్)

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు), శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు)-గౌరవనీయులైన సాంఘికసంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) 1995-2003 మధ్యకాలంలో ఎస్.సి., ఎస్.టి., ఇతర బలహీనవర్గాలకు సంబంధించిన ఉపకార వేతనాల మొత్తాలను పెద్దయెత్తున దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, తిరిగి రాబట్టిన మొత్తం ఎంత?
ఇ) ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

**సాంఘికసంక్షేమశాఖామంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) అవునండీ. 2002 సంవత్సరంలో స్కాలర్‌షిప్స్ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో రూ.42,57,98,590 మొత్తం దుర్వినియోగమైనట్లు లెక్కకట్టడమయినది. ఈ మొత్తంలో ఎస్.సి. సంక్షేమం, ఎస్.టి. సంక్షేమ, బి.సి. సంక్షేమాలకు చెందిన మొత్తాలు వరుసగా రూ.29,60,85,918, రూ.3,80,39,431, రూ.9,16,73,241లుగా ఉన్నాయి. కల్పిత కాలేజీల పేర్లతో స్కాలర్‌షిప్పుల మొత్తాలను మోసపూరితంగా డ్రాచేయడం జరిగింది.
ఆ) నిందిత వ్యక్తులకు చెందిన 30 బ్యాంకులలోని వివిధ ఖాతాలలోని రూ.1.5 కోట్ల మొత్తాన్ని స్తంభింపచేయడమయినది. నిందితులకు చెందిన రూ.41 కోట్ల ఆస్తులను జప్తుచేయడమయినది. నిందిత వ్యక్తులకు చెందిన రూ.1.5 కోట్ల చరాస్తులను జప్తుచేయడమయినది.
ఇ) సాంఘిక సంక్షేమ / గిరిజన సంక్షేమ / వెనుకబడిన తరగతుల సంక్షేమ / ఆర్థికశాఖలకు చెందిన 14 మంది ఉద్యోగులను డిస్మిస్ చేయడమైనది.

ఇద్దరు రిటైర్డ్ ఉద్యోగుల పింఛనులో కోత విధించడమయినది.

4 సంవత్సరాల క్రితం పదవీ విరమణచేసిన కారణంగా ఆరుమంది ఉద్యోగులపై పింఛను కోడ్‌ను అనుసరించి క్రమశిక్షణాచర్యలను తీసుకోవటం సాధ్యపడలేదు. నిందులైన వ్యక్తులందరినీ అరెస్ట్‌చేసి జుడిషియల్ కస్టడీకి పంపడమయినది. దరిమిలా వారు షరతులతో కూడిన బెయిల్‌పై విడుదల అయ్యారు. స్కాలర్‌షిప్పుల కుంభకోణం కేసుల విచారణను వేగిరపరచడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటుచేసినది.

హైదరాబాదులోని డిటెక్టివ్‌శాఖ డి.సి.పి. హుమయూన్‌నగర్ పి.ఎస్. / పి.ఎస్.ఎస్.లో సి.ఆర్.పి.సి.420, 468, 471 మరియు ఐ.పి.సి.120 సెక్షన్ల క్రింద నేరం నంబరు.134 / 2002గా ఒక క్రిమినల్ కేసును రిజిస్టర్ చేసుకోవటం జరిగింది. స్కాలర్‌షిప్పుల కుంభకోణం కేసుల విచారణ కోసం ఏర్పాటైన ప్రత్యేక కోర్టులో 3 ఛార్జ్‌షీట్‌లను దాఖలుచేయడమైనది.

సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, గిరిజన సంక్షేమం శాఖలలో స్కాలర్‌షిప్పులను మోసపూరితంగా డ్రాచేసి అక్రమాలకు పాల్పడినట్టి కేసులను సత్వరం విచారించి పరిష్కరించడంకోసం హైదరాబాదువద్ద ఒక స్పెషల్ జడ్జి కోర్టును ఏర్పాటుచేస్తూ 17-02-2003వ తేదీ న్యాయ (ఎల్.ఎ. అండ్ జె. హోం కోర్టులు) శాఖ, జి.ఒ.ఎమ్.ఎస్.నం.24లో ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసినది.

ఈ ప్రత్యేక కోర్టు నవంబర్, 2003నుండి పనిచేయటం ప్రారంభించినది. ప్రస్తుతం ఈ ప్రత్యేక కోర్టు ముందు ఈ కేసు విచారణ జరుగుతున్నది.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు స్కాలర్‌షిప్స్ కుంభకోణంగురించి చెప్పారు. 2002 మే నెలలో ట్యూషన్ ఫీజుల కుంభకోణం కూడా జరిగింది. స్కాలర్‌షిప్స్ కుంభకోణం, ఇవి రెండూ ఒకటేనా లేక రెండూ డిఫరెంటా? స్కాలర్‌షిప్స్ కుంభకోణానికి సంబంధించి జాయింట్ కలెక్టర్‌ను ఎంక్వైరీ ఆఫీసర్‌గా వేశారు.

మంత్రిగారు మాట్లాడుతూ కోర్టు కేసులవరకు వెళ్లామని చెబుతున్నారు. సుబ్రమణ్యం అనే అడిషనల్ డైరెక్టర్ ఒకాయన ఇందులో ఉన్నారు. డి.డి.కి రిటెన్‌గా ఇచ్చారు. హైదరాబాద్‌లో ఉన్న కాలేజెస్ అన్నింటికీ ట్యూషన్‌ఫీజు క్రింద ఎంత మొత్తం ఇచ్చారు? ఒక్కొక్క విద్యార్థికి రూ.750 ఫీజు ఉండగా ఒక్కొక్కరికి పది, ఇరవై రెట్లు ఇచ్చినట్లు ఉంది. సుబ్రమణ్యం అక్కడే ఉన్నారు. జాయింట్ కలెక్టర్‌తో అడిషనల్ డైరెక్టర్‌మీద ఎంక్వైరీ చేయించారనేది ఒకటి ఉన్నది. సుబ్రమణ్యం ఏలేరు స్కామ్‌లో కూడా ఉన్నారు. సుందరకుమార్ అనే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఉన్నారు. వారందరికీ కుంభకోణంలో భాగస్వామ్యం ఉంది. సుందరకుమార్ మూడు, నాలుగు కోట్ల రూపాయలు విలువచేసే ఇళ్లు కట్టారు. వారందరికీ డబ్బు ఎక్కడనుండి వచ్చింది? ఇవన్నీ చూడాలంటే హౌస్ కమిటి వేయాలి. స్కాలర్‌షిప్స్ కుంభకోణం, ట్యూషన్ ఫీజుల కుంభకోణం రెండూ ఒకటేనా లేక రెండూ డిఫరెంటా అనేదానిపై ముందు మంత్రిగారు వివరణ ఇస్తే నేను మరల కొంత సమాచారం ఇస్తాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన విషయంపై గౌరవసభ్యులు ప్రశ్న అడిగారు. దానికి సంబంధించిన వివరాలు నావద్ద ఉన్నాయి. ట్యూషన్ ఫీజుగురించి వారు అడుగుతున్నారు. గౌరవసభ్యులు వేరే రూపంలో వస్తే తప్పకుండా సమాధానం ఇస్తాను. ఆ కేసు పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సంబంధించిన గ్రాంట్స్‌లో కోట్ల రూపాయలు దుర్వినియోగమైనట్లు మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఆనాడు ఇష్యూ రెయిజ్ చేసినప్పుడు, హౌస్ కమిటి కావాలని కోరినప్పుడు హౌస్ కమిటీని కూడా వేయటం జరిగింది. హౌస్ కమిటి కాలం

పూర్తికాకముందే అసెంబ్లీ డిసాల్వ్ కావటంవల్ల దాని రిజల్ట్స్ తెలియలేదు. ఈ కుంభకోణం పేరుతో కాలేజెస్ కొన్ని కోట్ల రూపాయలు తిన్నారని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. ఒక్క సంవత్సరంలోనే సుమారు రూ.42,000 కోట్లు తీసుకున్నారు. 1995-2003 మధ్యకాలంలో మిగిలిన జిల్లాల్లో ఎంత ధనం ఈవిధంగా దుర్వినియోగం అయినది? మీవద్ద ఏమైనా వివరాలు ఉన్నాయా? దానిని ఏమైనా ఎంక్వైరీ చేపిస్తారా? ఎడ్యుకేషన్, ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లమధ్య కోఆర్డినేషన్ కోసం డిస్ట్రిక్ట్ లెవెల్లో కమిటీ వేస్తే నిధులు దుర్వినియోగం కాకుండా ఉండటానికి అవకాశం ఉన్నది. దానిపై ఆలోచిస్తారా? కోర్టు విచారణలోకి వచ్చి సంవత్సరం దాటిపోయింది. ఇది ఏ స్టేజ్‌లో ఉన్నది, ఎంతవరకు పూర్తయినది తెలియదు. దీనిని కంప్లీట్ చేయటానికి ఏమి చర్యలు తీసుకుంటారు? మరలా హౌస్ కమిటీ వేస్తారా, లేదా? మరలా ఈవిధంగా నిధులు దుర్వినియోగం కాకుండా ఉండటానికి ఏమి చర్యలు తీసుకుంటారు? దోషులపై ఏ చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, ఇవి ఎవరి డబ్బులు? పిల్లలకు స్కాలర్‌షిప్స్ కోసం కేటాయించిన డబ్బులు కూడా మేసే మనుష్యులను సమాజం ఎట్లా క్షమించాలో అర్థంకావటంలేదు. మినిస్టర్‌గారు అది వేరు, ఇది వేరు అంటున్నారు. డబ్బులు తినేదాంట్లో వేరే వేరే అంటే ఎట్లా? సోషల్ వెల్ఫేర్ డబ్బు అంతా మిగుతుంటే ఎట్లా క్షమించాలి? ఆల్‌రెడీ 2 సంవత్సరాలు అయినది. ఇంకా యాక్షన్ తీసుకుంటున్నామని చెప్పటం చాలా అన్యాయం. అదే ఆఫీసర్స్‌ను ఇంకా కంటిన్యూ చేస్తూండటం సరికాదు. మీరు కూడా వారిని ఆశీర్వదిస్తున్నారా? మీ ఆశీర్వాదాలను కూడా కంటిన్యూ చేయదలచుకున్నారేమో నాకు అర్థంకావటంలేదు. పైవారియొక్క ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా క్రిందిస్థాయివారు ఏమిచేయగలరు? క్లర్క్‌లను డిస్మిస్ చేశాము, సస్పెండ్ చేశామంటే కాదు. పై అధికారుల హస్తం కూడా ఇందులో ఉన్నది. దీనిపై క్షుణ్ణంగా విచారణ జరగాలి. హౌస్ కమిటీ మధ్యలో ఎబ్‌రప్ట్‌గా ఎండ్ అయినది కాబట్టి అవసరం అయితే మరలా హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించాలి. ట్యూషన్ ఫీజెస్ విషయం కూడా తేల్చాలి.

డా. కె. రవిబాబు(శృంగవరపుకోట): అధ్యక్షా, మంత్రిగారు స్కాలర్‌షిప్స్ కుంభకోణంలో జరిగిన అన్యాయాలగురించి, దానిపైన ప్రభుత్వం తీసుకున్న చర్యలగురించి మాట్లాడారు. చాలా సంతోషం. గత 10 సంవత్సరాలలో బీద ప్రజానీకానికి, వారి పిల్లల చదువుకు ఉద్దేశించబడిన వందల కోట్ల రూపాయలు ఏవిధంగా దుర్వినియోగమయ్యాయో మీ దృష్టికి తీసుకువచ్చారు. అటువంటివారిపైన చర్యలు తీసుకుంటామని పేర్కొనటం సంతోషదాయకం. కాని ఒక విషయం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. కొంతమంది ప్రైవేటు యాజమాన్య కళాశాలలు కేవలం స్కాలర్‌షిప్స్‌ను తీసుకోవాలనే దురుద్దేశ్యంతో కళాశాలలను ఓపెన్‌చేసి కొన్ని వందల, వేల కోట్ల రూపాయలను దుర్వినియోగపరచటం జరిగింది. కళాశాలల్లో విద్యార్థులు లేకపోయినప్పటికీ విద్యార్థులను చూపించి స్కాలర్‌షిప్స్‌ను ప్రభుత్వంవద్దనుండి తీసుకుని డబ్బు దుర్వినియోగం చేయటం జరిగింది. అటువంటి కళాశాలలు రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్నాయి. ఒక్క విశాఖపట్నంలోనే 10 కళాశాలలకు పైగా ఉన్నాయి. మేము ప్రత్యక్షంగా చూశాము. మేము కళాశాలకు వెళ్లి పరిశీలిస్తే విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ లేదు, హాస్టల్స్‌లో ఉండరు, కాని స్కాలర్‌షిప్స్ మాత్రం వస్తాయి. ఎస్.సి., ఎస్.టి., బి.సి. పిల్లల పేరుమీద కోట్లాది రూపాయలను ప్రభుత్వంనుండి డ్రా చేయటం జరిగింది. మంత్రిగారు మాట్లాడుతూ దుర్వినియోగం చేసిన అధికారులమీద చర్య తీసుకుంటామన్నారు. అలాకాకుండా ఆ కళాశాలలను శాశ్వతంగా మూసేసే ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.10

అన్ని వర్గాలకుచెందిన పేద విద్యార్థుల చదువు కోసం, సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరు చేసే నిధులలో దాదాపు 36 శాతం మేరకు దుర్వినియోగమైనట్లు లెక్కల ద్వారా చాలా స్పష్టంగా తెలుస్తున్నది. ఇలాంటి వాటి పట్ల చాలా కఠినమైన చర్యలు తీసుకోవడానికి, భవిష్యత్‌లో ఇలాంటివి మళ్లీ జరగకుండా వుండడానికి వీలుగాతగిన చర్యలు తీసుకోవలసిన అవసరముందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, మా గవర్నమెంటు చాలా సీరియస్‌గా తీసుకుంది. చాలా ఫర్మ్ యాక్షన్ తీసుకోవడం జరిగింది.

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

I submit that criminal cases were filed against all these officers, all the properties of the accused were attached, scholarship procedures were streamlined and a special court was constituted. కాబట్టి ఒక హౌస్ కమిటీ వేసినట్లయితే ఇటువంటివి పునరావృతం కాకుండా స్ట్రీమ్‌లైన్ చేయడానికి, పూర్తిగా స్టడీ చేయడానికి అవకాశముంటుంది కాబట్టి ఈ విషయంలో ఒక హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి(వాయల్పాడు)ః అధ్యక్షా, ఇది చాలా విచిత్రమైన కేసు. కాలేజీలు లేవు, లెక్చరర్లు లేరు, స్టూడెంట్స్ లేరు, బడ్జెట్ కూడా లేకుండానే రు.46 కోట్ల మేరకు దుర్వినియోగమైనట్లు ఆడిట్‌లో తేలిన విషయం. ఇది కేవలం లేని కాలేజీలను సృష్టించి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల పేరు మీద దోచుకుతిన్న డబ్బు మాత్రమే. ఇది లెక్కలకు తేలిన డబ్బు. ఇక లెక్కలకు తేలకుండావున్నది,కాలేజీలు వున్న వాటిలో ఎంత డబ్బు దోచుకుతిన్నారన్న విషయం తెలియకపోయినా అది కనీసం 15-20 కోట్ల వరకు వుండొచ్చు. ఇది కన్‌ఫర్మ్‌గా రు.46 కోట్ల కంటే ఎక్కువ. ఈ విషయం ఈ అసెంబ్లీలో చర్చకు వచ్చిన తరువాత కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే అవి సక్రమంగా జరగలేదు. ఆవిధంగా వుంది గత ప్రభుత్వ నిర్వాకం. ఈ రు.46 కోట్ల డబ్బు అప్పటి ప్రభుత్వంలోని పై వారి మీద, ముఖ్యమంత్రి గారి ఆఫీసు మీద కూడా అలిగేషన్స్ వచ్చాయి. నేను రిక్వెస్ట్ చేసేదేమంటే ఈ స్కాలర్‌షిప్పులకు సంబంధించి అన్ని డిపార్ట్‌మెంట్లను ఖచ్చితంగా మానిటర్ చేయడానికి మళ్లీ ఒక హౌస్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయవలసిన అవసరముంది. అప్పటి ప్రభుత్వం డిస్మిస్ చేసిన అధికారులకు మళ్లీ సాలరీస్ చెల్లించాలని కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని తెలిసింది. కాబట్టి ఈ విషయంలో ఫైనల్ కంక్లూజన్ తీసుకోవడానికి వీలుగా ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఇది గత శాసనసభలో చర్చించాము. చర్చించిన తరువాత ప్రభుత్వం కూడా ముందుకొచ్చి హౌస్ కమిటీని వేయడం జరిగింది. అంతలో అసెంబ్లీ డిజాల్వ్ కావడంతో హౌస్ కమిటీ కూడా అబ్‌రప్ట్‌గా ఎండ్ అయింది. ఆలోపు అప్పటి గవర్నమెంట్ కూడా చాలా చర్యలు తీసుకుంది.ట్రెజరీ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లకు చెందిన దాదాపు 16 మంది ఆఫీసర్స్‌ను డిస్‌మిస్ చేయడం, కొంతమందిని సస్పెండ్ చేయడం, మరికొంతమందిని ప్రాసిక్యూట్ చేయడం కోసం ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ కేసులో ఆఫీసర్స్‌ను డిస్‌మిస్ చేయడం జరిగింది. వారితో పాటు మేము కూడా అడుగుతున్నాము. హౌస్ కమిటీ వేయండి. ఎంక్వయిరీ చేయించండి. నిజానిజాలు తేల్చిన తరువాత బాధ్యులపై చర్య తీసుకోండి.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల చెల్లింపుల విషయంలో కొంతమంది మధ్య దళారులు తయారై ప్రభుత్వం దగ్గర పలుకుబడి సంపాదించి అధికారులను లోబరచుకొని వాటిని స్వాహా చేయడమే వృత్తిగా మార్చుకోవడం జరిగింది. అలాంటి అధికారులను తక్షణమే తొలగించడానికో లేక మార్చడానికో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. రు. 46 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్పుల స్కామ్‌లో ఒక హౌస్ కమిటీని వేసి సమగ్రంగా విచారణ చేయించవలసిన అవసరముందని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి)ః అధ్యక్షా, స్కాలర్‌షిప్పుల కింద మంజూరు చేసే మొత్తమే చాలా మీగర్ అమౌంట్. దానిలో కూడా రు.42 కోట్ల స్కామ్ జరిగితే ఎలా వుంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ స్కామ్‌కు సంబంధించి స్పెషల్ కోర్టును

కాన్‌స్టిట్యూట్ చేశారు. కాని ఆ కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఇవ్వకపోతే ప్రొసీడింగ్స్ ఏ విధంగా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంలో నిజంగా ఒక హౌస్ కమిటీని వేయకపోతే పేదలకు న్యాయం జరగదు. కాబట్టి దయచేసి హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, చాలా ప్రాంతాలలో అధికారులు తమ కుటుంబసభ్యుల పేరు మీద కాలేజీలు ఏర్పాటు చేసి విద్యార్థుల స్కాలర్‌షిప్పు డబ్బులను దోచుకుతినడం జరిగింది.ఇది చాలా పెద్ద స్కామ్. దీనికి సంబంధించి గతంలో16 మంది అధికారులను డిస్‌మిస్ చేయడం జరిగింది. కాబట్టిఈ స్కాలర్ షిప్పుల కుంభకోణంపైన ఒక హౌస్ కమిటీని వేయవలసిన అవసరముంది. మండల, అసెంబ్లీ కాన్స్టిట్యుయన్సీ పరిధిలోని కాలేజీలన్నిటినీకూడావిచారించవలసిన అవసరముంది. స్కాలర్‌షిప్పుల మీదనే కాకుండా సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణను కూడా ఈ హౌస్ కమిటీ పరిధిలోకి తీసుకు వచ్చి వాటిపైన కూడా సమగ్రమైన విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, ఈ స్కామ్ గత ప్రభుత్వ హయాంలో ఒక్క హైదరాబాదు జిల్లాలోనే జరిగినట్లు నా దృష్టికి వచ్చిన సమాచారం. మిగతా జిల్లాలలో ఇటువంటి స్కామ్ జరగలేదని తెలిసింది. అయితే హైదరాబాదు జిల్లాలో 38 బోగస్ కాలేజీలను సృష్టించి, బోగస్ ప్రిన్సిపాళ్లను, లెక్చరర్లను, విద్యార్థులను సృష్టించి అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి పే అండ్ అకౌంట్స్ అధికారులు, బ్యాంకు అధికారులు కుమ్మక్కై రు. 42 కోట్ల పైన డ్రా చేసుకొని తిన్న మాట వాస్తవం. అందులో ఎటువంటి సందేహం లేదు. జిల్లాల్లో ఇటువంటిది జరగలేదు. మిగతా జిల్లాల్లో ఎటువంటి సమాచారం లేదు. 1997 నుంచి 2002 వరకు ఈ డబ్బు డ్రా చేసుకొని తిన్నట్లు తేలింది. ట్యూషన్ ఫీజుల మీద కూడా ఆరోపణలు వచ్చాయి. దానిపై కూడా విచారణ జరుగుతోంది. కళాశాలలే లేవు, ఇవి బోగస్ కళాశాలలు కాబట్టి మూసివేయవలసిన అవసరం రాలేదు. దీనిపై నియమించబడిన హౌస్ కమిటీ విచారణ జరుపుతున్న సందర్భంగా ఎన్నికలు వచ్చాయి కాబట్టి హౌస్ కమిటీ రిపోర్ట్ సబ్మిట్ చేయలేదు. అయితే కొంతమంది గౌ.సభ్యులుడిస్‌మిస్ అయిన వారికి సాలరీస్ చెల్లిస్తున్నారా అని అడిగారు. కోర్టు ఆదేశాల మేరకు సగం సాలరీ చెల్లించడం జరుగుతున్నది. ఇక గౌ.సభ్యులు కిషన్ రెడ్డి గారు హాస్టల్స్‌ను కూడా ఈ హౌస్ కమిటీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. నేను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా వచ్చిన తరువాత హాస్టళ్ల నిర్వహణ గురించి ముమ్మర తనిఖీలు చేస్తూ ASWOs., DSWOs., DDs., JDs., మరియు కమీషనర్‌లతో హాస్టళ్ల నిర్వహణ గురించి ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ, క్రాస్ ఇన్‌స్పెక్షన్స్ చేస్తూ నిఘా వేయడం వల్ల 15 మంది హాస్టల్ వార్డెన్లు, ASWOs., DSWOs.ను సస్పెండ్ చేయడం జరిగింది. ఆ విధంగా ముమ్మర తనిఖీలు చేయడం మూలాన విద్యార్థుల తలిదండ్రులతో క్లారిఫై చేసుకున్న అనంతరం 35 వేల మంది విద్యార్థులు హాస్టళ్లలో లేనట్లు గుర్తించడం జరిగింది.

ఉ.10.20

ఈవిధంగా సుమారుగా రూ. 11, 12 కోట్లు ఇప్పటికే మేము ఆదా చేయడం జరిగింది. మేము ముమ్మరంగా హాస్టల్స్‌ను తనిఖీ చేస్తున్నాం . గౌరవ సభ్యులందరూ జరుగుతున్న అవకతవకల విషయంలో చాలా ఆందోళన చెందుతున్నారు. తప్పనిసరిగా హౌస్ కమిటి కావాలని అడుగుతున్నారు. జిల్లాల్లో జరిగి వుంటుందని, ట్యూషన్ ఫీజుల్లో అవకతవకలు జరిగి వుంటాయని అంటున్నారు. భవిష్యత్తులో ఇటువంటి జరగకుండా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, ఎవరికైతే ఈ డబ్బు కేటాయించామో ఆ పిల్లలకే ఈ డబ్బులు చెందేలా చూడాలని గౌరవ సభ్యులు అంటున్నారు, వారు అడిగిన విధంగా స్కాలర్‌షిప్స్‌లో జరిగిన అవకతవకల విషయాన్ని ఎంక్వైరీ చేయడానికి ప్రభుత్వం హౌస్ కమిటీని వేస్తుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకున్నారు. హౌస్ కమిటి వేయడానికి ముందు అక్కడ ఉండబడిన సంబంధిత అధికారులందరినీ బదిలీ చేయాలి. అధికారులను అక్కడే వుంచి హౌస్ కమిటీ వేయడం వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు . అడిషనల్ డైరెక్టర్ సుబ్రమణ్యం, జాయింట్ డైరెక్టర్ –సోషల్ వెల్ఫేర్ చెన్నకేశవులు, డెప్యూటీ డైరెక్టర్ శ్రీమతి శాంభవి, డెప్యూటీ డైరెక్టర్ భరత్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ప్రకాశ్‌రావు లను బదిలీ చేయాలి. అలాగే సుందర్ కుమార్ అనే కమీషనర్ కూడా వున్నారు, వీరందరిని బదిలీ చేస్తే ఎంక్వైరీ ఫ్రీగా చేయడానికి అవకాశం వుంటుంది. వారిని బదిలీ చేయడానికి మంత్రిగారు ఒప్పుకోవాలి. వారిని అలాగే వుంచినట్లయితే హౌస్ కమిటీకి కావలసిన ఇన్ఫర్మేషన్ రాదు. కావున వారిని తప్పకుండా బదిలీ చేయాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, హౌస్ కమిటి వేసిన తర్వాత , ఆ కమిటి ఏవిధంగా భావిస్తే ఆవిధంగా చేయడానికి మేము సిద్ధంగా వున్నాం . ఈ స్కాలర్‌షిప్స్‌ల కుంభకోణంతో సంబంధం వున్నటువంటి అధికారులు పదవుల్లో వుంటే తప్పనిసరిగా వారిని అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తాం .

## ఉద్యాన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 40–బి(1870-L)

Sarvasri Nomula Narasimhaiah, T. Veerabhadram(Khammam), M.A. Gafoor, J.Ranga Reddy(Miryalaguda), K. Venkatanarsaiah(Madhira), Sunnam Rajaiah, K. Lakshmana Murthy(Naguru), M. Narsimha(Ibrahmpatnam), Paturu Ramaiah(Nidumolu) 8 Will the Chief Minister be pleased to state:

(a) Whether the Government has noticed the distress of farmers due to sudden crash of wholesale prices of horticulture produce like acid lime, sweet lime, pomegranate, papaya, mango etc., and
(b) If so, the steps taken to ensure remunerative prices to the farmers?

MINISTER FOR PANCHAYAT RAJ(DEPUTIZING THE HON'BLE CHIEF MINISTERSRI(J.C.DIWAKAR REDDY):

(a) No, sir
(b) Does not arise.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఈ ప్రశ్నకు పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు ఇచ్చిన సమాధానం చాలా హాస్యాస్పదంగా వుంది. నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. పంచాయతీరాజ్ మినిస్టర్‌గారి జిల్లాకైనా పోదాం, నాకెటువంటి అభ్యంతరం లేదు. నిమ్మ, దానిమ్మ, బత్తాయి, మామిడి మొదలైన ఉద్యానవన ఉత్పత్తులకు టోకు ధర పడిపోయినందున రైతులు ఇబ్బందులకు గురవుతున్న విషయం వాస్తవమా?అంటే 'నో ' అని సమాధానంలో చెప్పారు. అయితే రైతులకు గిట్టుబాటు ధర లభించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? అని అంటే does not arise అని చెప్పారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చి ఆరు మాసాలైంది, ఆరు మాసాల తర్వాత వీరు వారవుతారు, వారు వీరవుతారని అంటుంటారు. అలాగే అయినట్లుంది ఇప్పుడు మంత్రిగారి సమాధానం బట్టి చూస్తే . రైతు రాజ్యం అని చెప్పుకుని ఈవిధంగా చేస్తే ఎలా? మంత్రిగారు వస్తే ఈ అసెంబ్లీ అయిన

తర్వాత అనంతపురంకైనా పోదాం, లేదంటే ఇక్కడ వున్న పండ్ల మార్కెట్‌కైనా పోయి తెలుసుకుందాం . సుమారుగా పదిహేను లక్షల హెక్టార్లలో ఈ రకమైన పండ్ల తోటలున్నాయి. అసలు ఈవిషయం మీ సర్కారు లెక్కల్లోకి వచ్చిందా? లేదా? సుమారు ఒక కోటి యాభై లక్షల టన్నుల పండ్ల ఉత్పత్తి జరుగుతోంది. ఇది మీ లెక్కల్లోకి వచ్చిందా, లేదా చెప్పండి. ఈ పండ్ల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇప్పటికే ఏర్పాటు చేయవలసి ఉన్నా చేయలేదు. అటువంటి ఆలోచన మీరేమైనా చేశారా? లేదా? మార్కెటింగ్‌కు సంబంధించి జిల్లాల వారీగా చూస్తే ఈరోజు ఆంధ్రదేశంలో నల్గొండ జిల్లా రెండవ స్థానంలో వుంది. అనంతపురం జిల్లాలో తోటలు కొట్టేశారు కాబట్టి వారు సఫర్ అవుతున్నారు. పండ్ల తోటలు ఎక్కడైతే ఎక్కువగా సాగు చేస్తున్నారో అక్కడ పండ్ల మార్కెట్లు ఏర్పాటు చేయడానికి మీరు సిద్ధంగా వున్నారా, లేదా? పాపం, మంత్రిగారు ఇంట్లోకి కూరగాయలు ఎక్కడి నుంచి తెస్తారో నాకైతే తెలియదు కాని, టమాటాకు సంబంధించి రైతుకు కిలోకు ఒక రూపాయి పడుతోంది, కాని మార్కెట్‌లో మాత్రం రూ. 12లు పలుకుతోంది. అది మీ నోటీసుకు రాలేదు. నిమ్మకాయ పది పైసలు పడుతోంది మాకు, బయట ఒక రూపాయికి అమ్ముతున్నారు. ఆ రకంగా ప్రతి రైతును దగా చేస్తున్నారు, మోసం చేస్తున్నారు. మధ్య దళారీలు రైతులను దోపిడీ చేస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చి ఆరు మాసాలైనా ఇంకా కుంభకర్ణుని నిద్ర నుంచి లేవలేదా? అంతకు ముందుండే కంప్యూటర్ల నుంచి మీరు బయటకు రావాలి. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో మీరు ఏమి చేయదలుచుకున్నారు? ఎక్స్‌పోర్ట్స్‌కు సంబంధించి ఏమైనా ఆలోచిస్తున్నారా? రైతుకు పండ్లతోటల పెంపకం, పండ్ల ఉత్పత్తి మీద ఎక్కువ ఖర్చు అవుతోంది. ఆ ఉత్పత్తి ఖర్చును తగ్గించడానికి ఈ ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన వుందా? లేదా? అనంతపురం జిల్లాలో డ్రిప్‌కు సబ్సిడీ ఇస్తున్నారు. నల్గొండ జిల్లా కూడా అలాంటి జిల్లానే . కావున ఈ నల్గొండ జిల్లాకు సంబంధించి డ్రిప్‌కు 70 శాతం సబ్సిడీ అమల చేస్తారా? లేదా? ఈవిధమైన కరువు జిల్లాలు రాష్ట్రంలో వున్నాయి, వీటిల్లో కూడా అమలు చేస్తారా? లేదా? అంతకు ముందున్న వారు డ్రిప్, డ్రిప్, తుంపర్లు అనుకుంటూ అటువైపు పోయారు మీ సంగతేంటి? మీరెటు వైపు వెళుతున్నారు? రైతు రాజ్యమని చెప్పిన తర్వాత ఈవిధంగా వ్యవహరించడం సమంజసం కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు డా.ఎన్. జనార్ధన్ రెడ్డి నుంచి అంతరాయం )

మేము రైతుల పక్షాన నిలబడుతాం అప్పుడైనా, ఇప్పుడైనా . పాపం, జనార్ధన్ రెడ్డిగార్కి, అది కనబడడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇప్పటివరకు దీని మీద మీరు ఒక ఆలోచనకు రాలేదు. నేను గత ఆరు మాసాల నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాను. ఈ పండ్ల ఉత్పత్తులను మీరు ఏ రకంగా వర్గీకరించి ఎక్స్‌పోర్ట్ చేస్తారు? ఒకసారి గమనిస్తే, ఢిల్లీ మార్కెట్‌కు బొప్పాయి పోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాగ్‌పూర్, పూణె లకు ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఇబ్బందులున్నాయి. అధ్యక్షా, నేను గవర్నమెంటును ఎన్‌లైటెన్ చేస్తున్నాను. కనీసం ఇప్పుడైనా చేయమని చెప్పండి. ఢిల్లీ, నాగ్‌పూర్, పూణె మార్కెట్లకు పంపడానికి మీరేమి ఆలోచన చేస్తున్నారో చెప్పండి. ఇప్పటికే నిమ్మకు సంబంధించి హైయస్ట్ ఈల్డింగ్ వున్న నల్గొండ జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏమైనా ఏర్పాటు చేస్తారా? కోల్డ్ స్టోరేజీ సదుపాయం ఏర్పాటు చేస్తారా? జ్యూస్ విషయంలో మామిడికి సంబంధించి ఆలూరు, చిత్తూరులో వున్నట్లుగా, నిమ్మకు సంబంధించి కూడా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? లేదా? ప్రభుత్వం ఇప్పటికైనా సరే పండ్ల తోటల గురించి తెలుసుకోవడానికి సిద్ధంగా వుందా? లేదా, స్పష్టంగా తెలియజేయమని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు చెప్పిన దాంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గతంలో వున్న ప్రభుత్వానికి ఒక విధానమంటూ లేకుండా పోయింది . నిజానికి దారుణమైన పరిస్థితులున్నాయి. ఇంతవరకు మినిమమ్ సపోర్టింగ్ ప్రైస్ ఫిక్స్ చేయలేదు. అందువల్ల ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే 13.11.2004 నాడు ఒక జీ.ఓ. ఇష్యూ చేశారు. రైతులకున్న ఇబ్బందులను వారు అర్థం చేసుకున్నారు కాబట్టి ఒక కమిటీని వేశారు. ఎక్స్‌పోర్ట్స్ విషయంలో గాని , ప్రాసెసింగ్ గాని, మార్కెట్ విషయంలో గాని రైతులకు అన్యాయం జరుగుతోంది, వారిని ఆదుకోవలసిన అవసరం వుందనే మాట

చెప్పడం జరిగింది. అంతేగాదు, ఈ మధ్య టమాటాకు సంబంధించి దారుణమైన పరిస్థితులు ఏర్పడిన మాట వాస్తవం . దానికి సపోర్టింగ్ ప్రైస్ లేకపోతే కిలో రూ. 1.50 పైసల చొప్పున కొని ప్రభుత్వం హైదరాబాదుకు , అలాగే హాస్టల్స్‌కు పంపడం జరిగింది. దాని ఫలితంగా ప్రభుత్వం రూ.1.50కోట్ల భారాన్ని భరించడం జరిగింది. అన్ని విషయాలను బాగా స్టడీ చేసి రైతులకు న్యాయం చేయాలన్నదే ముఖ్యమంత్రిగారు వేసిన కమిటీ ఉద్దేశ్యం . ఈ ప్రభుత్వానికి కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలనే ఆలోచన వుంది. దానికి సంబంధించి వ్యవసాయ శాఖా మంత్రిగారు పంజాబు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు వెళ్లి స్టడీ చేశారు. వాటిని ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. మీరు చెప్పిన దాంతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తోందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఈ ఆలోచన ఎంత కాలం నుంచి ఉంటోంది? ఆచరణలోకి ఎప్పటివరకు వస్తుంది? నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, జిల్లాల్లో పండ్ల మార్కెట్లను ఏర్పాటు చేయడానికి మీరు సిద్ధంగా వున్నారా? లేదా? జిల్లాల్లో నిమ్మకాయలకు సంబంధించి మార్కెట్ ఎక్కడా లేదు. హైదరాబాదులో ఒక పెద్ద వ్యాపారి నిమ్మకాయల విషయంలో రైతులను దగా చేస్తున్నాడు, దోపిడీ చేస్తున్నాడు . ఈ విషయంలో ఏమైనా ఆలోచన చేస్తారా? లేదా? చెప్పండి. కోట్ల రూపాయల నష్టానికి గురవుతున్న రైతుల విషయం గురించి ఇంకా ఆలోచిస్తున్నామంటే ఎలా? రైతు రాజ్యం కదా, రైతును ఆదుకోవలసిన బాధ్యత మీమీద లేదా? మాటల్లో కాదు, చేతల్లో చూపించండి.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం కేవలం ఆలోచన చేయడమే గాదు, కార్య రూపేణా తీసుకరావడానికి జీ.ఓ. జారీ చేయడం జరిగిందని ఇంతకు ముందే చెప్పాను. దానికి తోడు అగ్రికల్చర్ మినిస్టర్‌గారు ........... Sir, if you accord permission, I will request the Minister for Agriculture to give his reply. ఈ గవర్నమెంటు రైతుల సంక్షేమం ఎడల పూర్తిగా బాధ్యత వహించడానికి సిద్ధంగా వుంది కాబట్టి గతానికి భిన్నంగా ఈరోజు జీ.ఓ. ఇష్యూ చేయడం జరిగింది.
ఉ.10.30

రాబోయే ఒకటి , రెండు మాసాలలో తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ప్రాసెసింగ్ యూనిట్సు, కోల్డ్ స్టోరేజెస్‌లాంటి తగు జాగ్రత్తలు తీసుకొని రైతుకు ఉపయోగపడేలా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా, కమిటీ కాన్‌స్టిట్యూట్ చేశామని అంటున్నారు. ఏ రకమైన కమిటి? ఆ కమిటీ ఏమి అధ్యయనం చేసింది? ప్రిలిమినరీగా సమావేశాలు కండక్ట్ చేసిందా? మీకు సమాధానం ఇచ్చినట్లుగా నో సర్, డజ్ నాట్ ఎరైజ్ అని ఆన్సర్ చేసినట్టుగా ఉందా? ఏమి అనుకుంటున్నారు? రైతుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారా? నిమ్మ తోటలు కొట్టి వేశారు. రైతులు అల్లాడుతున్నారు. ఏమి చేస్తున్నారో చెప్పమనండి.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: నిమ్మ , బత్తాయి తోటలను అన్ని జిల్లాలలో నరికి వేస్తున్నారు. దానికి సంబంధించిన సమాచారం ప్రభుత్వం దగ్గర ఉందా? రైతులకు గిట్టుబాటు ధర రాక కొట్టి వేస్తున్నారు. ఆ రైతులకు నష్టపరిహారం ఇవ్వమని కోరుతున్నాము.

శ్రీమతి ప్రభావతమ్మ (రాజంపేట): స్పీకర్ సర్, రాజంపేట, కోడూరు రెండు నియోజక వర్గాల రైతులు కేవలం హార్టీ కల్చర్ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. నిమ్మ చెట్లు టోటల్‌గా చనిపోయాయి. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ఆ గ్రామాలకు రావడం జరిగింది. కొన్ని వేల నిమ్మ చెట్లు నీళ్ల లేక చనిపోయాయి. మిగిలిన చెట్లను ధర రాక కొట్టివేశారు. ఆ ఏరియాలో సిట్రస్ ప్లాంట్ పెట్టమని కోరుతున్నాము. ఆ ఇండస్ట్రీ పెట్టి రైతాంగాన్ని ఆదుకుంటారా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ఎవరైనా పారిశ్రామిక వేత్త ముందుకు వస్తే ప్రభుత్వం తగు సహాయం చేసి ఇన్‌సెంటివ్స్ ఇచ్చి ఆ పరిశ్రమ ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం జి.ఒ. ఎమ్.ఎస్. నెం .1290, తేది. 30.11.04న ఇష్యూ చేసింది. In this GO, a Committee was constituted to study the production and marketing problems relating to citrus fruit and other fruits for making recommendation to the Government to overcome this problem. కమిటీలో సభ్యులు ప్రిన్సిపల్ సెక్రటరి టు గవర్నమెంట్, కమీషనర్ ఆఫ్ హార్టీ కల్చర్, కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, సైంటిస్ట్స్ ఫ్రమ్ ఆచార్య ఎన్.జి.రంగా యూనివర్సిటీ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, అప్పేరా, డిప్యూటి డైరెక్టర్– నేషనల్ హార్టీ కల్చర్ బోర్డ్, రిప్రజంటేటివ్స్ ఫ్రమ్ ఫార్మర్స్, గ్రోయర్స్ అసోసియేషన్స్, రిప్రజంటేటివ్స్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ, రిప్రజంటేటివ్స్ ఫ్రమ్ ఎక్స్‌పోర్టర్స్ ఉన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు తగు న్యాయం చేయాలని సదుద్దేశంతో ఉంది. కమిటీ వేసింది. ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు . రైతులకు నష్టం రాకుండా సపోర్టింగ్ ధర ఇచ్చి చేయాలని కృత నిశ్చయంతో ఉంది.

/అంతరాయం/

MR. SPEAKER: I have given ample time. సరిపోయినంత సమయం ఇచ్చాను.

శ్రీ ఎన్.నర్సింహయ్యః అధ్యక్షా, ఇంత కంటే ప్రధానమైన సమస్య లేదు. మంత్రిగారు కమిటి కాన్‌స్టిట్యూట్ చేశామని చెబుతున్నారు. దీనికి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఏమైనా ఉందా? ఎప్పటి వరకు పూర్తి అవుతుంది? నిమ్మ మహారాష్ట్ర, గుజరాత్‌లో ఎక్కువ వచ్చింది కాబట్టి మన రేటు పోయిందని అంటున్నారు. పెద్దర అమావాస్య వరకు ఆగితే పెద్దలు చచ్చేంత రొట్టె చేసి ఇస్తానంటే ఎలా? ఎవరికి కావాలి? నిమ్మకు రెండు రాష్ట్రాలలో ఉత్పత్తి వస్తే మన రాష్ట్రంలో దిగజారిపోతుందా? ఇంతకు ముందు సిమెంట్ బ్యాగ్‌కు రు.250లు వస్తే, ఇప్పుడు రు.50 లు వస్తున్నాయి. వెంటనే ఒక నెల రోజులలో మార్కెటింగ్ ఫెసిలిటీ ఏమైనా ఏర్పాటు చేస్తారా? ఉత్పత్తి గురించి మంత్రిగారు చెప్పలేదు. డ్రిప్‌కు సంబంధించి కరువుతో అల్లాడి పోతున్నారు. నల్గొండలో ఎప్పుడు డ్రిప్ పెట్టిస్తారు? నిమ్మ తెలంగాణాలో హయ్యెస్ట్ నకెరెకల్‌లో ఉంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః కరువు జిల్లాలలో అన్ని చోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ సబ్సిడీపై ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తేది.30.11.04న కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఖచ్చితంగా మార్చి లోపల కమిటీ రిపోర్టు వచ్చేట్టు చూస్తాము.

/అంతరాయం/

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
## (అనుబంధము – 1)

## జీరో అవర్

శ్రీ గోవిందప్ప (కళ్యాణదుర్గ్)ః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చి ఆరు నెలలు గడచిపోయింది. రాష్ట్రం మొత్తం మీద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన , నాయకులపైన నలభై రకాల మారణకాండలు జరిగాయి. ముఖ్యంగా కాంగ్రెసు పార్టీ వాళ్లు ఒక పథకం ప్రకారం రాష్ట్రం మొత్తం మీద తమకు అడ్డు తొలగించుకోవాలనే అభిప్రాయంతో ఈ మారణకాండ చేస్తుంది.

నిన్న పెద్ద పంపరం మండలంలోని సాక్షాత్తు పంచాయతీరాజ్ మంత్రి దివాకర్ రెడ్డిగారి పరిధిలోని తిమ్మన గ్రామంలో వాసుదేవ రెడ్డిని అతి దారుణంగా హత్య చేయడం జరిగింది. ఆయన తన స్వంత పొలంలో పండిన రేగు పండ్లను అమ్ముకొని వస్తూ ఉండగా, లతా లాడ్జి దగ్గర మాటు వేసిన గుర్తు తెలియని వ్యక్తులు, అతనిని చంపడం జరిగింది. దీనిలో కేవలం రాజకీయ కారణాల చేత ఈ హత్య జరిగిందని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తనకు అడ్డు లేకుండా చేయాలని , పంచాయితీరాజ్ మంత్రిగారి హస్తం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రోజు తన స్వంత పంచాయతీ పరిధిలో హత్యలు జరుగుతూ ఉంటే కూడా ఆపకుండా చూస్తున్నారంటే చాలా బాధాకరమైన విషయం . దీనికి ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరుతున్నాను.

/అంతరాయం/

/హత్యా రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ డౌన్ డౌన్ అనే ప్లేకార్డ్స్ పట్టుకొని తెలుగు దేశం సభ్యులు సభకు అంతరాయం కలిగించారు./

MR. SPEAKER: What is this? Please resume your seats. I am directing the Government to take a note of this. మీరు మెన్షన్ చేశారు. మీరు అందరూ ఎందుకు నిలబడుతున్నారు? సభ్యులు మాట్లాడారు. మాట్లాడిన దానిపై నుండి రిప్లై రావాలి.

ఉ.10.40

( తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం )

" కాంగ్రెస్ హత్యా రాజకీయాలు నశించాలి "

" హత్యా రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ డౌన్ డౌన్ " అనేటటువంటి ప్లె కార్డులు పట్టుకొని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు.

MR. SPEAKER : This is Zero Hour. మీరు కూర్చోండి. మీరు ఎందుకు నిలబడుతున్నారు. What is the issue? వారు మాట్లాడారు కదా. వారు లేవనెత్తిన అంశముపై ప్రభుత్వం నుండి రిప్లయ్ వస్తుంది. జీరో అవర్‌లో not more than two minutes per party. మీరు కూర్చోండి. మీ సభ్యుడిని మీరు మాట్లాడనీయకుంటే ఎలాగండీ? please take your seat. గోవిందప్ప గారు మీరు కంప్లీట్ చేయండి.

శ్రీ జి. గోవిందప్ప : అధ్యక్షా, అధికారం ......

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మార్నింగ్ కూడా చెప్పాను, నిన్న కూడా చెప్పాను. సభ్యులెవరిపైన అయినా ఆరోపణలు చేయాలంటే మీరు నోటీసు ఇవ్వాలి. జీరో అవర్ అనే మాట చెప్పాను, అందరికీ కూడా నేను చెప్పాను. మీరు నోటీసు ఇచ్చిన తరువాత you can raise the issue. ఈ విధంగా జీరో అవర్‌లో కూడా మీరు ఏమీ నోటీసు ఇవ్వకుండా మీరు జీరో అవర్ అని if you go on making allegations, it would not be proper. మీరు పూర్తి చేయండి.

శ్రీ జి. గోవిందప్ప : ఈ యొక్క అధికారం అండ చూసుకొని ఈ దారుణాలు జరిగాయి. దీనికి ముఖ్యమంత్రి గారు బాధ్యత వహించాలి. వెంటనే ఈ యొక్క దారుణానికి ఆయన .......

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Anything from the Government?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమద్వారా గౌరవ సభ్యులను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. జీరో అవర్ ఉద్దేశ్యం ఏమిటంటే ఏదైనా ప్రధానమైన ప్రజాసమస్యను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం అనేది. అంతేగాని జీరో అవర్‌లో అవకాశం వచ్చిందని మరొక సభ్యుడి పైన గాని, మంత్రి పైన గాని నోటీసు లేకుండా ఆరోపణలు చేయడం మొదటిది. రెండవదేమిటంటే నోటీసు ఇస్తే జీరో అవర్‌లో కాదు ఇది మెన్షన్ చేయవలసింది. మూడవ పాయింట్ ఏమిటంటే బహుశా కంక్లూజన్‌లో ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలంటారు. మొత్తం మీద తప్పుకోండి, మరలా మా బాబు గారు వచ్చి కూర్చుంటారని అంటే అర్థం కావడం లేదు. ప్రతి దానికీ రాజీనామా చేయమనడం ఇదేమి పద్ధతి అధ్యక్షా. ఏమి ఆత్రుత మీకు. మీరు ఎన్నిటికి రాజీనామా చేశారు, ఎన్ని ఆరోపణలకు రాజీనామా చేశారు. ఎందుకండీ తొందర.

MR. SPEAKER : One minute. ........

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, అక్కడ హత్య జరిగినట్లుగా ...

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : There has to be some proper form for presenting in Zero Hour. What is your suggestion Venkat Reddy garu?

SRI GADE VENKAT REDDY: Rules are very clear. If he wants to make any allegation against a Minister, he has to necessarily give notice. You have said the day before yestereday. ఎలక్ట్రానిక్ మీడియా వుంది, బయటకు పోతుంది. మీరు ఎక్స్‌పంజ్ చేశామంటున్నారు. నేను ఏమంటున్నానంటే ఈ విధంగా వయొలేట్ చేసి రూలింగ్ ఇచ్చిన తరువాత ఏ సభ్యుడైనా ప్రవర్తిస్తే, దానికి తగిన శిక్ష లేకపోతే ప్రతిరోజూ ఎలిగేషన్ చేస్తూ ప్రతి మినిష్టరును కూడా రాజీనామా చేయమనడం ఇది నడవదండి. కాబట్టి ఎథిక్స్ కమిటీ వేసి ఏ సభ్యుడైతే నిరాధారంగా ఆరోపణలు చేస్తున్నారో, ఏ సభ్యుడైతే నోటీసు లేకుండా ముఖ్యమంత్రి గారిని ఎలిగేషన్ చేస్తున్నారో దానిని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయకపోతే ఇది ఆగదండీ. ప్రతిరోజూ ఏదో ఒక మంత్రి మీద నిరాధారమైన ఆరోపణలు చేయడం ధర్మంగా లేదు, పద్ధతిగా లేదు. ఇది సభ్యత కాదు, సంస్కారం కాదని మనవి చేస్తున్నాను. కాబట్టి మీరు తగిన యాక్షన్ తీసుకోండి.

MR. SPEAKER : I will examine your proposal. I have to ensure proper functioning of the House so that the benefits of discussion in the House would eventually and ultimately be reached to the people. Therefore, I have been repeatedly making requests to all the Sides to be restraint. Please co-operate with the Chair. Don't compel the Chair to reach a point where the Chair would be forced to take action for proper and smooth funcitioning of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మా కార్యకర్తల పైన జరిగిన దాడులు, హత్యల గురించి ఇదే హౌస్‌లో చాలా సార్లు రెయిజ్ చేశాము. అదే కాకుండా బయట కూడా చాలాసార్లు ఈ విషయాల పైన ఫైట్ చేశాము. అంటే ఏ విధంగా చెప్పాలి. ముఖ్యమంత్రి గారికి ఎందుకంత అసహనం అధ్యక్షా. ఎందుకంత అసహనంగా ఫీలౌతున్నారు. మా కార్యకర్తలను చంపారంటే మేము అడగకూడదా అండి. అడిగే అధికారం కూడ మాకు లేదా? పోనీ ఏ విధంగా రావాలో చెప్పండి. ప్రొసీజర్ అంటే .....

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Chandrababu Naidu garu one minute. I have to clarify. Kindly take your seat. I will call you back. About the issue before the House గాదె వెంకట రెడ్డి గారు ఒక సజెషన్ చేశారు. ఒకసారి ఒక సభ్యుడిని ఎక్స్‌పంజ్ చేసిన తరువాత it is treated as if it had not gone into the record subsequently.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఛైర్‌లో మేము మాట్లాడేటప్పుడు మీరు ఇంటరాక్ట్ కావద్దండీ. దయచేసి అందరూ కూర్చోండి. A suggestion has come. ఈ విధంగా హౌస్ ఆర్డర్‌లో నడవాలంటే రెస్ట్రైన్‌గా వుండాలి. The rules and regulations are very clear. Once they are repeatedly violated, the Chair will be compelled to take action. The Chair has been acting in a restrained manner. ఎందుకంటే సమస్యలు అప్పుడప్పుడు ఆవేదనతో మనం కొన్ని సందర్భాలలో మనం లిమిట్స్ దాటుతుంటాము. అటువంటి సందర్భాలు గౌరవసభ్యులు ఛైర్ అడ్వయిజ్ ప్రకారం నడిస్తే సభలో ఒక చక్కని వాతావరణంతో సమస్యలపై చర్చించడానికి అవకాశం వుంటుంది. మీరు ఏ అంశాన్ని లేవనెత్తాలన్నా దానికి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వున్నాయి. జీరో అవర్, క్వొశ్చన్ అవర్, 304, 74 మొదలైనవి ఈ హౌస్‌లో వున్నాయి. కాబట్టి వీటిని ఉపయోగించుకొనే అవకాశం కూడా మీకు వుంది. ఒక అంశాన్ని మీరు అర్థం చేసుకొని దానిని మీరు సభ ముందుకు తీసుకురావాలంటే దానిని అనేక రూల్స్ ప్రొవిజన్‌లో టేకప్ చేయాలి. జీరో అవర్‌లో కూడా చాలా స్పెసిఫైడ్‌గా వుంది. Zero Hour is meant basically to raise an issue which is immediately concerning the Member for two minutes per Member Per Party అనే నిర్ణయం తీసుకొని దీనిలో ప్రభుత్వం నుండి రిప్లయ్ రావాలంటే , అవసరమనుకుంటే I will definitely permit the Government to react to it. కాని జీరో అవర్‌లో లేవనెత్తిన అంశముపై వెంటనే రిప్లయ్ అనేది సాధ్యం కాదనే విషయాన్ని ఛైర్ నుండి డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. So, the Government has been directed to ensure that reply is sent within the stipulated time. I request all the Members if there are any issues of serious nature to come in a different form as the Zero Hour is meant to only draw the immediate attention of the House and the Government to react and get back to Member. Every minute in this House has to be regulated. I request everybody in the House to kindly be restraint and making full use of the opportunities given, but within the permissible time.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా ఇదే హౌస్‌లో రాజకీయ హత్యల గురించి చాలా సార్లు చర్చ చేశాము. అదే మాదిరిగా మా పార్టీ తరపున బయట కూడా ఆందోళనా కార్యక్రమాలు చేశాము. ఆ విధంగా హ్యూమన్ రైట్స్ వరకు వెళ్లి పోరాటం చేశాము. మేము అడిగేది ఏమంటే బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఎట్లా వస్తుంది? I am referring to the back-ground.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ : గోవిందప్ప గారు ఇష్యూ రెయిజ్ చేశారు. Kindly understand the Chair. I am advising all the Members. I appreciate your anxiety.

ఉ. 10.50

మిస్టర్ స్పీకర్ : మీ ఆవేదనని నేను అర్థం చేసుకున్నాను. జీరో అవర్‌లో ఒక పార్టీ నుండి ఒక సభ్యుడు మాట్లాడుతారు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కి I will give an opportunity.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నన్ను మాట్లాడొద్దంటున్నారా?

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం చంద్రబాబు నాయుడు గారు, please take your seat, I will come back to you again జీరో అవర్‌లో గోవిందప్ప గారు ఒక ఇశ్యూ రెయిజ్ చెశారు. వారు రెయిజ్ చేసిన ఇశ్యూని I am directing the Home minister to initiate necessary action. He will react to it.

(అంతరాయం)

అనంతపురానికి సంబంధించిన ఇశ్యూ గోవిందప్ప గారు రెయిజ్ చేశారు.

(అంతరాయం)

When an issue is raised by any Member, It is for the Government to react accordingly. మీరు సాటిస్‌ఫై కాకపోతే, నేను ఇందాకే చెప్పాను. Zero Hour is not the right form to raise such issues. ఈ సమస్య పై తీవ్రమైన ఆవేదన మీకుంటే మీరు వేరే ఫార్మ్‌లో రండి, I will definitely allow you to speak. But to raise such an issue at length, రూల్స్ ఎలవ్ చేయవు. కాబట్టి I am clarifying to everybody that it applies to everybody. సమస్య చాలా తీవ్రమనుకుంటే వేరే రూపంలో రండి.

(అంతరాయం)

నేను చెప్పాను కదా, దానిపైన మీరు రెగ్యులేట్ అవ్వండి. I request everybody to kindly cooperate with the Chair in fulfilling the agenda of the House.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో సీరియస్‌గా ఆలోచించవలసింది ఒకటి ఉంది. ఒక మెంబర్ ఒక ఇశ్యూ రెయిజ్ చేశారు. మీరు విట్‌నెస్ ఉన్నారు. ఒక హత్య తాడిపత్రి నియోజకవర్గంలో మంత్రి గారి గ్రామంలో, వారి పంచాయతీలో జరిగింది. మనందరం కూడా మనుష్యులమే! హత్య జరిగిన తరువాత అందరం బాధ పడతాం. ఇక్కడ ఇశ్యూ రెయిజ్ చేస్తుంటే, దివాకర్ రెడ్డి గారు ఇదే హౌస్‌లో నవ్వుతూ కూర్చుంటే, ఆ ఫోటోలు బయట చూపిస్తే ఎలాంటి మెసేజ్ వస్తుంది? What message we are giving to the society? ఇలాంటివి పునరావృతం కాకుండా చూడవలసినవి పోయి, నాన్ సీరియస్‌గా నవ్వుతూ, చంపినా ఫరవా లేదు అన్నట్లు ఉంటే, చాలా బాధాకరమని మనవి చేస్తున్నాను. అదే వాళ్ల కార్యకర్తలైతే ఏమి చేస్తారు?

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seat. I will explain it. నేను ఇప్పుడే చెప్పాను. ఈ ఇశ్యూని మీరు సీరియస్‌గా తీసుకున్నట్లయితే you come under a different rule. I am advising the Leader of the Opposition.

(తెలుగు దెశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ సమస్యను తీవ్రమైన సమస్యగా మీరు భావిస్తున్నారు కావున, వేరే రూపంలో రండి.

(తెలుగు దేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన రెడ్డిచే అంతరాయం)

It applies to everybody. ఈ సమస్యను తీవ్రమైన సమస్యగా భావిస్తున్నారు కాబట్టి మీరు ఎంటైటిల్ అవుతారు. మీరు వేరే రూపంలో రండి. జీరో అవర్‌లో ఆల్‌రెడీ గోవిందప్ప గారు మాట్లాడారు. This is not done.

(తెలుగు దేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్థన రెడ్డిచే అంతరాయం)

ఇష్యూని గోవిందప్ప గారు రెయిజ్ చేశారు and the same issue Leader of the Opposition రెయిజ్ చేస్తానంటే how many members will repeat it. గవర్నమెంట్ రియాక్ట్ అయిన తరువాత, మళ్లీ మీరు మాట్లాతామంటున్నారు. This is Zero Hour, ఇది ఎట్లా రెగ్యులేట్ అవుతుంది. మ్యాటర్ సీరియస్ అనుకుంటే you come under a different rule.

(అంతరాయం)

జీరో అవర్‌లో ప్రతి ఒక్క ఇష్యూ కూడా it has to be regulated, రెగ్యులేట్ చెయ్యాలా వద్దా? Every Issue has to be regulated, ప్రతి దానికి సమయం ఉంది. You are entitled to protest.

(అంతరాయం)

ఎటువంటి సమయంలోనైనా మీరు కాని వారు కాని తప్పు చేస్తే నా దృష్టికి తీసుకురండి, I will definitely look into. జీరో అవర్‌లో మీకు సమాధానం రాదు. ఇది సభ్యులందరికీ తెలిసిన విషయమే. If you want to bring the matter to the notice of the Chair, you come ina differ form. గోవిందప్ప గారు మాట్లాడారు, మళ్లీ అదే ఇష్యూ అంటే ఎట్లా అండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నిన్న మర్డర్ జరిగితే, ఈ రోజు జీరో అవర్‌లో రెయిజ్ చేయడానికి పర్మిషన్ లేదా? నిన్న మర్డర్ జరిగింది, ఈ రోజు అన్ని పేపర్లలో వచ్చాయి, అది కూడా మేము మీ ద్వారా ఈ సభ దృష్టికి తేవాలి, ప్రజల దృష్టికి తేవాలి అనే ఉద్దేశ్యంతో రెయిజ్ చేశాము. రెయిజ్ చేసినప్పుడు ఎక్కడ బాధ కలుగుతుంటే, ఆ నియోజక వర్గానికి రిప్రెజెంట్ చేసే ఎం.ఎల్.ఏగా ఉండే మంత్రి గారు నవ్వుతూ ఉంటే what is the signal we are giving sir? బాధతో నేను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మీరు కూడా ఒక్క నిమిషం మానవతా దృక్పదంతో వినండి. హత్యకు గురైన వాసుదేవ రెడ్డి గారి తల్లి ఎర్రమ్మ, భార్య లక్ష్మీ నారాయణమ్మ తమకు మగ దిక్కు ఎవ్వరూ లేరని, తమకు కేసులెందుకని బోరున విలపిస్తూ పోలీస్ అధికారులకు తమ గోడు వినిపించారు. కేసు పెట్టి ఏమి చేస్తాం, మా కుటుంబానికి మగ దిక్కు లేకుండా పోయాడు, కేసులు పెడితే గ్రామాలలో మమ్మల్ని బతకనివ్వరని బోరున ఏడ్చే పరిస్థితి ఉందంటే, ఎంత దారుణమో ఆలోచించండి. ఇక్కడ హోం మినిస్టర్ గారు, మంత్రులు కూడా ఆలోచించాలి. ఇటీవల కాలంలో ఇదే మాకు జరిగితే, మేము కూడా ఆందోళన చేశాము. తగ్గుముఖం పట్టాయని అనుకున్నాము. మళ్లీ ప్రారంభమయ్యాయి. ఏ మంత్రి అయితే ఉన్నారో, ఆ మంత్రి గారి నియోజక వర్గంలో రాజకీయ హత్య జరిగే పరిస్థితి వచ్చిందంటే ఎంత తీవ్రమైన పరిణామమో ఆలోచించండి. ఇదే మాదిరిగా చేస్తే, తెలుగు దేశం పార్టీ ఏమి చెయ్యాలో అది చేస్తాం, భయపడే సమస్య లేదని మనవి చేస్తున్నాను. ఎంత గొప్ప వాళ్లైనా సరే.

ఉ. 11.00

హోం మంత్రిగారు ఉన్నారు. వారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఏం జరిగిందో, ఎవరిని అరెస్ట్ చేశారో, ఏ విధంగా యాక్షన్ తీసుకున్నారో స్టేట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఈ సంఘటన విషయంలో నాకు రాత్రే వివరాలు వచ్చాయి. కారణాలు, వివరాలు, పరిస్థితి క్షుణ్ణంగా అర్థం చేసుకోవడమే కాకుండా ఆల్‌రెడీ ప్రొద్దున్నే ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. దోషులను వెంటనే పట్టుకుని, వెంటనే అరెస్ట్

చెయ్యాలని చెప్పాము. జరిగిన సంఘటనల వివరాలు పూర్తి సమాచారం ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించాము. కానీ ఇది జీరో అవర్ కనుక సంబంధిత విషయం తెలియచేస్తారు. వివరాలు తీసుకుని అవసరమైన స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎవరు వెనకాల ఉన్నప్పటికీ, ఎవరు ఎంకరేజ్ చేసినప్పటికీ తప్పకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఒక విషయం గుర్తు చేస్తున్నాను. ఇది పరిమితమైనది, నాకు అవసరం లేదు, అయినప్పటికీ సభలో గల గౌరవ సభ్యులందరికీ నా సలహా ఒకటి ఇవ్వదలచుకున్నాను. ఒక్క నిమిషం సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ఎలాబరేట్‌గా చెప్పడానికి ఇప్పుడు వీలు లేదు. సంఘటనపై స్టేట్‌మెంట్ ఇస్తాను. అవసరమైన స్టేట్‌మెంట్, కారణాలు అన్ని వివరాలతో ఇస్తూ, ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా సభలో తెలియచేస్తానని తెలియచేస్తున్నాను. ఒకటి గుర్తు చేస్తున్నాను. ఎవరి వెంట అయినా వారి మనుషులు ఉంటారు. ఎవరో ఇప్పుడు రామకృష్ణుడు గారి వెంట గల డ్రైవర్ ఒకరు లెఫ్ట్ సైడ్ కాక రైట్ సైడ్ వెళ్లడం వల్ల యాక్సిడెంట్ అయింది అనుకుంటే ఎవరు యాక్సిడెంట్ చేశారంటే రామకృష్ణుడు గారి మనిషి చేశారంటే చర్య తీసుకోవడం ..........

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావుః ఒకటి, రెండు సార్లు అయితే సరే. యాభై సార్లు, వంద సార్లు అయితే ఎట్లా?

శ్రీ కె. జానారెడ్డిః అది ఒక ఎగ్జాంపుల్‌గా చెబుతున్నాను. సంయమనం పాటించి అర్థం చేసుకోవాలి. నిన్న ఒక వ్యక్తి నా వద్దకు ఒక లెటర్ తీసుకుని వచ్చాడు. చంద్రబాబు నాయుడుగారి పి.ఎ గా గల ఒక వ్యక్తి మమ్మల్ని బెదిరించి ఏదో చేశారు అంటూ ఇచ్చారు. ఇస్తే నేను చెప్పాను – ఏమయ్యా ఇప్పుడు పి.ఎగా ఉన్నారా అంటే ఇప్పుడు లేరు, అప్పుడు ఉన్నారు అన్నాడు. చంద్రబాబు నాయుడు గారు చెప్పారా చెయ్యమని అని అడిగాను. ఆ వర్డింగ్ ఎందుకు వ్రాశారని అడిగాను. అంటే చంద్రబాబు నాయుడు గారి పి.ఎ ఇట్లా చేశారంటే మాకు కోపం వస్తుందని కావచ్చు. కానీ అది కాదు. ఎవరు తప్పు చేసినా చర్య తీసుకుంటాము. న్యాయం చేస్తాము, చంద్రబాబు నాయుడి గారి పేరు కొట్టేసి మరొక అప్లికేషన్ తెమ్మంటే ఇచ్చారు. రెండు అప్లికేషన్స్ కూడా నా వద్ద ఉన్నాయి. న్యాయం చెయ్యడానికి ఏర్పాటు చేస్తాము. పేరు తగిలించి, రాజకీయాలు చెయ్యవద్దని నేను సలహా ఇచ్చాను. అక్కడ ఏం రాజకీయం జరిగిందో కానీ, ఇది రాజకీయం చేసి అసలు సమస్యకు న్యాయం జరగకుండా చెయ్యడం న్యాయం కాదు. డిపార్ట్‌మెంట్ ద్వారా అన్ని విషయాలు తెప్పించి వెంటనే రేపు స్టేట్‌మెంట్ ఇచ్చి, యాక్షన్ తీసుకుంటామని విన్నవించుకుంటున్నాను.

( అధికార పక్ష సభ్యుల నుండి చప్పట్లు)

( సి.పి.ఐ పార్టీ నాయకులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు ఎం.ఐ.ఎం పార్టీ సభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః జె. రంగారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడుః ఒక్క నిమిషం అధ్యక్షా, హోం మినిస్టర్ జానా రెడ్డిగారికి నా మీద గల ప్రేమకు చాలా సంతోషం. వారు నన్ను కోట్ చెయ్యడం మంచిది కాదు రోశయ్యగారిని కోట్ చెయ్యడం మంచిది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఒక క్లారిఫికేషన్ సర్. నా పేరు తెచ్చారు.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారు ఉదాహరణగా చెప్పారు అంతే.

(ఇంటరప్షన్స్)

రంగారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్యః రంగారెడ్డిగారికి మైక్ ఇచ్చిన తరువాత ఎట్లా కట్ అవుతుందండీ? మా వద్దకు వచ్చే సరికి టైం ఉండదు. ఆల్‌రెడీ సభ్యుడు మాట్లాడడానికి లేచారు. మీరు మైక్ ఇచ్చారు. ఎట్లా కట్ చేస్తారు? ఏం పద్ధతి?

మిస్టర్ స్పీకర్ః మీరు కూడా అందరికీ ఆదర్శంగా ఉండాలి. రంగారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, గ్రామ సేవకులు 25 వేల మంది ఇందిరా పార్క్ వద్దకు వచ్చారు. 55 వేల మంది గ్రామసేవకులుగా పని చేస్తున్నారు. సుమారుగా 64 రకాలు పనులు వారు చేస్తున్నారు. 24 గంటలు, ఎప్పుడు అవసరమయితే అప్పుడు ఏ అధికారి వెళ్లినా కూడా వారికి కావలసిన సేవలు చేస్తారు. వీరంతా నికృష్టమైన జీవనం గడుపుతున్నారు. 99 శాతం మంది దళిత వర్గాలకు చెందిన వారున్నారు. గత ప్రభుత్వంలో వారి న్యాయమైన డిమాండ్స్ మీద అనేక సార్లు ఇక్కడకు వచ్చి ఆందోళనా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చారు. చెయ్యకుండానే దిగిపోయారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. రు. 900 మాత్రమే వేతనాలతో ఉన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతో ఆశలు పెట్టుకుని ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అయినా కనీసం తమకు న్యాయం జరుగుతుందని, కనీస వేతనాలు అమలు అవుతాయని, చదువుకున్న వారిని ఇతర సర్వీస్‌లలోకి తీసుకుంటారని, ప్రమోషన్స్ ఇస్తారని ఆశలు పెట్టుకుని ఉన్నారు. కానీ ఆరు నెలలు అవుతున్నా, ఈ ప్రభుత్వం కూడా గ్రామ సేవకులు సమస్యల పరిష్కారంలో ఇంత వరకూ ఏ విధమైన చర్యలను చేపట్టలేదు. అందుకే అసెంబ్లీ జరుగుతున్న ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో 25 వేల మంది గ్రామ సేవకులు రాష్ట్రం మొత్తం మీద కదలి వచ్చారు. వారి కోరికలు చాలా న్యాయమయినవి. రోజువారీ కూలీ చేసుకునే వారికి రోజుకు రు. 65 ఇస్తున్నారు. కానీ వీరికి నెలకు రు. 900 ఇచ్చి, 64 రకాలు పనులు చేయించుకోవడం ప్రభుత్వానికి మర్యాద కాదు, గౌరవం కాదు. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమైన డిమాండ్స్‌ను పరిశీలించి తక్షణం ప్రభుత్వం పరిష్కారం చెయ్యడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారి పట్ల సానుభూతితో ఉంది. సరైన న్యాయం ప్రభుత్వం చెయ్యడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః 55 వేల మందికి పైగా ఉన్నారు. ఒక మాట ప్రభుత్వం క్లారిఫై చేస్తే మంచిది. ఆల్‌రెడీ కన్సిడరేషన్‌లో ఉందా , లేదా? లేకపోతే చెయ్యము అని అన్నా చెప్పండి. వారి దారి వారు ఎంచుకుంటారు. ఈ సమస్యకు వచ్చే సరికి ప్రభుత్వం సరైన పద్దతిలో ఆలోచించడం లేదు. ఆలోచించి ఉంటే ఏదో ఒకటి చెప్పి ఉండేవారు. చెప్పకపోతే ఎట్లా? జీరో అవర్ అయినా కానీ క్రొత్త సమస్య చెప్పలేదు. ఎంతోకాలంగా ఉన్న సమస్యే చెప్పారు.

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్‌లో మంత్రులకు కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. కొన్ని చెప్పలేరు కనుక ...

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది చాలాసార్లు డిస్కషన్స్‌కు వచ్చింది. 55 వేల నుంచి 56 వేల మంది వరకూ ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః సమస్య చాలా తీవ్రంగా ఉంది. మంత్రిగారు స్పందించారు.

శ్రీ నోముల నర్సింహయ్యః ఎన్ని సంవత్సరాల తరువాత చేస్తారో చెప్పమనండి. పోనీ 5 సంవత్సరాల తరువాత చేస్తామనో, ఇప్పుడు కాదనో ఏదో ఒకటి చెప్పమనండి.

ఉ 11.10

శ్రీ నోముల నర్సింహయ్య:- పోనీ 5 సంవత్సరాల తరువాత అవుతుందా? కాకపోతే కాదని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌లో ఆ విధంగా ఇన్‌సిస్ట్ చేస్తే ఎలా? మీరు కూర్చోండి. ఇలా చేస్తే జీరో అవర్ గురించి రీ థింక్ చేయవలసి ఉంటుంది. Kindly take your seat. మీరు సీనియర్ సభ్యులు. మీకు ఎన్నో రూల్స్ ఉన్నాయి. వాటిని యుటిలైజ్ చేసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- చేయము అంటే చేయము అని చెప్పమనండి. చాలా అన్యాయంగా ఉంది. ఏదో ఒక మాట చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఇలా ఇన్‌సిస్ట్ చేస్తే ఎలా? If you go on insist like this, I have to relook at the zero hour. Narasimhaiah Garu, please take your seat. You have so many options. వారి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం వారు చెప్పగలుగుతారు.

SRI NOMULA NARASIMHAIAH: I have no options.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- వారు నోట్ చేసుకున్నామని చెప్పారు. ప్లీజ్ టేక్ యువర్ సీట్. This is zero hour. I cannot direct the Government in zero hour. Narasimhaiah Garu, please take your seat. You have made your point clear. Nothing more please. I have called Venkateswara Rao. దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- కొట్లాడే వారికి మీరు మైకులు ఇస్తారు. మాకు ఇవ్వరు.

మిస్టర్ స్పీకర్:- మొదటే చెప్పాను. మీ సభ్యులు రంగారెడ్డి గారు చెప్పారు. వారు చెప్పారు. ఈ విధంగా అయితే ఎలా? జీరో అవర్‌లో ఇప్పుడే సమాధానం చెప్పాలని ప్రతి ఒక్క సభ్యులు ఇలా చేస్తే ఎలా? రెగ్యులేషన్స్ ఉంటాయి. You can only make a mention. జీరో అవర్‌లో ప్రతి వారు ఇలా చేస్తే , then I will have to relook at zero hour.

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- ఈ ఆవేదన ప్రభుత్వ దృష్టికి వచ్చింది. సీరియస్‌గానే కన్సిడర్ చేస్తున్నాము. వారు జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. ఇక్కడ వివరంగా చెప్పలేను. తప్పకుండా 10 సంవత్సరాల వారి కష్టానికి ఫలితం ఇవ్వలేదని ప్రభుత్వం అర్థం చేసుకుంది. ఇన్‌క్రీజ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. కొద్ది సమయం తీసుకుంటుంది.

శ్రీ పి. వెంకటేశ్వర రావు():- అధ్యక్షా, వృద్ధ కళాకారుల పెన్షన్‌కు సంబంధించిన అంశం. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధ కళాకారులకు అర్హులైన వారికి వెంటనే పెన్షన్ ఇవ్వాలని, నెలకు రు.500 లు ఉన్న దానిని రు.1000 లకు పెంచాలని ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో చాలా సదస్సులు జరిపి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజా జీవితాల పైన గొప్పగా ప్రభావితం కలుగజేసే వివిధ కళలకు సంబంధించి ప్రభుత్వానికి ఒక సంస్కృతి విధానం ఉండాలని గవర్నమెంట్‌కు నవంబరు 1 న గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ విషయాలపైన విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ఇటీవల ప్రభుత్వం గతంలో ఇస్తున్న 2004 మంది కళాకారులకు ఆగిపోయిన బకాయిలతో సహా పెన్షన్ విడుదల చేశారు. కొత్తగా 600 మందికి ఇవ్వబోతున్నామని ప్రభుత్వం ప్రకటించింది. మా తరఫున ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో వృద్ధాప్య పెన్షన్‌కు సంబంధించి అర్హులైన కళాకారులు అర్థాకలితో జీవిస్తున్న వారు 5 వేలమందికి పైన ఉన్నారు. వీరికి వృద్ధాప్యపు పెన్షన్ ఇవ్వాలని, ఇప్పుడు నెలకు రు.500 లు ఇస్తున్న ది వారి మందులకు సరిపోవడం లేదు కాబట్టి నెలకు రు.500 ల నుంచి రు.1000 లకు పెంచాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. గత సెషన్‌లో ఈ హౌస్‌లో జీరో అవర్‌లో స్పెషల్ మెన్షన్ చేశాము. వాటికి సమాధానం ఇంతవరకు రాలేదు. ఈ హౌస్‌లో సభలో అడిగిన సమస్యల పైన సమాధానం ఇవ్వడంలో ప్రభుత్వ స్పందన లేదు. సమాధానాలు ఇచ్చే దానికి తప్పని సరిగా చర్యలు తీసుకోవాలి.

MR.SPEAKER: You have made your point. Already a direction has been given.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker Sir, this is regarding Nizamia Unani Tibbi College and Hospital. Sir, I would like to bring to your kind attention a serious problem which is being faced by the Nizamia Unani Tibbi College because of the faculty position. The M.D.Course in Unani came into existence in the year 1973. Due to deficiency of staff and faculty and also because of the posts which have been left unfilled from the last two years, the M.D. in Unani medicine is facing a problem and the seats which were earlier 26 have been reduced to 10. The faculty position for the Unani Course(M.D.) came into existence in the year 1973, in the year 1983 the Gynaecology and Obstetrics and in the year 1993 Pharmacology. There was sufficient staff and infrastructure available. But on 23-7-2003, an inspection was carried out and in the said inspection certain deficiencies were pointed out and also time was given to rectify the said deficiencies. But no action has been taken. With the result, the number of seats has been reduced to 10. After the reservation, it will be difficult for even a single muslim youth to study the same. I therefore request the Government to immediately postpone the M.D. Entrance Examination for the year 2004-2005. Order to conduct the M.D. Entrance Examination for the year 2003-2004 and declaring the action of the Registrar in reducing the seats as arbitrary and unjustified. Also order to fill up the posts as pointed out by CCIM. Order to start new Post Graduate Courses for which the Government of India has already given the financial support of Rs.8 lakhs. In this regard, I would like to bring to the notice of the Government a fact that four years back a G.O. was issued saying that Ayurvedic hospital will be shifted from the premises of the Unani hospital. Though four years period has elapsed, the said G.O. is not implemented till to date. I request the Government to take immediate action and see that the Ayurvedic hospital is shifted and the Superintendent is transferred immediately. Speaker Sir, because of the said Superintendent the hospital is facing so many day to day problems. The success of the Gynaeic Department is falling low. Medicines are not available. Patients have been asked to go out and get the medicine so that the doctors over there can get a good percentage. I request for the postponement of M.D. Unani Entrance Examination for the year 2004-2005. Order to conduct M.D.Unani Entrance Exam for the year 2003-2004.

SRI K.ROSAIAH: The Hon'ble Member has raised many issues. I will procure a copy from the department. This evening I will ask the Medical and Health Department to look into this and I will inform the Hon'ble Member also about the action taken.

శ్రీ కె. రాములు:- అధ్యక్షా, ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీచర్ల విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. 1993-94 సంవత్సరంలో స్పెషల్ టిటిసి అయిపోయిన టీచర్లకు ఇంతవరకు పోస్టింగ్ దొరకలేదు. మొత్తం రాష్ట్రంలో వారి పే రివిజన్ తీసుకున్నా, వారికి ఉన్న ఫెసిలిటీస్ తీసుకున్నా ఎన్నో సమస్యలు ఉన్నాయి. విద్యా వాలంటీర్ల సమస్యలు ఉన్నాయి. వారికి సరిగా న్యాయం జరగడం లేదు అనే ఉద్దేశ్యంతో ఇప్పుడు కూడా ప్రాధమిక పాఠశాలల్లో విద్యాబోధన సరిగా జరగడం లేదు. ముఖ్యంగా నా కాన్‌స్టిట్యుయెన్సీలో టీచర్లకు విపరీతమైన కొరత ఉంది. మంత్రి గారి వద్దకు ఎప్పుడు పోయినా సుప్రీం కోర్టులో ఇష్యూ పెండింగ్ ఉందని చెబుతారు. మీ ద్వారా సభ దృష్టికి, మంత్రి గారి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మన వద్ద కోర్టులు, మంచి జడ్జెస్ ఉన్నారు. ప్రపంచంలో కంటే మంచి కోర్టులు మన వద్ద ఉన్నాయి. మిస్ ఇండియా కాంటెస్ట్ జరిగితే అమితాబ్ బచ్చన్ రాత్రిపోయి కూర్చుని స్టే వెకేట్ చేయించుకుంటాడు. క్రికెట్ మ్యాచ్ గురించి స్టే వస్తే అది వెకేట్ అవుతుంది. టీచర్ల విషయంలో స్టే వెకేట్ కాదు. రెవిన్యూ విషయంలో కానీ, మున్సిపాలిటీ విషయాలలో స్టే వెకేట్ కాదు.

MR.SPEAKER: You have made your point.

ఉ.11.20

శ్రీ కొమిరెడ్డి రాములు ః ప్రజాయుత వ్యాజ్యాలు కోర్టు ముందు వుంటే , స్పెషల్ సెల్ వేసి వెకేట్ చేయించడానికి ప్రభుత్వం దృష్టి సారించాలి. మిస్ ఇండియా కాంటెస్ట్ వుంటే వెంటనే స్టే వెకేట్ చేయించుకుంటారు. గత సెషన్‌లో హైదరాబాద్‌లో సుప్రీంకోర్ట్ బెంచ్ ప్రత్యేకంగా కాన్‌స్టిట్యూట్ చేయించడానికి రిజొల్యూషన్ మూవ్ చేయలేకపోయాము. ఈ సెషన్‌లో అయినా తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: సమస్యను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. మిస్ ఇండియా కాంటెస్ట్ ఒక వ్యక్తికి సంబంధించింది. ఈ సమస్య నాలుగు లక్షలమంది టీచర్స్‌కు సంబంధించింది. అందువల్ల కొంత జాప్యం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ ముకుందరెడ్డి(పెద్దపల్లి): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం మేజర్ యిరిగేషన్ శాఖామంత్రిగారికి సంబంధించింది. కరీంనగర్ జిల్లాలో ఈ సంవత్సరం తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల్లో కమాండ్ ఏరియా మరియు నాన్‌కమాండ్ ఏరియా ప్రాంతంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొని, తీవ్రమైన మంచినీటి కొరత ఏర్పడింది. కరీంనగర్ జిల్లాలో వున్న 56 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ పరిస్థితుల్లో యస్ఆర్‌యస్‌పిలో 13 టియంసి నీరు వుంది. నెలరోజులుగా యన్‌టిపిసికి నీరు యిస్తున్నారు. ఇంకా 1 టియంసి నీరు యన్‌టిపిసికి పంపించవలసిన అవసరం వుంది. కరీంనగర్, వరంగల్ మంచినీటి అవసరాలు పోను మిగతా నీటిలో 5 టియంటి నీటిని కరీంనగర్ జిల్లాలో వున్న యస్ఆర్‌యస్‌పి కెనాల్స్ అన్నింటి క్రింద వున్న, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ గుర్తించిన చెరువులు, కుంటలలో నీటిని నింపి వాటర్ టేబుల్‌ను పెంచాలని శాసనసభ్యుల సమావేశంలో సూచించడం జరిగింది. ప్రజల, పశువుల మంచినీటి అవసరాలను తీర్చడం కోసం ఒక నిర్ణయం తీసుకోవాలసిందిగాను, శాసనసభ సమావేశాలు ముగిసేలోపల గౌరవ మంత్రిగారు ఈ విషయంలో ఒక తేదీని ప్రకటించాలని తమ ద్వారా అభ్యర్థిస్తున్నాను.

SRI PONNALA LAXMAIAH:The Government seized the matter. We will take a decision very soon.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 767 జీవో కారణంగా హైదరాబాదు నగరం , ఇతర మునిసిపాలిటీలలో వున్న పట్టణప్రాంతాలకు సంబంధించి కల్లు వ్యాపారం చేసుకోవడానికి 50 కిలోమీటర్ల పరిధి పెట్టడం వల్ల , ఒక్క హైదరాబాదు నగరంలోనే సుమారు లక్షమంది కల్లు గీత కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారు. ఇది మన ప్రభుత్వం యిచ్చింది కాదు, ప్రకృతి సంపదగా వచ్చిన వరం . ప్రభుత్వ పరంగా గీత కార్మికులకు చేసింది ఏమీ లేదు. వారి నుండి పన్ను వసూలు చేస్తున్నాము. హైదరాబాదు నగరంలో ఆదరాబాదరాగా కల్లు వ్యాపారాన్ని ఆపి అక్రమ సారాను త్రాగండని ప్రభుత్వం అంటుందా? లేక బీరు, బ్రాంది, విస్కీ త్రాగాలా కల్లు మినహా ? ఇది ఏరకంగా న్యాయం? ఐయంయఫ్‌యల్ వ్యాపారాన్ని పెంచి ప్రభుత్వానికి ఆదాయం రాబట్టడానికి ఈరోజు గీత కార్మికుల పొట్టలు కొట్టడం ఎంతవరకు న్యాయం? ప్రభుత్వం 767 జీవోను సవరించవలసిన అవసరం వుంది. ఇందులో రోశయ్యగారి కుట్ర వుంది. ఐయంయఫ్‌యల్ వ్యాపారాన్ని పెంచి ఆర్థికంగా లాభపడడం కోసం వారు గీత కార్మికుల పొట్టలు కొడుతున్నారు. ఏడుమంది గీత కార్మికులు హైదరాబాదులో ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో యిప్పటికైనా పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, కిషన్‌రెడ్డికి ఈ ఫీల్డ్‌లో ఇంత అనుభవం వుందని నాకు యిప్పుడే తెలుస్తోంది. దీన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది. We will take a decision.

శ్రీ షేక్ సుభాని(గుంటూరు-1): గుంటూరులోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల మన రాష్ట్రంలోనే చాలా పెద్దది. ఇందులో వృత్తి విద్యా కోర్సులలో వుండే వారి సంఖ్య 2000 వరకు వుంది. అక్కడ యంపిసి, బైపిసి, యంఇసి, సిఇసి, హెచ్‌యిసి గ్రూప్స్ తెలుగు మరియు యింగ్లీష్ మీడియంలో వున్నాయి. ఈ కళాశాల భవనంలోని మూడు గదులు బోర్డ్ ఆఫ్ ఇంటర్‌మీడియేట్ వారిచే తీసుకోబడి పరీక్ష పేపర్లలో నిండి వున్నాయి. తెలుగు మీడియం వారి కొరకు మూడు గదులు కేటాయించబడ్డాయి. ప్రస్థుతం రెండు పెద్ద తరగతులను పాకలలోను రెండు పెద్ద తరగతులను రేకుల గదులలోను నిర్వహించడం జరుగుతున్నది. అక్కడ మౌలిక సదుపాయాలు కూడా లేక చాలా యిబ్బంది ఏర్పడుతోంది. కూర్చోడానికి బల్లలు లేవు. అధ్యక్షా, ఈ ఫోటోను తమ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. ఈ కళాశాలలో పేద, మధ్య తరగతి వారు చదువుకుంటున్నారు. వారు మౌలిక సదుపాయాలు కూడా లేక చాలా యిబ్బందిపడుతున్నారు. దయచేసి మౌలిక సదుపాయాలు అందించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నరసాపూర్): అధ్యక్షా, ఇది ఉన్నత విద్యా శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . నర్సపూర్ నియోజకవర్గంలో 2001-02 సంవత్సరంలో ఉర్దూమీడియం జూనియర్ కాలేజ్ శాంక్షన్ కాబడింది. అక్కడి మైనారిటీస్ అందరూ తమ భాషలో తమ పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించడానికి చక్కటి అవకాశం లభించిందని సంతోషించడం జరిగింది. అప్పటినుండి యిప్పటి వరకు నాలుగు బ్యాచ్‌ల విద్యార్థులు ఇంటర్ మీడియేట్ కంప్లీట్ చేశారు. కానీ అక్కడ యింతవరకు లెక్చరర్స్ పోస్టులు శాంక్షన్ కాబడలేదు. అందువల్ల రోజురోజుకు కాలేజ్‌లో విద్యార్థుల స్ట్రెంగ్త్ తగ్గుతోంది. ముఖ్యంగా ఈ కాలేజ్ బాలికలకు చాలా ప్రయోజనకరంగా వుంది. అందువల్ల అక్కడున్న నాలుగు పోస్ట్‌లు శాంక్షన్ కాకపోయినా , పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేసుకొని డోనేషన్స్ వసూలు చేసి ముగ్గురు లెక్చరర్స్‌ను ప్రైవేట్‌గా అపాయింట్ చేసుకోవడం జరిగింది. మొదటి సంవత్సరం రు. 40 వేలు, రెండవ సంవత్సరం రు. 25 వేలు, 3వ సంవత్సరం రు. 30 వేలు, నాలుగవ సంవత్సరం రు. 15 వేలు

డొనేషన్స్ రూపంలో సేకరించి శాలరీస్ చెల్లించారు. వారు కలెక్ట్ చేసిన డొనేషన్స్ అయిపోవడం వల్ల గత ఆరు నెలలుగా లెక్చరర్స్‌కు శాలరీస్ రాకపోవడం వల్ల లెక్చరర్స్ కాలేజీకి రావడం లేదు. దీనివల్ల విద్యార్థినీ విద్యార్థులలో తమ చదువు ఎలా సాగుతుందో తెలియని అగమ్యగోచర పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఈ విషయాన్ని శాసనసభలో గతంలో కూడా ప్రస్తావించడం జరిగింది. అప్పటి విద్యా శాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. కానీ సమస్య ఆవిధంగానే వుంది. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకొని లెక్చరర్స్‌ను వెంటనే అపాయింట్ చేసి మైనారిటీస్‌ను ఎంకరేజ్ చేయవలసిందిగా , వారు తమ మాతృభాషలో విద్యను అభ్యసించడానికి సహకరించవలసిందిగా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

## అధికార తీర్మానము

## షెడ్యూల్డ్ కులాల కేటగరైజేషన్ గురించి

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ రిజొల్యూషన్, ముఖ్యమంత్రిగారిని మూవ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంతకుముందే షెడ్యూల్డ్ కులాల కేటగరైజేషన్ విషయంగా 1998 సంవత్సరంలోనే ఈ రాష్ట్ర అసెంబ్లీ రిజొల్యూషన్ పాస్ చేసి వున్నది. దీనికి సంబంధించి సుప్రీంకోర్టులో ఈ విధంగా క్యాటగిరైజ్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి, రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదు. ఒకవేళ చేయవలసి వుంటే పార్లమెంట్ చేయాలి అని సుప్రీంకోర్టు తీర్మానించింది.

ఉ.11.30

ఆ మేరకు ఇంతకు ముందు ఉన్న మన ఆలోచన విధానాన్ని మళ్లీ పార్లమెంట్ గమనంలోకి తీసుకొని, ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా కోరుతూ ఒక రిజల్యూషన్‌ను సభలో ప్రవేశపెడుతున్నాను. దానిని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. (కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు బల్లలను చరిచారు) తీర్మానం ఈ విధంగా ఉంది.

"This House had passed a resolution on 22nd April, 1998 for categorization of S.Cs as recommended by Justice Ramachandra Raju Commission. In view of the recent Supreme Court judgement the House resolves to recommend to Government of India to take up the matter in the Parliament."

Thank you.

SRI T. DEVENDER GOUD(Madchel): Let us see copy of the resolution.

MR. SPEAKER: That is the resolution which has been read out. Let us unanimously pass it.

SRI T. DEVENDER GOUD(Madechel): I raised it. మీరు కనీసం మాకు మైక్ ఇవ్వాలి కదా !

మిస్టర్ స్పీకర్ : ఎస్....దేవేందర్ గౌడ్‌గారూ....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇది చాలా ముఖ్యమైన అంశం .మా ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా సమాజంలోని అట్టడగు వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో categorisation చేయడం జరిగింది. దానిపైన తిరిగి ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మరో రిజల్యూషన్ మూవ్ చేశారు. అయితే ఆ కాపీలను మాకు ఇచ్చినట్లయితే ఏవైనా మార్పులు చేర్పులు చేయవలసి వస్తే చెప్పడానికి అవకాశం ఉండేది. యునానిమస్‌గా పాస్ చేయాలన్నదే మా ఉద్దేశ్యం కూడా. అయితే మేము ఇచ్చే సజేషన్ రికమండేషన్ నేచర్‌లో ఉంటుంది కాబట్టి let us see copy of the resolution. దానిపైన మేము అభిప్రాయాలు తెలియచేసుకోవడానికి వీలుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : సామాజిక న్యాయం అందించడానికి categorisation అవసరమే. అందులో రెండవ ఆలోచన లేదు. ఇదే హౌజ్‌లో గతంలో అందరూ కలిసి రెండుసార్లు ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేసుకున్నాము. అయితే ఈ రోజున సుప్రీంకోర్టు తన తీర్పులో ఏమి చెప్పిందంటే, categorisation చేయడానికి రాష్ట్ర శాసనసభకు అధికారం లేదని, అది కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉందని చెపుతూ కొట్టివేయడం జరిగింది. అయితే ఈరోజున ముఖ్యమంత్రిగారు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానిని మేము Welcome చేస్తున్నాము, బయట కూడా చెప్పాము. బిఎసిలో మీరు కూడా చెప్పారు తీర్మానాన్ని పెడతామని. అయితే కనీసం పెట్టే ముందు మీరు ఆ కాపీలను మాకు అందచేసినట్లయితే, ఏదైనా అందులో యాడ్ చేయవలసి ఉంటే, సజేషన్ ఇవ్వగల్గుతాము. ఆ అవకాశం ఉంటుంది.....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

అదే మాదిరిగా, దీనిని మేము యునానిమస్‌గా బలపరుస్తున్నాము. అయితే మీరు ముఖ్యమంత్రిగా ఇక్కడ తీర్మానం పాస్ చేయడం కాదు, ఇక్కడ అన్ని రాజకీయ పార్టీల వాళ్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉంది, సిపిఐ, సిపిఐ(ఎం), బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వారు ఉన్నారు. కేంద్రంలో కూడా మీ పార్టే ఉంది. కాబట్టి ఇక్కడ యునానిమస్‌గా పాస్‌చేయబడే ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టించి, అక్కడ యునానిమస్‌గా పాస్ చేయించే బాధ్యత కూడా మీ మీద ఉంది. ఆ విధంగా categorisation చేసి సామాజిక న్యాయం అందించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే గతంలో ఇదే మాదిరిగా పంచాయితీరాజ్ విషయంలో కూడా జరిగింది. పంచాయితీరాజ్‌లో అయిదంచెల స్ట్రక్చర్ బాగోలేదు అని అప్పుడు అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఈ ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేము కాడా దానిని ఏకగ్రీవంగా తీర్మానం పాస్, ఢిల్లీకి పంపాము. ఆరు నెలలు, సంవత్సరం అయింది, ఎలక్షన్స్ పోస్ట్‌పోన్ అవుతూ వచ్చాయి తప్ప, జరిగింది ఏమీ లేదు. మళ్లీ పాత పద్ధతిలోనే ఎన్నికలు జరిగాయి. కాబట్టి ఇప్పుడు ఈ తీర్మానం కూడా ఢిల్లీ వెళ్లితే, అక్కడ మాత్రం మాది ఆల్ ఇండియా పార్టీ కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ స్టాండ్ వేరు, ఢిల్లీ లో ఉండే కాంగ్రెస్ పార్టీ స్టాండ్ వేరు అనడం కరెక్టు కాదు. కేంద్రంలో యు.పి.ఏ. ప్రభుత్వం ఉంది. ఇక్కడ అన్ని పార్టీల వాళ్లు ఉన్నారు. బిజెపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐ(ఎం), ఎంఐఎం నుండి ఒక సభ్యుడు ఉన్నారు కాబట్టి, వారందరినీ తీసుకొని వెళ్లి, మమ్మల్ని కూడా రమ్మంటే, మేము మీతో ఢిల్లీకి వస్తాము, అందర్నీ కలుద్దాము, అన్ని పార్టీల వాళ్లను కలుద్దాము, అయితే పార్లమెంట్‌లో పాస్ కావడం కోసం ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు కూడా తీర్మానాన్ని సపోర్టు చేయడం మంచిది. ముఖ్యమంత్రి కొత్తగా చెప్పింది ఏమీ లేదు. ఇదివరలో ఏప్రిల్ 22వ తేదీ, 1998 న తీర్మానాన్ని పాస్ చేయడమయింది. అయితే ఈమధ్య సుప్రీంకోర్టు ఒక తీర్పును ఇచ్చింది. ఏమిటంటే వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర శాసనసభకు లేదని, పార్లమెంట్‌కు మాత్రమే ఉందని తీర్పు ఇవ్వడం జరిగింది. అయితే ఒక .....

MR. SPEAKER: They have also supported.

శ్రీ కె. రోశయ్య : సపోర్టు చేసి కూర్చొంటే చాలా డిగ్నిఫైడ్‌గా ఉండేది. అయితే ప్రతి అంశంలో ఎక్కడ వివాదానికి అవకాశం లేదో అక్కడ వివాదరహితంగా ఉండాలి. అయితే నేను వారి దగ్గర నుండి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాను. ఇదివరలో వారు తీర్మానం పాస్ చేసినపుడు ఢిల్లీలో ఎన్.డి.ఏ.గవర్నమెంట్ ఉంది. అందులో వారి బలం ఎంతో అందరికీ తెలిసిందే. ప్రధానమంత్రి అయినా ఈయన కూర్చోమంటే కూర్చోవాలి, నిలబడమంటే నిలబడవలసిందే. అంత బలం ఉన్న మీరు ఆ రోజుల్లో ఏమి చేశారు? మీరు అప్పటి ప్రధాన మంత్రికి ఎందుకు చెప్పలేదు. మీరు ఎందుకు చేయలేదు? అధ్యక్షా, దయచేసి ఈ తీర్మానం మీద ఇతరత్రా అభిప్రాయాలు లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. గతంలో వారు ఇక్కడ ఉండి, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూవ్ చేసిన విధంగా చేసుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : ఐ రిక్వెస్టు ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :ఆ రోజున లీగల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పింది ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం చేస్తే సరిపోతుంది అని చెప్పితే, పాస్ చేసుకోవడం అయింది. మీరు కూడా ఈ హౌజ్‌లో ఉన్నారు. రోశయ్యగారు లేరు. అయితే కొంత మంది హైకోర్టుకు వెళ్లారు. ఆ తరువాత హైకోర్టు జడ్జిమెంట్ మీద సుప్రీంకోర్టుకు వెళ్లడం, సుప్రీంకోర్టు ఈ మధ్యనే ఒక జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు, పార్లమెంట్ మాత్రమే ఈ వర్గీకరణ చేసే అధికారాన్ని కలిగి ఉందని, అసెంబ్లీకి లేదని చెప్పడం జరిగింది. ఎక్స్‌పర్ట్స్ ఇచ్చిన సలహా మేరకే, అవసరం లేదని చెప్పిన దానితో ఆనాడు మీరు చెప్పినట్లుగా ఎవరినీ అప్రోచ్ కాలేదు. అయితే ఇప్పుడు కేంద్రంలో మీ కాంగ్రెస్ పార్టీ నంబర్ ఎక్కువగా ఉంది, బిజెపి పార్టీ ఉంది, కమ్యూనిస్టులు ఉన్నారు, అందరం ఉన్నారు, మీరు కూడా బాధ్యత తీసుకోండి, ఢిల్లీలో మీ హై కమాండ్‌ను మీరు మెప్పించండి, ఒప్పించండి, తప్పకుండా ఇది పాస్ అయ్యేటట్లు మీరు కూడా బాధ్యత తీసుకోండి, ఆ విధంగా ప్రయత్నం చేయమని నేను మిమ్మల్ని కోరుతున్నాను. అంతేతప్ప ఊరికే పేపర్ తీర్మానం పంపించి, మీ బాధ్యత అయిపోతుందనుకోవడం కరెక్టు కాదు. ఆ విధంగా చేయవద్దని కోరుతున్నాను. మరొక్కసారి డిమాండ్ చేసేదేమిటంటే, మీరు ప్రయత్నం చేయాలి, చేస్తారని భావిస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా దళితులలో చాలా తీవ్రమైన ఆందోళన ఉంది. అంతేకాకుండా దళితుల్లో వైషమ్యాలు రోజు రోజుకి పెరిగే పరిస్థితి వచ్చింది. కాబట్టి సుప్రీంకోర్టు ఇచ్చిన డైరక్షన్‌ను ఆధారంగా చేసుకుని, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ రిజల్యూషన్‌ను సిపిఐ(ఎం)పార్టీ సంపూర్ణంగా బలపరుస్తున్నది. గతంలో కూడా ఈ విషయంలో చెప్పాము. అప్పుడు, ఎప్పుడూ ఒకే స్టాండ్ మీద ఉన్నాము తప్ప, మేము రాజకీయాల కోసమో, మరో దాని కోసమో లేము. అయితే ఇక్కడ స్పష్టంగా అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, అనేక రకాలుగా ఇంటర్‌ప్రిటేషన్స్ ఇచ్చి రాజకీయం చేసే కార్యక్రమం కాకుండా, సుప్రీంకోర్టు క్లియర్‌కట్‌గా చెప్పింది, ఇది అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అంశం, దళితులకు సంబంధించిన అంశం, కాబట్టి పార్లమెంట్ ద్వారా మాత్రమే కావాలి, రాష్ట్రాలకు అధికారం లేదని. ఈ అంశం గురించి గతంలో కూడా ఈ రకమైన వాదన వచ్చింది. కాబట్టి ఆ రోజునే పార్లమెంట్ ద్వారా చేసి ఉండి ఉంటే, ఇంకా పక్కాగా ఉండేది అనే ఆలోచన కూడా వచ్చింది. సరే ఏమైనా మనకు ఉన్న బాధ్యత ఈ తీర్మానాన్ని పాస్ చేసి, పార్లమెంట్‌కు పంపిస్తే దళితుల్లో ఉన్న ఆందోళనను తగ్గించవచ్చు, దానికి సంబంధించిన బాధ్యతను మీరు నిర్వర్తించాలి. అలా అటు వైపు చూడాలి తప్ప, ప్రతి దానిని రాజకీయం చేసే కార్యక్రమం చేయవద్దని చెప్పదలచుకున్నాను. ఈనాడు దళితుల మీద అనేక దాడులు జరుగుతున్నాయి వాటిని అరికట్టడంలో చిత్తశుద్ధి ఉంటే మనం ఖచ్చితంగా దళితులకు మద్దతు ఇచ్చిన వాళ్లమవుతాము.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎస్.సి.ల వర్గీకరణకు సంబంధించి తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎస్.సి.ల్లో తీవ్రమైన ఆవేదన ఏర్పడింది. అయ్యో, మాకు ఇప్పటి వరకు కేటాయించిన ఎ,

బి,సి, డి వర్గీకరణ పోయింది కదా, మాకు ఉద్యోగాల్లో, విద్యలో కూడా కనీసం అవకాశం లేకుండా పోయింది కదా అని ఆవేదన చెందుతున్నారు. పార్లమెంట్ మాత్రమే తీర్మానం చేయాలని సుప్రీంకోర్టు డైరక్షన్ ఇచ్చింది.

ఉ.11.40

గతంలో ఏదైతే 'లా' కి సంబంధించిన, చట్టానికి సంబంధించిన నిపుణులు ఎందుకు చెప్పలేదో అర్థం కావడం లేదు. ఏది ఏమైనప్పటికీ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. అప్పుడు పార్లమెంటులో తీర్మానం చేయడం ద్వారా ఎ,బి,సి,డి కేటగరైజేషన్ చట్టబద్ధత ఏర్పడుతుందని తీర్పు వచ్చింది కాబట్టి ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సి.పి.ఐ. తరఫున పూర్తిగా బలపరుస్తున్నాను. పార్లమెంటులో కూడా మా పార్టీ వైపు నుంచి ఈ కేటగరైజేషనును సమర్థించడానికి మా వైపు హై కమాండును కోరతామని ఈ సభలో తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, a resolution was passed before also. Now, also resolution has been moved by the Hon'ble Chief Minister regarding categorization of S.Cs. We welcome and support the resolution. One thing which needs to be attended is that resolution was passed before also. The Supreme Court judgement is given recently. Now, the need of the hour is that all the political parties should unite together and pressurize and tell our own Members of Parliament to pursue this issue in Parliament. We should meet all the political parties and leaders in New Delhi. It is not just passing the resolution but we have to make sure that the resolution succeeds unlike last time. Let us resolve together and see that the categorization of S.Cs succeeds at least now.

శ్రీ ఎ. గోవింద నాయక్ : స్పీకర్ సార్, గిరిజనుల తెగలలో కూడా 33 తెగలున్నాయి. అందులో పి.టి.జి.లు, చెంచులు, కొలాములు చాలా తెగలు వెనుకబడి ఉన్నాయి. ఎస్‌సి లలో కూడా కొన్ని తెగలకు అపారమైన అన్యాయం జరుగుతోంది. వీళ్లకు కూడా న్యాయం జరగాల్సిన అవసరం ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా టి.ఆర్.ఎస్. తరఫు నుంచి పూర్తి మద్దతు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, చాలా సంతోషం. నేను ఈ రోజు ఒక అనధికార తీర్మానాన్ని మీ అనుమతితో మూవ్ చేశాను. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అనుసూచిత వర్ణాల రిజర్వేషన్లలో వర్గీకరణకై శాసనాన్ని రూపొందించేందుకు భారత ప్రభుత్వాన్ని కోరాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అనధికార తీర్మానం మూవ్ చేశాను. చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారు తీర్మానం ప్రవేశ పెట్టారు. బీజేపీ నుంచి ముందే మేము కమిట్ అయి ఉన్నాము. 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి మేము తీసుకున్న చర్య ఢిల్లీలో పార్లమెంటులో బీజేపీతో సహా అన్ని పార్టీలూ కూడా చట్టం చేయడం కోసం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినట్లు అందరూ సహకరించాలని ఆ ఉద్దేశ్యంలో అవసరమైతే ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఒక అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లడానికి ఆలోచన చేయాలి. దానితో బాటు ఇంతకు ముందు నుంచే రిక్రూట్‌మెంట్లు అవుతున్నాయి రాష్ట్రంలో. ఇప్పటికే దళితులకు సంబంధించి పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంట్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. అవసరమైతే ఆ రిక్రూట్‌మెంటును ఆపమని డిమాండు వస్తోంది. ఆ విషయం కూడా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రాములు : అధ్యక్షా, దళితులకు ఎక్కడ లేని అన్యాయం జరుగుతున్నదన్న విషయం అందరూ గుర్తించాలి. ఈ తరుణంలో ముఖ్యమంత్రి గారు ఈ బిల్లును తెచ్చేరు. ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అందుకు వారిని అభినందిస్తున్నాను.

MR. SPEAKER: Let us accept unanimously.

## ప్రతిపక్షం నుండి అధికార తీర్మాననానికి సవరణ ప్రతిపాదన

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన రిజల్యూషనుకు తెలుగుదేశం పార్టీ చిన్న ఎమెండ్‌మెంటు సజెస్టు చేస్తున్నది. దీనిని యాక్సెప్ట్ చేయాలని కోరుతున్నాను.

> "This House had passed resolution on 22nd April, 1998 for the categorization of S.Cs, as recommended by Justice Ramachandra Raju Commission. In view of the recent Supreme Court Judgement the House resolves to recommend to Government of India to bring in necessary amendments to the Constitution of India before the Parliament."

As per the Supreme Court judgement unless the Constitution is amended this will not come into effect. అందుచేత గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని కానిస్టిట్యూషన్ ఎమెండ్ చేయమని, వాళ్లు తయారు చేసి పార్లమెంటుకు పెడితే బాగుంటుంది. ఆ విధంగా రిజల్యూషను పాస్ చేస్తే తప్పకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ముఖ్యమంత్రి గారు చెబితే జరగడానికి అవకాశం ఉంటుంది. అంతే కాని ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానం వేగ్‌గా ఉంది.

SRI GADE VENKATA REDDY: Sir one submission. తమకు గుర్తుండే ఉంటుంది. లాస్ట్ టైం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు మనం శాసన సభ్యులుగా ఉన్నాం. ఆ తీర్మానం మీద నేనే మాట్లాడాను శాసన సభలో. ఆ రోజే పాయింట్ అవుట్ చేశాను. ఎన్.టి. రామారావు గారు బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి 44 శాతం రిజర్వేషన్సు పెట్టారు. అది హైకోర్టు కొట్టివేసింది. ఇప్పుడు రిజర్వేషన్సులో కేటగరైజేషను చేయాలని పెడుతున్నారు, సుప్రీం కోర్టుకు పోతే కోర్టులో చట్ట ప్రకారం చేయడానికి ఎమెండు చేయాల్సిన అవసరం ఉంటుంది, కానిస్టిట్యూషన్ ఎమెండ్ చేసి, దాని ప్రకారం చేస్తే బాగుంటుందని, ఉభయ పక్షాలను సంప్రదించి చేస్తే బాగుంటుందని ఆనాడు చెప్పడం జరిగింది. కాని ఆ నాటి ప్రభుత్వానికి తెలిసి కూడా చేసింది. కానిస్టిట్యూషన్ ఎమెండ్‌మెంటు కావాలని ఇపుడు రామకృష్ణుడు గారు చెబుతున్నారు. ఆర్టికల్ 14 ప్రకారం న్యాయం చేయాలన్న దానిలో ఎవరికీ వేరే అభిప్రాయం లేదు. ఆనాడు చేయకుండా ఈనాడు సిపిఎం ఉంది, కాంగ్రెసు ఉంది అని చెప్పడం ధర్మం కాదు. దీనిని పార్లమెంటుకి వదలిపెడదాం. పార్లమెంటు చేయాల్సిన కార్యక్రమం. లెజిస్లేషను తీసుకురావాలి. దీనికి ఎమెండుమెంటు చేయాల్సిన అవసరం లేదు. యునానిమస్‌గా ఈ తీర్మానాన్ని పాస్ చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

(Interruptions)

MR. SPEAKER: You have made out your point clearly. Now, it is before the House. That is what the Member had expressed.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : వెంకటరెడ్డి గారు ఏదైతే చెబుతున్నారో ఆ విషయం హౌసులో డిస్కస్ చేశాము. అంతకు ముందే పంజాబులో రిజర్వేషన్సులో కేటగరైజేషను ఉంది. అది స్టడీ చేశాము. పంజాబులో ఇప్పటికీ అమలులో ఉంది. వాళ్లు చేశాక మనం పాస్ చేశాం. హైకోర్టు అప్‌హెల్డ్ చేశారు. ఆ విధంగా చేశాక సుప్రీం కోర్టుకు పోయాం తప్ప ఆలోచించకుండా చేయలేదు. అడ్వకేట్సు కూడా ఆ రోజు చాలా స్పష్టంగా అడ్వయిజ్ చేశారు. హైకోర్టులో అప్‌హెల్డ్ అయింది. పంజాబులో ఎన్‌ఫోర్సుమెంటులో ఉంది. ఈ జడ్జిమెంటుతో ఆంధ్రప్రదేశ్‌లోనూ, పంజాబులోనూ రెండు చోట్లా ప్రాబ్లెమ్సు వచ్చాయి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా ..

MR. SPEAKER: You have already made your point clear.

శ్రీ గాదె వెంకట రెడ్డి : చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. అప్పటి నా స్పీచెస్ కిరణకుమార్ రెడ్డి గారు చదివేరు. నేను ఆనాడు క్లియర్‌గా చెప్పాను. అయ్యా, ఎన్.టి. రామారావు గారు ఉండగా బ్యాక్‌వర్డు క్లాసెస్‌కి 44 శాతం ఇవ్వాలని తీర్మానం చేస్తే కోర్టు కొట్టివేశారు. అప్పుడు కామ్‌గా ఉన్నారు. రెండవ విషయంలో, అయ్యా, దీనిని తీసుకువస్తున్నారు, సంతోషం, దీనికి యునానిమస్‌గా సపోర్టు చేస్తాము. కాని కానిస్టిట్యూషన్ ఎమెండుమెంటు తీసుకురాకుండా చేయవద్దని, దీని విషయంలో తగిన స్టెప్పు తీసుకోమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని కన్‌సల్ట్ చేయమని చెప్పడం జరిగింది. They did not take steps then. ఇప్పుడు కూడా చెబుతున్నాం. పార్లమెంటుకి పంపిస్తున్నాం. ఆ పద్ధతిలో చెప్పాము గాని, ఆ రోజు తెలిసి కూడా they have not taken proper steps to get the categorization of S.Cs done then.

SRI Y. RAMAKRISHNUDU: నేను మా పార్టీ తరపున ఒక ఎమెండుమెంటు మూవ్ చేశాను. It is not Venkata Reddy garu who has to answer me. It is the Government who has to say whether my amendment is accepted or not.

MR. SPEAKER: That is why, I am putting the amendment before the House.

SRI Y. RAMAKRISHNUDU: Let it be put to vote.

ఉ 11 . 50

శ్రీ పి జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇటువంటి రిజల్యూషన్ పాస్ చేసినపుడు నేను సిఎల్‌పి లీడరుగా ఉన్నాను . అందుకే మీ దృష్టికి తెస్తున్నాను . ఈ ఇష్యూ మీద వారు ఎంత ఇంటరెస్ట్‌గా వున్నారో మేము అంతకంటే ఎక్కువ ఇంటరెస్ట్‌తో ఈ వర్గీకరణ కావాలని ఉన్నాము . అప్పుడు రామకృష్ణుడుగారు స్పీకరుగా ఉన్నపుడు బిఏసిలో మమ్ములను పిలిపించితే నేను, గాదె వెంకట రెడ్డిగారు వెళ్లాము . దీనివలన కానిస్టిట్యూషనల్ సమస్య వస్తుందికాబట్టి పార్లమెంట్‌లో ఎమెండ్‌మెంట్ చేయాలని చెప్పాము . మీ దృష్టికి ముఖ్యంగా తెచ్చేది మాల మహానాడు సుప్రీంకోర్టుకు వెళ్లారు . ఇక్కడ హైకోర్టులో కేసు జరిగిన తరువాత సుప్రీంకోర్టుకు వెళ్లారు . అప్పుడు ఆలోచించలేదు . పార్లమెంటులో బిల్ రావాలని ఎప్పుడూ ఆలోచించలేదు . దానిపై వారు దృష్టి కేంద్రీకరించలేదు . టిడిపి ఆ రోజులలో ఒక వర్గాన్ని రెచ్చగొట్టి అసెంబ్లీలో రిజల్యూషన్ పాస్‌చేసి పార్లమెంటులో రాకుండా రాజకీయ లబ్ధికోసం చేయడం జరిగింది . ఇప్పుడు ముఖ్యమంత్రిగారు రిజల్యూషన్ పెట్టారు దానికి సపోర్ట్ చేస్తున్నాము . పార్లమెంటులో వచ్చే విధంగా చేస్తామని అన్నారు . వారు చేసినట్లుగా డ్రామా చేయలేదు . దీనిపై .......

మిస్టర్ స్పీకర్ : మీ పాయింట్ చాలా క్లియర్‌గానే ఉంది జనార్ధన రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ రిజల్యూషన్ చాలా క్లియర్‌గానే ఉంది . రామకృష్ణుడుగారు చెప్పినట్లు ఎమెండ్‌మెంట్‌లో.... it sounds as if we were directing the Parliament. మనకు పార్లమెంట్‌ను డైరెక్ట్ చేసే అధికారం లేదు . అందుకని...we are requesting the Government of India to take up the matter in Parliament. ఈ విధమైన డిస్పారిటీ సరిచేయడానికి తగువిధంగా చర్య తీసుకోవాలని రికమండ్ చేస్తున్నాము . In view

of the recent Supreme Court Judgement, the House unanimously resolves the Government of India to take up the matter in Parliament.... అనే మీనింగ్ తప్పకుండా వస్తుంది . So, We do not need an amendment for that. Therefore, the House can pass this resolution as it is.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు . ఏ దైతే ఈ ఎమెండ్‌మెంట్ ప్రపోజ్ చేశామో దానికి మీనింగ్ వస్తుంది . మీనింగ్ రావడం ఒకటయితే ఎమెండ్‌మెంట్ కరక్ట్ చేయడం ఇంకొకటి . A recommendation can not be a direction. వారు చెప్పిన దాంట్లో డైరెక్షన్ అని ఉంది . But it is only a recommendation. Whether it is accepted or not by the Parliament is a different issue. హౌస్ రికమండ్ చేసేప్పుడు వేక్‌గా లేకుండా క్లియర్‌గా చేస్తే బాగుంటుంది . మీనింగ్‌వచ్చేప్పుడు ఆ రకంగానే డైరెక్ట్ చేస్తే బాగుంటుందని మా రిక్వెస్ట్ .

MR. SPEAKER : I will put your amendment ot voting.

Now, the question is :

" for the words to take up the matter in Parliament"

Substitute

" to bring in necessary amendment to the Constitution of India "

**(Pause)**

The Motion was negatived and the amendment was lost.

శ్రీ యనమల రామకృష్ణుడు : Sir, the amendment proposed by us is a specific one. It is only in the form of recommendation but not direction. గవర్నమెంట్ ఎమెండ్‌మెంట్ చేసేదానికి ముందుకు రాకుండా వున్నందున మేము division vote ప్రెస్ చేస్తున్నాము . రాజ్యాంగాన్ని ఎమెండ్ చేయకుండా ఎవరు చేసేది లేదు . ఎమెండ్‌మెంట్ చేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కోరుతున్నాము . మేము డివిజన్‌కు ప్రెస్ చేస్తున్నాము .

MR. SPEAKER : Kindly let us not get emotional.

శ్రీ డి శ్రీనివాస్ : అధ్యక్షా, I would like to clarify certain things. జరిగిన చర్చ అర్థం చేసుకోకుండా, ఇంతకుముందు రెండుసార్లు రిజల్యూషన్ పాస్ అయింది. 94 నుండి 99 మధ్య ఒకసారి, 99 నుండి 2000 మధ్యకాలంలో చేశారు . దానికి రిఫరెన్స్ లేదు . రెండవది చాలామంది మేధావులు అక్కడ, ఇక్కడ కూడా వున్నారు . ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన రిజల్యూషన్ బ్రహ్మాండంగా ఉంది . స్ట్రైట్‌గా వుంది . ఇందులో పూర్వపరాలు అవసరం లేదు . Things are accepted and understood by one and all. పూరికే పాస్ చేయడం లేదు . సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను పరిగణనలోకి తీసుకుని చేస్తున్నారు కాబట్టి దీనికి రిఫరెన్స్ అవసరం లేదు . The resolution is very straight. We can pass the resolution. It is a very simple one.

శ్రీ యనమల రామకృష్ణుడు ః శ్రీనివాస్‌గారు ముఖ్యమంత్రిగారు సింపుల్, ఇంప్లైడ్ వుంది . అండర్‌స్టుడ్ అంటారు, మరొకవైపు ఎమెండ్‌మెంట్ అవసరం లేదని అంటారు . రెండు రకాల మాటలు మాట్లాడుతున్నారు . సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇంప్లిమెంట్ కావాలని అనుకుంటే ఆ ప్రకారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేశాము . క్యాటగరైజేషన్ చేశాము . రిజల్యూషన్ పాస్ చేశాము, ఇంప్లిమెంట్ చేశాము . ఇప్పుడు స్పెసిఫిక్‌గా రికమండేషన్ పార్లమెంటులో బిల్ తేవడానికి చేయడంలో తప్పు ఏమిటి ? దీనిని మేము పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాము . చేస్తున్న రికమండేషన్ వేక్‌గా ఉండకూడదా అని మా ఉద్దేశ్యం . Assembly got a clear understanding about this. All parties got a clear understanding about this issue. So, let us have this amendment.

MR. SPEAKER : Now, I will take up the Government Resolution.

SRI Y RAMAKRISHNUDU : Sir, we are pressing for division vote.

MR. SPEAKER : Your amendment was lost.

SRI Y RAMAKRISHNUDU : It has only lost through voice vote, but not division voting.

MR. SPEAKER : We are unanimous in this House on this point. Then why there should there be a division.

SRI Y RAMAKRISHNUDU : I am asking for division vote with regard to amendment but not with regard to resolution.

MR. SPEAKER : Then you are specific about division vote.

SRI Y RAMAKRISHNUDU : Yes Sir.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడుగారు చిన్న ఎమెండ్‌మెంట్ లాగా కానిస్టిట్యూషనల్ ఎమెండ్ మెంట్ చేయాలని ఒక పదం తగిలించారు . That is the business of the Parliament. పార్లమెంట్‌లో ఇది చేయాలని చెప్పడం కోసం రామకృష్ణుడు గారు పాపం వాళ్లవైపు నుండి కొంత ఇబ్బందికి గురౌతున్నారు . ఎంతో ఆందోళన చేస్తే ఈ రిజల్యూషన్ పాస్ కావలసి ఉంటే, దానంతట అదే పాస్ అవుతుందనే బాధ వుందేమో మరి . మనమంతా ఏకాభిప్రాయంతో వున్నాము . అటువంటప్పుడు ఒక్క పదం కోసం వోటింగ్ అంటే, మీరేదో దానికోసం చేసినవారు, ఎవరో కాదన్నట్లు, గవర్నమెంటే ముందుకు వచ్చి పెడుతున్నపుడు దానికి ఇంకా ఎందుకు ?

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి ః అధ్యక్షా, ఈ వర్గీకరణ మీద డివిజన్ అనేది వాస్తవంగా రాంగ్ సిగ్నల్స్ పోతాయి . ఇది మంచిది కాదు . మనం పార్లమెంటుకు తీర్మానం చేసి పరవుతున్నపుడు, టిడిపి వారు పెట్టిన ఎమెండ్‌మెంట్ పార్లమెంట్ ఆమోదించాలి . అది వారి బాధ్యత . ఇక్కడ పంతాలు, పట్టింపులకు పోకుండా ఏకగ్రీవంగా రిజల్యూషన్ చేస్తే బాగుంటుందని నా వైపు నుండి కోరుతున్నాను .
మ.12.00

శ్రీ వై.రామకృష్ణుడు : Sir, we are asking division with regard to amendment but not on the spirit of resolution. అమెండ్‌మెంట్ వద్దా, కావాలా అనేది పాయింట్. అమెండ్‌మెంట్ మీద మేము డివిజన్ కోరుతున్నాము. నోముల నర్సింహయ్య గారు ఈ అమెండ్‌మెంట్ గురించి మాట్లాడారు. వారు బహుశ సి.ఎల్.పి.లో డిస్కస్ చేస్తారో ఎక్కడ చేస్తారో మాకైతే తెలియదు కాని, ఆ ప్రాబ్లమ్ వారికి వుంటుది. వారికి ప్రాబ్లమ్ వుంటుంది కాబట్టి వారు ఆ రకంగా మాట్లాడుతున్నారు. స్పెసిఫిక్‌గా రాజ్యాంగానికి అమెండ్‌మెంట్ కావాలనుకున్నపుడు ...we have got every right to clarify things. మరి మనం చేసిన రిజల్యూషన్‌లో క్లారిటీ లేనపుడు ఎట్లా చేస్తారు? Without such clarification we can not make a recommendation and that is our opinion.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం భావించింది ఏమిటంటే, ఇది అందరికీ ఆమోదయోగ్యమైన రిజల్యూషన్, ఇంతకు ముందే పాస్ చేయబడింది, ఇప్పుడు కూడా ప్రవేశపెట్టి దీనిని పాస్ చేయమని అందరినీ రిక్వస్ట్ చేస్తున్నాము కాబట్టి అందరూ ఒ.కె. అంటారు, 5 నిమిషాలలో అయిపోతుందని అనుకున్నాము. ' అవును, మాకు అంగీకారమే, మేము ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నాము ' అని, ' కాని ' అని మళ్లీ ఒక మెలిక, దానికి ఓటింగ్. ' అవును ' అంటూనే మరల ఓటింగ్. సభలో అందరూ కాకపోయినా, కొందరైనా రామకృష్ణుడు గారి లాగ చదువుకుని, వారిలాగ అనుభం కలిగిన వారు, వారిలాగ ఆలోచన కలిగిన వారు వున్నారు. అయితే రామకృష్ణుడు గారు నాకు ఒక్కడికే " లా " తెలుసు, మిగతా వారికి తెలియదు, పార్లమెంట్‌లో వున్న వారికి కూడా తెలియకపోతే ఏమి చేస్తారు, మనం వారికి కూడా గైడెన్స్ ఇవ్వాలని అంటున్నారు.

దయచేసి మనం అంత దూరం ఆలోచించనక్కర లేదు, మనమంతా ఏకగ్రీవంగా పాస్ చేస్తే, ' తెలుగుదేశం పార్టీ కూడా సహకరించింది, రిజల్యూషన్ ఏకగ్రీవంగా ఆమోదించబడింది ' అని రేపు పత్రికలల్లో వస్తుంది, మీకు మంచి పేరు కూడా వస్తుంది కదా.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారు చాలా మాట్లాడారు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది కాబట్టే క్యాటగరైజేషన్ మేము చేసాము. We have got clarity on that. వారికి క్లారిటీ లేదు కాబట్టే ఈ విధంగా మాట్లాడుతున్నారు. రిజల్యూషన్ వరకూ మాకు అభ్యంతరం లేదు. కాని మేము అమెండ్‌మెంట్ అడుగుతున్నాము, దానికి డివిజన్ అడుగుతున్నాము. వారికి క్లారిటీ లేదు, వారికి చిత్తశుద్ధి లేదు, వారికే 'వేగ్'గా వుంది. .....

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

## అధికార తీర్మానము

**(ఆమోదించబడినది)**

MR. SPEAKER : So, Ramakrishnudu garu, you are asking for a division vote.

MR. Y. RAMAKRISHNUDU : Yes Sir. That is our stand. We have got a right to ask for that.

MR. SPEAKER : Then the House is going to have division vote. Now, I am giving the division bell.

**(The division bell was then put to use. The doors of the Assembly Chambers were closed to enable the Division Vote to take place)**

MR. SPEAKER : Now, the question is :

For the words

" to take up the matter in Parliament "

substitute

" to bring in necessary amendment to the Constitution of India "

The House then divided thus :

**Ayes : 38**
**Noes : 140**
**Neutrals : Nil**

The motion was lost and the amendment was negatived.

MR. SPEAKER : Now, I will take up the Government Resolution.

Now, the question is :

"That this House has passed a resolution on 22nd of April 1998 for categorization of Scheduled Castes as recommended by Justice Ramachandra Raju Commission. In view of the recent Supreme Court's Judgement, the House resolves to recommend to the Government of India to take up the matter in Parliament."

(Pause)

The motion was adopted and the resolution was passed.

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కర్రా సుబ్బా రెడ్డి గారి మృతి పట్ల

MR. SPEAKER : Now, I am taking up Condolence Motion.

This Houses places on record its deep sense of sorrow at the demise of Sri Karra Subba Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Karra Subba Reddy represented Koilkuntla Assembly Constituency of Kurnool District during 1985-89, 1989-94 and 1994-99. He was a practicing lawyer for 35 years. He was Samithi President, Koilkuntla.

He used to participate actively in the Assembly and Committee debates. He was a gentleman and he was above faction politics in the faction ridden Koilkuntla area. He worked hard for the development of his Constituency. He was a diabetic and was ailing quite for some time and breathed his lost on 8th December 2004. He was 68 years.

We shall observe minutes silence as a mark of respect to the departed soul.

**( The House then observed two minutes silence as a mark of respect to the departed soul)**

MR. SPEAKER : Now, I will request the concerned Minister to move the Government Bills.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2004, భారత స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI D PRASADA RAO : Sir, with your permission, I beg to move :

" that leave be granted to Introduce the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 2004."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" that leave be granted to Introduce the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 2004."

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

SRI M SATYANARAYANA RAO : Sir, with your permission, I beg to move :

**2. 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థల మరియు దేవాదాయ (సవరణ) బిల్లు**

**(ప్రతిపాదించబడినది)**

" that leave be granted to Introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2004."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" that leave be granted to Introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2004."

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER : Now, Tea-Break for 10 minutes.

**( The House then adjourned for Tea-Break at 12-13 PM for ten minutes. )**

**(After Tea Break, the House re-assembled at 12.28 p.m.**
**with Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER: Discussion on 304s has been postponed. Now we are taking up short discussion with regard to Irrigation Projects. Now, I will ask Dr.D.L. Ravindra Reddy to continue his speech.

మ.12.30

## లఘుచర్చ

## రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తిచేయుట, వాటికి సంబంధించిన టెండర్ల గురించి

MR. SPEAKER: Now, I will take up short discussion.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు): స్పీకర్ సార్, ఎన్నికల ముందు మా నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలో ఉన్న వర్షాభావ పరిస్థితులను, కరువు పరిస్థితులను చూసి ఈ రాష్ట్రంలో పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను అన్నింటినీ కడతామని మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది . వారు అధికారం లోకి వచ్చిన తర్వాత మొట్టమొదటగా 26 ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో రూ. 46 వేల కోట్లతో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఆ మాట చెప్పినప్పటి నుంచి చంద్రబాబు నాయుడి గారి మానసిక పరిస్థితి బాగా లేదనిపిస్తున్నది. ఎందుకంటే ....

( తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి తమ అభ్యంతరం వ్యక్తం చేశారు.)

( అంతరాయం )

నేను ఉదాహరణ చెబుతున్నాను. ఒకసారి ఏమంటారంటే మీ వద్ద ఫండ్సు లేవు, ఫండ్సు ఎక్కడ నుంచి తెస్తారు అంటారు. మరొక సారి ఇన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఎక్కడ నుంచి తెస్తారు అంటారు. మరోసారి రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు లేవు, లేనప్పుడు ప్రాజెక్టులు ఎలా కడతారని అంటారు. ఒకసారి ఎస్టిమేట్స్ మీ వద్ద తయారు కాలేదు, ఈ ప్రాజెక్టులు ఎలా తయారు చేస్తారని అంటారు. ఇంకోసారి ఇ.పి.సి ..

( అంతరాయం )

మిష్టర్ స్పీకర్ : నేను టైం రెగ్యులేట్ చేస్తున్నాను. వారి స్పీచ్ అయిన తర్వాత మిగతా సభ్యులను ఎలవ్ చేస్తాను. We will finish the discussion today.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ రోజు శుక్రవారం అనధికార తీర్మానాల రోజు మరి మాకు అవకాశం ఇవ్వండి.

మిష్టర్ స్పీకర్ : సభ్యులు కనపడలేదు కాబట్టి నేను మొదలు పెట్టడం జరిగింది. When the House reassembled, the concerned Members were not there. I would come to it.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : సార్, వారి మానసిక పరిస్థితి బాగా లేదని ఎందుకంటున్నానంటే , వారు ఒకసారి ఫండ్సు లేవు అంటున్నారు. మరొకసారి ఏస్టిమేట్స్ లేవు అంటున్నారు. తర్వాత ఇ.పి.సి. సిస్టమ్ అంటూ ఒకటంటారు . ఇ.పి.సి. సిస్టమ్ దీనిలో లేదని మీరు టేకప్ చేయకూడదని అంటారు. ఇవన్నీ చూసే నేను చెబుతున్నాను. మీరు దయచేసి ఒకసారి రికార్డులు పరిశీలిస్తే – ఒకసారి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1500 కోట్లు నష్టం అంటారు, ఒకసారి, రూ. 10 వేల కోట్లు అంటున్నారు, మరోసారి రూ. 12 వేల కోట్లు నష్టం అంటున్నారు.

అధ్యక్షా, వారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు నీటిపారుదల శాఖ అధికారులతో రెండు సంవత్సరాల క్రితం ఒక సమావేశం నిర్వహించి అందులో.......

శ్రీ పి. కేశవ్ : టెండర్స్ గురించి చెప్పండి.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అందులోకే వస్తున్నాను. ఆ సమావేశంలో ప్రస్తుతం ఉన్న ఐటెం వైజ్ టెండర్స్ సిస్టం బాగాలేదు, దీని వల్ల టెండర్స్‌లో కాంట్రాక్టర్స్ దోచుకుపోతున్నారనీ, ఇందులో మైనస్ శాతం వేసి దానిని ఎక్సెస్ చేసి కాంట్రాక్టర్సు అన్యాయం చేస్తున్నారని, వారే ఎవరినైతే విమర్శించారో ఆ సీతాపతి రావుని వారి సలహాలతోనే ఇ.పి.సి. (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కాంట్రాక్ట్) ప్రవేశ పెట్టారు. ఆ సిస్టంలో దేవాదుల, తాటిపూడి పుష్కరం పనులు చేపట్టడం జరుగుతున్నది. అధ్యక్షా, ఇ.పి.సి. సిస్టం వారే ప్రవేశ పెట్టారు. వారే మంచి సిస్టం అని ఐటెమ్‌వైజ్ టెండర్సు పనికి రావని చెప్పి, దానిని ప్రవేశ పెట్టారు. ఈ రోజు ఈ ఇ.పి.సి. సిస్టం ప్రవేశ పెట్టేరని అంటున్నారు. వారి మానసిక పరిస్థితి ఏ విధంగా ఉందో దయచేసి, మీరు చూడాలని కోరుతున్నాను. ఐటెమ్‌వైజ్ టెండర్సులో ..

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, మేము ఇ.పి.సి. విధానాన్ని ఎప్పుడూ వ్యతిరేకించలేదు. ఇప్పుడు దేవాదుల విషయంలో, ఏవైతే మేము ఈ నిబంధనలతో ఏ విధంగా అయితే ఆనాడు ప్రాసెస్ చేశామో ఆ విధంగా వాళ్లు అమలు చేసి పాటిస్తారా?

మిస్టర్ స్పీకర్ : వాళ్ల పాయింటాఫ్ వ్యూ వారు చెబుతున్నారు.

డా. ఎన్. జనార్దన రెడ్డి : టెండర్సు పిలిచే వరకు మా మానసిక స్థితి అంటున్నారు. వాళ్లు ఈ రోజు ఈ 26 టెండర్సును పిలిచే వరకు రింగు ఏర్పాటు చేసుకున్న పరిస్థితి. మానసికంగా రింగ్ గురించి వారు తెలియజేసే పరిస్థితి ఉంది.

MR. SPEAKER: What is this? Take your seat. All these things will be withdrawn, they will not go into the record. Without giving any notice, personal allegations cannot be made. Please get into the subject.

( అంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : జనార్దన రెడ్డి గారి గురించి చెప్పాలంటే చాలా ఉంది. కాని నేను సభా సమయాన్ని వృధా చేయదలచుకోలేదు. వారి కుమారుడు తిరుపతి కొండకు వెడుతూ టయోటా క్వాలిస్ కారులో త్రాగి వెళ్లారని, దానిని గురించి, ఆయన గురించి మాట్లాడటం కూడా అనవసరం.

( అంతరాయం)

సార్. ఆయన గురించి చెప్పాలంటే, ఆయన కల్లు మామూళ్లు నెలకు ఎంతో చెప్పమనండి.

డా. ఎన్. జనార్దన రెడ్డి : సార్, ఒకవేళ నా కుమారుడు ఆ సంఘటనలో లేకపోతే, ఇప్పుడీయన క్షమాపణ చెపుతారా? నేను రాజీనామా చేస్తాను. ఆయన రాజీనామా చేస్తారా? సార్. ఇప్పుడు దానికి సిద్ధపడమని చెప్పండి. నిన్న కూడా మాట్లాడేరు. ఈ రోజు ఆయన ప్రవృత్తి టెండర్ల కుంభకోణం కోట్లు మెక్కే పరిస్థితిలో ఉన్నారు. ఈ రోజు రింగు పోతోంది. ఏం మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

MR. SPEAKER: Please come to the subject. This is not the venue for making challenges. రవీంద్రా రెడ్డి గారూ, సబ్జెక్టు మీదకు రండి.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, వారు ఛాలెంజి చేశారు. వారేం చెప్పారు? ఆయన ప్రూవ్ చేస్తే రాజీనామా చేస్తానన్నారు. మరి, నిన్న మీరు మాట్లాడిన మాటలు మేము ప్రూవ్ చేస్తాము. మీరు రాజీనామా చేస్తారా? నేను కోట్లు ఉంటాయని ప్రూవ్ చేస్తే, నువ్వు రాజకీయాల నుంచి మానుకుంటావయ్యా? జనార్దన రెడ్డి గురించి తెలియని విషయం లేదు. కల్లు మామూళ్లు, టెండర్ల దౌర్జన్యం విషయాలు, మహబూబునగరులో నువ్వు చేసే కార్యక్రమాలన్ని కథలు కథలుగా ఉన్నాయి. మీరు నా గురించి చెబితే ఎలా?

MR. SPEAKER: This is not a place for making challenges.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): నేను ప్రూవ్ చేస్తాను, నువ్వు ప్రూవ్ చేస్తావా? ఎస్. నేను ప్రూవ్ చేస్తాను. నువ్వు ఎక్కడికి వెళ్లావో, ఆయన ఎక్కడికి వెళ్లాడో, బెంగళూరులో ఎలా వెళ్లారో, నువ్వు ఎలా పోయావో నేను చెబుతాను.

MR. SPEAKER: Nothing is going on record.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభలో చర్చల్లో కొంచెం వాడి, వేడి ఉండటం వరకూ ఫరవా లేదు. గాడి తప్పిపోతే బాగుండదు.

( అంతరాయం)

మంచి మాట వినడానికి కూడా మీరు సిద్ధంగా లేరు. అధ్యక్షా, ఇలా మాట్లాడుతూ వుంటే, సభ సవ్యంగా ఎలా సాగుతుంది? నేను ఏం చెబుతున్నానో, ఒక సెకండు ఓపిక పట్టి, వినలేకపోతే ఎలా? నిన్నటి రోజున చర్చ ప్రారంభించినపుడు ప్రతిపక్ష నాయకులు వారి కాలంలో ఏమేమి ఎలా సాధించారో ప్రోగ్రెస్ రిపోర్టు ప్రజెంట్ చేశారు. అవునా? ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. వారు చేసిన కార్యక్రమాలు ఎంత ఖర్చు పెట్టారు, ఏమిటో అన్న వివరాలు చెప్పారు.

మ.12.40

గౌరవనీయులు రవీంద్రారెడ్డిగారు కూడా ఆ జరిగినటువంటి పనుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఏది సవ్యంగా జరిగింది, సవ్యంగా జరగలేదు అనే మాట వారు చేసిన ప్రస్తావన మీద మాట్లాడే హక్కు వుంటుందా? లేదా? అది మాట్లాడుతున్నారు. మధ్యలో మిగతా వాళ్లు అందరు పాపం జనార్ధనరెడ్డిగారికి సపోర్టుకు లేవలసివస్తుంది. జనార్ధనరెడ్డిగారు కొంచెము వేడి తగ్గించుకొని విషయానికి ప్రాధాన్యత ఇచ్చి సవాళ్లు ప్రతిసవాళ్లు అక్కర లేదు. రవీంద్రరెడ్డిగారిని నేను కోరుతున్నాను సవాళ్లు, ప్రతిసవాళ్లు రాజీనామాలు ఇక్కడ తేలేవికాదు. సమయం వచ్చినప్పుడు ప్రజలే తేలుస్తారు. కాని ఇప్పుడు విషయానికి ప్రాధాన్యత ఇచ్చి మీరు మాట్లాడినప్పుడు వారు విన్నారు. మేము అందరం విన్నాము. చంద్రబాబునాయుడుగారు మీరుఅన్నా చెప్పండి ఇది పద్దతేనా? నేను ఏమన్నా అపసవ్యంగా మాట్లాడితే మీరు అభ్యంతరం పెట్టవచ్చు.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు....................

{INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY}

MR. SPEAKER: He is Minister for Legislative Affairs. He is entitled to guide the House.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, ఐటమ్ వైజ్ టెండర్సులో

{Interruptions from Sri Nomula Narasimhaiah, Sri Chada Venkat Reddy, Sri Akbaruddin Owaisi}

మిస్టర్ స్పీకర్: కొంచెము అన్నా టాలరెన్సు ఉండాలి. I am not allowing any body now. Kindly take your seats.

SRI AKBARUDDIN OWAISI: Are we going to get a chance or not. Is this House belongs to only two parties? This is an important issue. We are also part of the House but we are not getting chances.

శ్రీ నారా చంద్రబాబునాయుడు:అధ్యక్షా, రోశయ్యగారు ఒక మాట అన్నారు. రోశయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం చేసిన పనులు మీరు చెప్పారు. దానికి మా మెంబర్సు సమాధానం చెబుతున్నారని మీరు చెప్పారు. మీరు మొత్తం సబ్జెక్టు ఫాలో అయినట్టు మీకు అర్థం అవుతుంది. నేను చెప్పింది, మీ వాళ్లు కనుక కౌంటర్లో మీరు చెప్పుకోవచ్చు తప్పులేదు. మొత్తం స్పీచ్ అంతా కూడా ఎవరు మాట్లాడినా వ్యక్తిగత దూషణలకు పోతున్నారు తప్ప ఇంకొకటి కాదు. నేను వ్యక్తిగత దూషణలు ఎవరి మీద పెట్టలేదు. నేను చెప్పింది సబ్జెక్టు వరకు వెళ్లాను, కొన్ని పేపర్లో వచ్చిన విషయాలు చెప్పాను. దానిని మీరు వెరిఫై చేసుకోండి.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సిస్టమ్‌వైజ్ బాగాలేదని చెప్పి నీటిపారుదల శాఖ అధికారులతో మీటింగ్ పెట్టి 3 గంటల పాటు ఉపన్యాసం ఇచ్చారు. ఉదాహరణకు అలగనూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వుంది అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎస్టిమేట్సు వేయడానికి 8 సంవత్సరాలు పట్టిందని మీరు చెబుతున్నారు. ఎస్టిమేట్సు వేసినప్పుడు 52 కోట్ల రూపాయలు, అది అగ్రిమెంటు అయినప్పుడు 59 కోట్ల రూపాయలు ఫైనల్ పేమెంటు ఇంకా కాలేదు. 76 కోట్ల రూపాయలు పేమెంటు అయినది. ఇంకా ఆర్బిట్రేషన్ పెండింగ్ వున్నది. దానికి సంబంధించిన లింక్ కెనాల్ వుంది. లింక్ కెనాల్ ఎస్టిమేట్ 16కోట్ల రూపాయలు అయినది, అగ్రిమెంటు 18.3 కోట్ల రూపాయలు అయినది. ఫైనల్ పేమెంటు 19.8 కోట్ల రూపాయలు అయినది. మళ్లీ అర్బిట్రేషన్ 5 కోట్ల రూపాయలు వున్నది. ఐటమ్‌వైజ్ టెండర్సులో క్లాసిఫికేషన్ చేయడం కాని రివైజ్డు ఎస్టిమేట్సు కాని లేకపోతే ఆర్బిట్రేషన్ కాని ఇవి అన్ని ఉన్నాయి. అంతే కాకుండా మా పార్టీ శాసన సభ్యులు అందరు దౌర్జన్యకర పద్దతులు ఉపయోగించి ఎక్సెస్ వేసుకుంటున్నారు చెప్పి మీరు ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంటు కనస్ట్రక్షన్ సిస్టాన్ని మీరు ఇంటర్‌డ్యూస్ చేశారు. మీరు అధికారులతో 3 గంటల సుదీర్ఘ ఉపన్యాసంలో తెలుగుగంగ ప్రాజెక్టు అగ్రిమెంటు ఎట్లా అయినది, రివైజ్డు ఎస్టిమేట్సు ఎట్లా అయినది? ఆర్బిట్రేషన్ ఎట్లా అయినది సుదీర్ఘంగా చెప్పి ఇ.పి.సి. సిస్టమ్‌లో దేవాదుల ప్రాజెక్టుకు టెండరు పిల్చారు. దేవాదుల టెండర్లో ఏమైనది. ప్రీ క్వాలిఫికేషన్ పెట్టారు. ప్రీ క్వాలిఫికేషన్‌లో ఇద్దరుని మాత్రం సెలక్టు చేశారు. అందులో ఒక వ్యక్తికి టెండరు ఇచ్చారు. ఇచ్చిన వాల్యు 850 కోట్ల రూపాయలు ఎస్టిమేట్సు వేశారు. అంటే దానిని లైన్ ఎస్టిమేటు అంటారు, 850 కోట్ల రూపాయలకు ఎస్టిమేట్సు వేసి హెచ్.సి.కంపెనీకి ఇచ్చారు. దానిని తరువాత 15, 20 రోజులకు మరి 100 కోట్ల రూపాయలకు పెంచి 950 కోట్ల రూపాయలకు హెచ్.సి. కంపెనీకి ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు ఇవాళ ఇపిసి పనికి రాదు, ఇపిసి సిస్టమ్‌లో తప్పులు జరుగుతున్నాయి అని చెప్పారు. దేశం ఖాతాలో దేవాదుల నిధులు, ఎన్నికల్లో తెలంగాణా ప్రజలను ప్రసన్నం చేసుకోడానికి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు టెండర్లో గోల్‌మాల్, కొత్త ప్రభుత్వంలో చర్చనీయాంశం అయినది. అత్యధిక రేటుకు టెండర్లు ఆమోదించడం జరిగిన కుంభకోణంలో 170 కోట్ల రూపాయలు చేతులు మారాయని సమాచారం . ఈ ప్రాజెక్టులకు శంఖుస్థాపన జరిపిన వెంటనే తగిన చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం ఇటీవల శాసన సభ ఎన్నికల ముందు టెండర్సు పిల్చి లోపాయికారిగా ఒప్పందం చేసుకుంది. జరిగిన లోటుపాట్లు సమీక్షించడం కొత్త ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవడం ద్వారా ఎంతో ఆదా సాధించవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మా ప్రభుత్వం మీరు చేసిన పనికి ఎంక్వైరీ పెట్టించి దానిని ఆలశ్యం చేయకుండా దేవాదుల ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో అవసరం కాబట్టి ఆ ప్రాజెక్టు పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో మీరు 170 కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసినా, మీ చేతికి 170 కోట్ల రూపాయలు వచ్చినా కూడా మేము దాని గురించి ఆలోచించకుండా ఆ పని కావాలని చెప్పి మా ప్రభుత్వం పనిని పూర్తిచేసింది.

(అంతరాయం)

నేను చెప్పింది కాదు. ముడుపులు నిజమని డిఎఫ్ఐడి కూడా చెప్పింది. 23 శాతం అదనంగా టెండర్లు కోట్ చేశారని డిఎఫ్ఐడి చెప్పింది నేను చెప్పింది కాదు. నేను ఏదో కావాలని చంద్రబాబునాయుడుగారి మీద ఆరోపణలు వేయడం లేదు. This is a fact,

which has been confirmed by D.F.I.D. దీనిని కూడా వాళ్లు నమ్మలేకపోతే ఎట్లా? చంద్రబాబునాయుడుగారు చెబుతూ నేను ఎస్ఆర్ఎస్‌బి ఫ్లడ్ ఫ్లో కెనాల్ కిలోమీటరుకు 4 కోట్ల రూపాయలు అయినది ఇప్పుడు ఇపిసిలో కిలోమీటరుకు 11 కోట్ల రూపాయలు అయినది అంటున్నారు. వాళ్లు చెప్పిన మాటలే నేను చెబుతున్నాను. ఫ్లడ్ ఫ్లో కెనాల్ చంద్రబాబునాయుడుగారి టైమ్‌లో 0/0 నుంచి 28.4 కిలోమీటరు వరకు టెండర్లు పిల్చారు. టోటల్ ఎస్టిమేట్ 240 కోట్ల రూపాయలు , 50 శాతం లెస్‌కు పోయింది వాస్తవం , 120 కోట్ల రూపాయలకు పోయింది . The actual expenditure on completion of work is Rs.177 crores. అది 240 కోట్లరూపాయలు టెండరు పిల్చినప్పుడు కాస్టు స్ట్రక్చర్ వేరు. కాస్టు స్ట్రక్చర్ 110 కోట్ల రూపాయలు కలుపుకుంటే 287 కోట్ల రూపాయలు అవుతుంది ఆ ప్యాకేజికి – survey works, designing and maintenance works is Rs.28.70 crores అంటే టోటల్ ప్యాకేజి 0/0 నుంచి 28.4 కిలోమీటర్లు 315.7 కోట్ల రూపాయలు అవుతుంది. చంద్రబాబునాయుడుగారు గుర్తు పెట్టుకోండి, మీ దగ్గర ఈ ప్రభుత్వం చేసిన పనులు చెబుతూ 11.10 కోట్ల రూపాయాలు అయినది ప్రతి కిలోమీటరుకు . ఇపిసి సిస్టమ్‌లో నేచర్లుగా కాంట్రాక్టరే ఎస్టిమేట్సు వేసుకోవాలి, డిజైన్ వేసుకోవాలి, మెయిన్‌టైన్ చేయాలి కాబట్టి ఆ కాస్టు కూడా వేసుకుంటే 12.5 కోట్ల రూపాయలు అయినది. మేము ఇచ్చింది ఇప్పుడు 11 నుంచి 13 కోట్ల రూపాయల వరకు ప్రతి కిలోమీటరు వాల్యు వున్నది.

మ.12.50

అధ్యక్షా, ఇందులో ఒక విషయం ఉన్నది. 0/0 28.4 ఎందుకు చెప్పానంటే వారు టెండర్‌లు పిలిచారు. స్ట్రక్చర్స్ అన్నీ కలుకుని ఎంత అయినది, దానికి ఇ.పి.సి. సిస్టమ్‌లో అయ్యే ఖర్చుతో సహా చెప్పాను. అంటే ఈచ్ కిలోమీటర్ యావరేజ్‌న రూ.12.5 కోట్లు అవుతుంది. ఇప్పుడు ప్రభుత్వం కేటగిరి-1లో 20 ప్యాకేజ్‌లలో కొన్ని ప్యాకేజ్‌లు ఎస్.ఆర్.ఎస్.పి. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఇచ్చి ఉంటే అందులో రూ.11 కోట్లనుండి రూ.13 కోట్లు ఉందని వారు చెప్పారు. ఇ.పి.సి.లో క్లాసిఫికేషన్ మారదు. మీకు డీవాటరింగ్ ఉండదు. మీకు ఎటువంటి సౌకర్యం ఉండదు. ఆ కాంట్రాక్టరే ఏ ఖర్చులైనా భరాయించి పూర్తిచేయాలి. అప్పుడు అతనికి డెఫినెట్‌గా కొంత వెసలుబాటు ఉండాలనే ఉద్దేశ్యంతో ఇది సిస్టమేటిక్‌గా అప్రూవ్ చేయటం జరిగింది. 0/0 28.4 over the average depth of cutting ఒక రకంగా ఉంటుంది. అందులో మరలా స్ట్రాటా వేరియేషన్. ఈ పర్టిక్యులర్ కెనాల్‌లో ఒక రకమైన హార్డ్ రాక్ ఉన్నది. Beyond 28.4kms. తరువాత ఒక రకమైన రాక్ ఉన్నది. 44 తరువాత మరొక రకమైన రాక్ ఉన్నది. ఈ హార్డ్ రాక్‌లలో కూడా రకరకాలైన క్వాలిటీస్ ఉంటాయి. ఈ పరిస్థితులన్నీ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఐటమ్‌వైజ్ టెండర్స్ గత ప్రభుత్వం ఎట్లా అయితే విశ్లేషించి వద్దని అనుకుందో, ఇ.పి.సి. సిస్టమ్ అయితే త్వరితగతిన పూర్తిచేయవచ్చనే ఆలోచనతోనే ప్రభుత్వం ఈ సిస్టమ్‌ను తీసుకోవటం జరిగింది. అట్లాగే జూరాల ప్రాజెక్ట్ విషయంలో అసెంబ్లీ డిజాల్వ్ అయిన తరువాత వారికి అధికారం లేకపోయినా అధికార దుర్వినియోగానికి పాల్పడి రిజల్ట్స్ రావటానికి రెండు రోజులముందు రూ.362.72 కోట్లకు ఆర్డర్ చేశారు. అది చైనావారికి ఇచ్చారు. దాంట్లో చంద్రబాబునాయుడుగారికి ఎంత ముట్టిందో వారే చెప్పాలి.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): రవీంద్రారెడ్డిగారు దేవాదుల ఇ.పి.సి., ప్రెజెంట్ ఇ.పి.సి రెండూ కంపేర్‌చేసి చెబితే బాగుంటుంది.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: దేవాదుల ఇ.పి.సి., ప్రెజెంట్ ఇ.పి.సి. both are same. ఇందులో తేడాలేమీ లేవు. సిస్టమ్ ఒక్కటే.

SRI P. KESAV: He is misleading the House. We have to set the records straight. Please give me an opportunity.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అవకాశం ఇవ్వండి సర్. క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: క్లారిఫికేషన్స్ మినిస్టర్‌గారివద్ద తీసుకోవాలి. మీరు కూర్చోండి.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: ఇంత magnitude of works అంటే సుమారు రూ.46,000 కోట్లు విలువచేసే పనులను ఎస్టిమేట్ వేయటానికి కనీసం 5 ఏళ్లు పడుతుంది. ఇ.పి.సి. సిస్టమ్‌లో అయితే కాంట్రాక్టరే బాధ్యత తీసుకుంటాడు, కొంత కాలం మెయింటైన్ చేస్తాడు అనే ఉద్దేశ్యంతో ఒక మంచి ఇ.పి.సి. సిస్టమ్‌ను తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందనే ఆలోచనతో, ఈ సిస్టమ్ మిగతా రాష్ట్రాలలో కూడా ఉందనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ప్రీక్వాలిఫికేషన్ బిడ్డింగ్‌ను పిలిచింది. ప్రీక్వాలిఫికేషన్ బిడ్డింగ్‌లో మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఖచ్చితంగా హైకోర్ట్ చెప్పింది. ప్రీక్వాలిఫికేషన్ బిడ్డింగ్‌లో రెండే రెండు కంపెనీలు వచ్చాయి. In order to create more competition among the contractors, the government has relaxed two rules. అది కూడా నేను చెప్పాను.

శ్రీ ఇ. దయాకరరావు: దగ్గరివారు రాలేదని మిగిలినవారికి ఇచ్చారు.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: దగ్గరివారా? మీకు దగ్గరివారండీ? ఎల్ అండ్ టి వారికి దగ్గర, ఆయన భూములు ధారాదత్తం చేశాడు, కోట్ల రూపాయలు ఇచ్చాడు. ఎల్ అండ్ టిలో, సత్యం కంప్యూటర్స్‌లో వారికి వాటాలు ఉన్నాయి. అటువంటి వారు చెబితే ఎట్లా? జడ్జిమెంట్‌లో కూడా క్లియర్‌గా చెప్పటం జరిగింది. పేజి నంబరు.28 దయచేసి చూసుకోవచ్చు, ‘‘There is no dispute that in the matter of execution of irrigation projects of such a maginitude, it is essential to maintain sanctity and integrity of process of evaluating the bids. Once conditions had been stipulated and condition precedent being that the bidders must possess pre-qualifications, it was but natural that those bidders who fulfilled the pre-qualifications are permitted to participate in the tender process. Adherence to instructions cannot be given a go-by, otherwise it would amount to encourage and provide scope for discrimination, arbitrariness and favourtism which are totally opposed to rule of law and other constitutional values. The very purpose of prescribing the pre-qualifications in the tender notice is to ensure its enforcement lest the rule of law should be a casuality.

శ్రీ పి. కేశవ్: అట్లాగే పేజి నంబరు.32 కూడా చదివితే బాగుంటుంది.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: అన్నీ చదువుతున్నాను. అధ్యక్షా, ఇందులో గవర్నమెంట్‌కు ఇన్‌హెరెంట్‌గా రైట్ ఉన్నది. ఏదైనా టెండర్ నోటిఫికేషన్ ఇష్యూ చేసిన తరువాత Government can have a right to relax a particular rule. కాని మా ప్రభుత్వం discretionary power ఉండకూడదు, everything should be transparent, పారదర్శకంగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం ఆ హక్కును తనవద్ద పెట్టుకోలేదు. ఎప్పుడైనా ప్రభుత్వం అవసరమున్నప్పుడు, ఎమర్జెన్సీలో ఆ రూల్‌ను రిలాక్స్ చేయాలనే కండిషన్ పెట్టుకోలేదు. పెట్టుకోవచ్చని హైకోర్ట్ చెప్పింది. It is an admitted fact. ఆ అధికారం ప్రభుత్వానికి ఉన్నది. అది కూడా చదివి విన్పిస్తాను. "We are not to be mis-understood that the State Government has no power at all to relax or waive a rule or a condition where circumstances would justify in doing so. But what was expected as a matter of fair place before taking any decision to relax in favour of chosen ones is to have made known to all those who would otherwise be interested to participate in the bidding process. అధ్యక్షా, The Division bench very clearly said, "We are not to be mis-understood that the State Government has no power at all to relax ......" ఈ సెంటెన్స్ ఒక్కటి చాలు. ఈ గవర్నమెంట్‌కు అధికారం ఉన్నప్పటికీ అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా పారదర్శకంగా ఉండాలనే ఆలోచనతోనే ఆవిధంగా చేయటం జరిగింది. ముందు ఇద్దరు సెలెక్ట్ అయ్యారు. రెండు కండిషన్స్ వాయిడ్ చేసిన తరువాత 7 మంది సెలెక్ట్ అయ్యారు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: ఆ అధికారం మీకుంది.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: అధికారం మాకు ఉందండీ. మాకు ఉన్న అధికారాన్ని మీలాగ మేము దాఖలుపరచుకోలేదు. మీలాగ అర్బన్‌ల్యాండ్ సీలింగ్‌కు క్లియరెన్స్ ఇవ్వలేదు, మీలాగ ల్యాండ్ రిఫామ్స్‌కు క్లియరెన్స్ ఇవ్వలేదు. మేము ఎక్సైజ్ పాలసీలో కోర్టుతో అక్షింతలు తినలేదు. ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలనే ఆలోచనతోనే ఆ అధికారాన్ని దాఖలుపరచుకోకుండా పెట్టుకున్నాము. Two firms have qualified. In order to create more competition they amended that particular rule. They relaxed two conditions. దానివల్ల ఏడుమంది యాడ్ అయ్యారు. అంటే రిలాక్సేషన్ ఇవ్వకూడదనేది తెలుగుదేశంపార్టీ అభిప్రాయమా? కాంపిటీషన్ ఎక్కువ అవసరంలేదనేది మీ అభిప్రాయమా? ఆ ఇద్దరు కాంట్రాక్టర్స్‌కే ఇవ్వాలనేది మీ అభిప్రాయమా? ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలని అనుకుంటున్నది. 7మంది కాంట్రాక్టర్స్ వస్తారనేది తెలియదు. రిలాక్సేషన్ ఇవ్వటంవల్ల 7మంది వచ్చారు. కోర్టు ఏమి చెప్పిందంటే "We are not finding fault with the process of selection.

మ.1.00

SRI P. KESHAV: He is absolutely mis-leading the House. Let him see page No. 39.

DR. D.L.RAVINDRA REDDY: As noticed above, it was not at all urged nor quoted that there was any application of mind by the authority exercising power that had relaxed the conditions being there in the general instructions applied to the applicant or had it been known to what a Notification pre-qualification documents with which bidders are not having any registration with the Government of Andhra Pradesh and ISI Certification can also offer their bids and participate in the selection process and that they may also simultaneously apply for registration to the State of Andhra Pradesh and for ISI Certification. There would have been other bidders to come forward to offer their bids.ఇంత తప్పితే కోర్టు చెప్పిందేమీ లేదు. దీనికే కోర్టు అక్షింతలు వేసిందని, అభిషంసించిందని మాట్లాడుతున్నారు. కాని మీ గురించిగతంలో కోర్టులు చెప్పిన ఆశ్చర్యకరమైన విషయాల గురించి ఒకసారిగుర్తు చేసుకోండి.

SRI P. KESHAV: Let him read the last paragraph in page No. 39.

MR. SPEAKER: How can you dictate him to what to read. He is expressing his view-point. Take your seat. When you get opportunity, you read as you like. How can you dictate the terms like this? This is wrong.

DR. N. JANARDHAN REDDY: He is mis-leading the House.

MR. SPEAKER: How can you dictate terms? When you get an opportunity, you read as you like.

డా. డి. ఎల్. రవీంద్ర రెడ్డిః అంతేకాదు అధ్యక్షా, నిన్న ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, హైకోర్టు జడ్జి విచారణ కావాలనో లేదా హైపవర్ కమిటీ కావాలనో ఏదో చెప్పారు.కాని అధ్యక్షా, హై కోర్టు డివిజన్ బెంచ్ చాలా క్లియర్‌గా చెప్పింది."Now the question that remains for consideration is whether we should set aside the entire order of short-listing the nine firms whose bids have already been evaluated by the Technical Evaluation Committee or should we pass any other appropriate order in the facts and circumstances of the case. Having regard to the facts and circumstances of the case, particularly the desire of the Government to have all the irrigation projects in the State completed with expedition and within a time frame to augment the irrigation potential in the State which is in the best interest and welfare of the State, we are of the considered view that it would not be appropriate to set aside the entire process selection of pre-tender

qualification. మీరేదో ఒక వ్యాఖ్యాన్నో, పేరానో చదివి మాట్లాడుతున్నారు. జడ్జ్‌మెంట్ అంతా ఒకసారి చదవండి. ఈ కాపీ కావాలంటే మీ ద్వారా వారికి పంపిస్తాను అధ్యక్షా. చదువుకోమనండి.

డా. ఎన్. జనార్థన రెడ్డిః ఆ జడ్జ్‌మెంట్ కాపీ మా దగ్గర కూడా వుంది. మేమూ చదివాము.

DR. D.L. RAVINDRA REDDY: Sir, I send it to you. "But it would be just and fair in case a direction is issued to the State Government to issue a fresh notification inviting other agencies/bidders if any not having registration with the State of Andhra Pradesh or ISI Certification who otherwise are interested to participate in the pre-tender qualification process who applied for the same making it clear that they can also simultaneoulsy apply for having registration of the State of Andhra Pradesh or apply for ISI Certification."

అధ్యక్షా, They made it very clear. ఈ జడ్జ్‌మెంటులో ఫ్రెష్ నోటిఫికేషన్ ఇవ్వమని చెప్పారు. అయినప్పటికీ దానిపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు పోయి వుండవచ్చు. ఈ జడ్జ్‌మెంట్ వచ్చినప్పుడు పాపం, వారికి ఏమీ తెలియక, జడ్జ్‌మెంట్‌లోని కంటెంట్స్ ఏమిటో అర్థం కాక చంకలు గుద్దుకున్నారు తెలుగుదేశం వాళ్లు ఈ జడ్జ్‌మెంట్ వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే మనం సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు పోతే చాలా డిలే అవుతుంది. ఇప్పటికీ ఆరు నెలల కాలం గడచిపోయింది. ఈ విధంగా కోర్టులకు అప్పీల్‌కు పోతే ఐదేళ్లలో ఈప్రాజక్టులు పూర్తి చేయలేమనే ఆలోచనతో ప్రజలు బాధ పడకూదని మళ్లీ ఫ్రెష్ నోటిఫికేషన్ వితిన్ ట్వంటీ ఫోర్ అవర్స్ ఇవ్వమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఎంత చిత్తశుద్ధి వుందో ఈ ప్రాజెక్టులను కంప్లీట్ చేయడానికి మా ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రికి అన్న విషయాన్నివీరు అర్థం చేసుకోలేకపోతున్నారు. మీరు అన్నింటినీ రాజకీయం చేసి ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు రాకుండా చేయాలనే దృక్పథంతో మాట్లాడుతున్నారు తప్పితే, మీ ఆలోచనా ధోరణి ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు రాకుండా చేయాలనే తప్ప వేరే కాదని, మీ ఆలోచనా ధోరణి ఆ విధంగా వుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, క్లియర్‌కట్‌గా ఈ జడ్జ్‌మెంట్‌లో ఎక్కడ కూడా, ఏ పార్ట్‌లో కూడా ఇ పి సి సిస్టం తప్పు అని, లేకపోతేటెండర్స్ ఎవాల్యుయేషన్ తప్పు అని లేకపోతే High Power Committee the Technical Evaluation Committee - They did exceedingly well అని హై కోర్టు జడ్జ్‌మెంట్ చెప్పింది. ఈ జడ్జ్‌మెంట్ వచ్చిన తరువాత అధ్యక్షా, సెకండ్ జడ్జ్‌మెంట్ వచ్చింది. అందులో "It has now been brought to our notice that out of 51 packages, 21 packages are already awarded on dates from 20th August, 2004 onwards. Pursuant thereto, Agreements were also entered into. Bank Guarantee is also furnished along with the Performance Guarantees. Three applicants before us have stated that they have already pooled in substantial resources and considerable money for completion of packages." అని వాళ్లు రిక్వెస్ట్ చేసుకుంటే అధ్యక్షా, The Bench said. Bench clear గా చెప్పిందేమిటంటే "It is permissible to review an order even in such cases where there is an error of procedure apparent on the face of the record. The error is the ultimate direction which was not the subject matter of writ petition, but subsequent to filing of the writ petition. On that the parties were neither heard nor were put to notice. Only at the time of pronouncing the final order, additional direction was given affecting the right of the applicants also. Accordingly, we will dispose of the application modifying the last part of the judgment saying that the interests of justice would be met in case the packages already awarded and contracts entered into will continue to hold good, but the remaining 30 packages will be awarded only after further bids of shortlisting and finalising." Both these judgments are there. టి డి పి వాళ్లు మాత్రం మొదటి జడ్జ్‌మెంట్ వచ్చినప్పుడు చంకలు గుద్దుకున్నారు.They did not advise anything to the Government. They were in confusion from the beginning as I have rightly said, the mental condition of the Leader of Opposition may not be sound ఎందుకంటే ఎందుకు చెప్పారంటారు ఒకసారి, చెబితే తప్పులేదంటారు ఒకసారి, జడ్జ్‌మెంట్ బాగాలేదంటారు ఒకసారి, అప్పీల్‌కు పొమ్మంటారు ఒకసారి .ఈ విధంగాఒక్కొక్కసారి ఒక్కొక్కలాగా పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారు. ఆ రోజు హై కోర్టు డివిజన్ బెంచ్ మళ్లీ జడ్జ్‌మెంట్ ఇస్తూ గవర్నమెంటును సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకోమన్నారు. మా కోరిక, ముఖ్యమంత్రి గారి కోరిక ఒక్కటే. ఈ సభలో అందరి

అభిప్రాయం కూడా దాదాపుగా అదే.except one or two people. These projects should go on. because ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు వచ్చి ఈ రాష్ట్రం హరితాంధ్రప్రదేశ్ కావాలి.

Whatever they said day before yesterday, they are all lies. They did not quote the practical part of the judgment which has to be implemented ఎందుకంటే ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు రాకుండా అడ్డుకునే ధోరణి వాళ్లది.

డా. ఎన్.జనార్ధన రెడ్డిః ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు వస్తే మేము కూడా సంతోషిస్తాము.

డా. డి. ఎల్.రవీంద్ర రెడ్డిః ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులుతీసుకురావాలనే ప్రభుత్వంయొక్క చిత్తశుద్ధిని వాళ్లు ముందు అర్థం చేసుకోలేకపోయారు. అధ్యక్షా, సిస్టం అంతా క్లియర్‌గా వుందని ఇప్పుడు వాళ్లకు కూడా అర్థం అయిపోయింది. అందుకే వాళ్లు ఏమీ మాట్లాడడం లేదు. ఇ పి సి కాని, సిస్టం కాని, కరెక్ట్‌గా వున్నాయని తెలిసిపోయింది. ముందు మాత్రం హై కోర్టు జడ్జిమెంటును ఎత్తుకొని మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్యామన్ ఇండియా కంపెనీ చిత్తూరు జిల్లాలో పనులు సరిగా చేయలేదని, దొంగ సర్టిఫికెట్లు ప్రొడ్యూస్ చేసినందువల్ల బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన వాళ్లకే పనులు ఇచ్చారని ఆరోపణలు చేశారు.

అధ్యక్షా, 'తప్పులో కాలేసిన చంద్రబాబు' - తాను చేసిన అక్రమాలను మరచిన వైనం' నీటిపారుదల శాఖలో అక్రమాలు జరుగుతున్నాయని గగ్గోలు పెట్టిన మాజీ ముఖ్యమంత్రి తీరు పట్ల అధికార వర్గాలు తీవ్ర ఆక్షేపణలు చేస్తూ, తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో అనేక అక్రమాలకు నేరుగా ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు ఆ అక్రమాలను కొత్త ప్రభుత్వానికి ఆపాదించడం విడ్డూరంగా వుందని, ఆయన రికార్డులు సరిగా పరిశీలించలేదేమోనని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

ము.1.10

అధ్యక్షా, నిన్న బొత్స సత్యనారాయణ గారి మీద చంద్రబాబు నాయుడు గారు ఒక ఆరోపణ చేశారు. పెద్దగడ్డ రిజర్వాయర్ టెండర్ల వ్యవహారంలో వ్యయ అంచనాలను రూ. 3కోట్లు అదనంగా పెంచారని ఆరోపించిన చంద్రబాబు నాయుడు ఈ పని తన హయాములోనే జరిగిందనే విషయాన్ని మరచిపోయి ఉన్నారని ఇంజినీరింగ్ అధికారులే చెప్పారు. పెద్దగడ్డ రిజర్వాయర్‌కు మొదటిసారి టెండర్లు పిలిచినపుడు వివాదాలు చెలరేగడంతో వాటిని రద్దు చేసి మళ్లీ నోటిఫికేషన్ జారీ చేశారని, అందుకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. రెండవసారి నోటిఫికేషన్ జారీ చేయడం మూలంగా రూ. 1.2కోట్లు వ్యయ అంచనాలు పెరిగాయని, అప్పట్లో తెలుగుదేశం నాయకులే పెద్దగడ్డ రిజర్వాయర్ వ్యయ అంచనాలు పెరగడానికి కారకులని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రిగారి కార్యాలయం, కేబినెట్ మంత్రిగా చేసిన టిడిపి సీనియర్ నాయకులు ఇంజనీర్లపై ఒత్తిడి తెచ్చారని వివరించారు. అలాగే గ్యామన్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనేక అక్రమాలకు పాల్పడిందని, నాణ్యత లేని విధంగా చేసిందని పేర్కొంటూ Commissionerate of Tenders (COT) black list లో పెట్టగా, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు జోక్యం చేసుకుని ఒక కమిటీని నియమించారని వివరించారు. రాయలసీమలో జరిగిన పలు ఇరిగేషన్ పనులలో గ్యామన్ ఇండియా కంపెనీ నాణ్యతకు తిలోదకాలు ఇచ్చిందని, అందుకు అన్నమయ్య జలాశయం క్రస్ట్ గేట్లు కొట్టుకపోయిన సంఘటనే అతి పెద్ద ఉదాహరణ అని వారు వివరించారు. ఇన్ని ఉన్నప్పటికీ, గ్యామన్ ఇండియా కంపెనీ అధినేత వచ్చి చంద్రబాబు గారిని కలిసే సరికి అన్నీ గంగలో కలిసిపోయాయి, బ్లాక్ లిస్ట్ నుంచి తీసేశారు. వారు తీసేసి మా మీద నింద మోపుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసమని మీద్వారా వారిని అడుగుతున్నాను. వారికి కోర్టులంటే, మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు గార్కి అస్సలు లెక్కే లేదు. కోర్టులు జడ్జిమెంట్సు ఇస్తే స్పందించే తత్వం వారికి ఎప్పుడూ లేదు. ప్రకాశం జిల్లాలో బొబ్బాయిపల్లి కేసులో పెరోల్ ఇచ్చారు.

దానికి సంబంధించి కోర్టు స్పెసిఫిక్‌గా చెప్పింది, మీరు నిజాం లాగా, నియంత లాగా ప్రవర్తిస్తున్నారు, మీకు పెరోల్ ఇచ్చే హక్కు లేదని ఖచ్చితంగా చెబితే, వీరికి చీమ కుట్టినట్లయినా లేదు.

అధ్యక్షా, కర్షక్ పరిషత్ గురించి చెప్పాలంటే చాలా వుంది. ఈయనను కర్షక్ పరిషత్ ఛైర్మన్‌గా వేస్తే, Division Bench of High Court బట్టలు ఊడదీసి నిలబెట్టింది తెలుగుదేశం పార్టీని. ఆవిధంగా జడ్జిమెంటు వచ్చినా చీమ కుట్టినట్లయినా లేదు ఆ పార్టీకి. ఇంకా ఆ ప్రభుత్వం మీద సుప్రీంకోర్టులో 192 ఛార్జెస్ పెండింగులో వున్నాయి. వాటిల్లో ఒక దానికి సంబంధించి చంద్రబాబు నాయుడు ఒక అఫిడవిట్ ఫైల్ చేశారు. నా ఆదాయం సంవత్సరానికి రూ. 30వేలని అఫిడవిట్ చేశారు. అటువంటాయన ఈరోజు హెరిటేజ్ సంస్థకు అధిపతి . ఎన్ని ఆస్తులున్నాయో వారే చెప్పాలి. అటువంటి వారు ఈనాడు అవినీతి గురించి మాట్లాడితే అది ఎంత సవ్యంగా వుంటుందో దయచేసి ఒకసారి ఆలోచించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, కర్షక్‌పరిషత్ విషయంలో రెండుసార్లు హైకోర్టు అక్షింతలు వేసింది. ఆ అక్షింతల్లో క్లియర్‌గా చెప్పడం జరిగింది అప్పుడేమైనా మీ పార్టీ స్పందించిందా? అని నేను అడుగుతున్నాను. రీసెంటుగా చంద్రబాబు నాయుడు మీద డైరెక్ట్‌గా గోవా ఎక్సైజ్ కేసుకు సంబంధించి జడ్జిమెంటు వచ్చింది, దాన్ని చదివి వినిపిస్తాను .

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, నిన్న చూశాం, ఈరోజు కూడా చూశాం . రవీంద్రరెడ్డిగారు గవర్నమెంటు తరపున, వాళ్ల రూలింగ్ పార్టీ తరపున మాట్లాడినప్పటికీ, ఇంత పెద్ద కాంట్రోవర్షియల్ ఇష్యూ వుంది కాబట్టి చాలా విషయాలు మాట్లాడతారని మేము ఎక్స్‌పెక్ట్ చేశాం . But the way he is talking is not proper. వారి దగ్గర ఏమైనా సమాచారం లేకపోతే, చెప్పజాలకపోతే అది వేరే విషయం . అది వదలిపెట్టి కర్షక్‌పరిషత్‌లో ఏమైంది, దాంట్లో ఏమైందంటున్నారు. మేము అడిగేది ప్రాజెక్టులు ఎలా కడతారు, ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన టెండర్ల విషయంలో మీరు చాలా అవకతవకలకు పాల్పడుతున్నారని మేము ఎలిగేషన్ పెట్టి , రెండు గంటల పాటు మా నాయకులు మాట్లాడిన పాయింట్స్‌కు జవాబులు చెప్పకుండా, అతనిపై వ్యక్తిగత విమర్శలు చేయడానికి పూనుకోవడం ఎంతవరకు సమంజసం? మీరు చెబుతున్నారు from yesterday onwards.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి : సార్, వారి నాయకులు అడిగిన ప్రతి దానికి నేను ఆన్సర్ చెబుతున్నాను. వారి నాయకులు కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ గురించి చెప్పారు, గ్యామన్ ఇండియా గురించి చెప్పారు. వాటి గురించి నేను కూడా చెప్పాలి కదా, చెప్పకపోతే ఎలా? మీరు చేసిన తప్పులు మామీద రుద్దితే ఎలా? మాదగ్గర పూర్తి సమాచారం వుంది, మీదగ్గర లేని సమాచారం మాదగ్గర వుంది. మీ జాతకాలన్నీ మా దగ్గర వున్నాయి. ఎవరెవరు ఏవిధంగా చేశారో వారి చిట్టాలు, జాతకాలన్నీ మాదగ్గర వున్నాయి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

గత రెండు సంవత్సరాల క్రితం గోవా ఎక్సైజ్ కేసులో Clause 4 of G.O.Ms.No. 168, Revenue Department, dated 31-03-2000, no licences have been issued to establish new IMFL Distilleries within the State, is declared in-valid. చంద్రబాబు హయాంలో ఎక్సైజ్ పాలసీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ.ఎంఎస్ నెం .166 తేది.18.3.98 ను the Court has struck down. ఆవిధంగా కూడా వారికి సిగ్గులేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ .

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి : చంద్రబాబు గారు 1998లో ముఖ్యమంత్రిగా వున్నారు. వారు ఎక్సైజ్ పాలసీ మీద ఒక గవర్నమెంటు ఆర్డర్ ఇష్యూ చేశారు. అది జీ.ఓ.ఎంఎస్ నెం .166 తేది.18.3.98 . కోర్టు ఈ జీ.ఓ.ను కొట్టేసింది. గోవా డిస్టలరీస్ కేసు సమయంలో వారు ప్రభుత్వంలో వున్నారు. వారి తప్పులు ఈవిధంగా కంటిన్యూ అయ్యాయంటే సిగ్గుచేటు . రాజకీయాలలో కొన్ని మోరల్స్ వున్నాయి, రాజకీయాలలో కొన్ని పద్ధతులున్నాయి, వాటిని తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంసించే విధంగా మీ ప్రభుత్వ హయాంలో కోర్టు ఆర్డర్స్ వస్తే ..

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలియజేస్తూ వెల్ దగ్గరకు వచ్చారు.)

MR.SPEAKER: If you have any clarifications, you please seek from the Government.. Please resume your seats.

(Interruptions)

He is entitled to speak. He is expressing his opinions. What is the objection. I have allowed him to speak. If you want to say anything further, you can speak, when I give you permission.

మ.1.20

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. వాటీజ్ యువర్ అబ్జక్షన్? ప్రతి పాయింట్ గురించి ఆర్గ్యుమెంట్సు చేస్తే ఎలా? వారి ఎక్స్‌ప్రెషన్ వారు చెబుతున్నారు. షార్ట్ డిస్కషన్‌లో ఉన్నాము. మీరు మాట్లాడారు. వారు మాట్లాడుతున్నారు.

/తెలుగుదేశం సభ్యులు వెల్‌లోకి వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు./

శ్రీ డి.ఎల్.రవీంద్రా రెడ్డి: అధ్యక్షా, గతంలో కోర్టులు అభిశంసించిన తీర్పును పట్టించుకున్న పాపాన పోలేదు. ఉదాహరణకు ఒకటి చెబుతాను. మా ప్రభుత్వ హయాంలో వచ్చిన జడ్జిమెంట్‌ను కోడ్ చేశారు. కాబట్టి మీ ప్రభుత్వ హయాంలో వచ్చిన జడ్జిమెంట్‌ను కోట్ చేస్తాను. ఆ రోజున జడ్జిమెంటును ఒకసారి పరిశీలిస్తే ...........

/అంతరాయం/

MR.SPEAKER: When the Government replies, you can ask for clarifications.

డా. ఎన్.జనార్ధన్ రెడ్డిః సర్, ఈరోజు ఇరిగేషన్ ప్రాజెక్ట్సు టెండర్సు గురించి డిస్కస్ చేస్తున్నాము. ఎక్కడ కర్షక పరిషత్తు? ఎక్కడ గోవా డిస్టిలరీస్? ఇవన్నీ గతంలో మాట్లాడినవే. ఇవి కొత్తవి కాదు. ఈ విధంగా సభా సమయాన్ని వేస్ట్ చేస్తూ ఉంటే ఎలా? మమ్మల్ని ఒక్క నిమిషం కూడా మాట్లాడనివ్వరా? ...........

/అంతరాయం/

MR.SPEAKER: If you have any clarifications, you can ask the Government. నేను మీకు చెప్పాను. మీకు కూడా మైకు ఇచ్చాను. ఇలా అయితే ఎలా? ఒక్క నిమిషం అంటే ఎలా? జడ్జిమెంట్ మీద ఏ రియాక్షన్ వచ్చిందని రిఫరెన్స్ చెబుతున్నారు.

శ్రీ డి.ఎల్.రవీంద్రా రెడ్డిః తేది.18 నవంబర్ , 2004లో టెండర్సు మీద వచ్చిన జడ్జిమెంట్‌లో ఒక వాక్యాన్ని పట్టుకొని ఫ్రెష్‌గా నోటిఫికేషన్ ఇష్యూ చేయండి. calling for the fresh applications from the bidders. అని హైకోర్టు చెప్పిందని రాజీనామా చేయమని మీ చంద్రబాబు చెప్పలేదు. ఎందుకంటే ఆ విధంగా ఆయన చెప్పి ఉంటే ఇప్పటికి ఆయన పదిసార్లు రాజీనామా చేయవలసి ఉండేది, రాజకీయాల నుండి తప్పుకోవలసి వచ్చేది. బట్టలు విప్పతీసి కూర్చో పెట్టినట్టుగా ఉన్నాయి. కర్షక పరిషత్, గోవా లిక్కర్ స్కామ్‌లో ఆ జడ్జిమెంట్‌ను చంద్రబాబుగారు పరిశీలించి, రాజకీయల నుంచి పదిసార్లు తప్పుకోవాలి. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఆ జడ్జిమెంట్సుకు, ఈ జడ్జిమెంట్సుకు తేడా ఏమిటి? ఆ జడ్జిమెంట్‌లో ఆ విధంగా ప్రశంసించారని సభ దృష్టికి తెస్తున్నాను. తప్పు ఇంకొకటి కాదు.

/అంతరాయం/

MR.SPEAKER: When the Government replies, you can ask for clarifications.

(Interruptions)

What is this? You have made your point very clear.

(interruptions)

He is entitled for it. I haver permitted him to speak.

శ్రీ డి.ఎల్.రవీంద్రా రెడ్డిః టెండర్స్ ప్రాసెస్‌లో కాని, సిస్టమ్‌లో ఉన్న అధికారాలను విచక్షణా అధికారాలు ఉపయోగించ కుండా మా ముఖ్యమంత్రిగారు పారదర్శకంగా ఉండాలని ఇంత పెద్ద మాగ్నిట్యూడ్‌లో వర్క్సు జరుగుతున్నాయని ఇంటర్‌ఫియర్ కాకుండా చేశారు. గతంలో మీరు చేసిన నిర్వాకం గురించి పదిసార్లు కోర్ట్సు తప్పులు పట్టాయి. ప్రతి స్టేజ్‌ప్పు ఇంటర్‌ఫియర్ అయ్యారు. ప్రతి అడ్మినిస్ట్రేటివ్ యాక్షన్‌లో సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ దగ్గర నుంచి మిస్‌యూజ్ అయితే మీకు సిగ్గుగా లేదా? ఎలా మాట్లాడుతారు? గత తొమ్మిది సంవత్సరాలలో ఉన్న స్కీమ్స్ తీసుకుంటే...........

/అంతరాయం/

గత ప్రభుత్వంలో స్కాలర్‌షిప్స్ స్కామ్ తీసుకుంటే పాపం పేద విద్యార్థులు చదువుకోవడం కోసం ప్రభుత్వం ఇచ్చిన సొమ్మును, ఒక మంత్రిగారు మామూళ్లుగా తీసుకొని పేద విద్యార్థుల కొంపలు ముంచిన ఘనత ఆ ప్రభుత్వానికి ఉంది. ఏలేరు స్కామ్‌లో డైరెక్ట్‌గా

చంద్రబాబుగారు సైజాక్‌పెళ్లి డబ్బులు తీసుకున్నారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. దాని తరువాత చంద్రబాబుగారు ఎంక్వైరీలు తుంగలో తొక్కి ప్రక్కకు పెట్టారు. అలాగే నీరు–మీరు, ఫుడ్ ఫర్ వర్క్. వీటిలో చంద్రబదాబుగారు దౌర్జన్యంగా స్వయంగా ఆర్డర్ వేశారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వారిని, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వారిని తనిఖీ చేయమనగా, ఆ తనిఖీలో 25 శాతం పనులు లేవని తేలింది. శాంపుల్ సర్వేలోనే 25 శాతం పనులు లేవంటే మొత్తం వర్క్స్ లేనట్టే. అటువంటి వారికి ఈ రోజు మమ్మల్ని గురించి మాట్లాడే హక్కు ఉందా? అలాగే జలయజ్ఞం, జల చైతన్యం , నిజాం షుగర్స్, ఎక్సైజ్ శాఖలో, గతంలో జరిగిన టెండర్స్‌కు సంబంధించి మీకు ఒక కాపీ పంపిస్తాను. అధ్యక్షా, కాంట్రక్టరును బెదిరించి కారు కొనుగోలు, గోపాల్ మిత్ర స్కీమ్‌లో దేశం నేత రింగ్, జూరాల ప్రాజెక్టుకు దేశం ఎమ్.ఎల్.ఎ టెండర్, తెలుగు తమ్ముళ్లను కోట్లకు పడగలెత్తిస్తున్న కెసి కెనాల్ ఆధునీకీకరణ, జూరాల టెండర్లలో మీళ్ల మళ్లీ దేశం నేత జోక్యం , ఎం.ఎల్.ఏ నాయకత్వాన కాంట్రాక్టర్స్ రింగ్, అస్మదీయ కాంట్రాక్టర్లకు కె.సి. కెనాల్ పనులు, కె.సి.కెనాల్ టెండర్లలో దేశం నేతల దౌర్జన్యాలు, కె.సి కెనాల్ టెండర్లలో దేశం నేతల అక్రమాలు, కె.సి కెనాల్ పనుల్లో కొద్ది మంది కాంట్రాక్టర్లకే టెండర్స్ , జూరాల టెండర్స్ పంచుకున్నారు. జూరాల టెండర్స్‌ను ప్యాకేజీ వారీగా పంచుకున్న కాంట్రాక్టర్స్, మహబూబ్‌నగర్ జిల్లాలో సీనియర్ మంత్రి అల్లుడికి ఒక ప్యాకేజి. అన్ని ప్యాకేజీలకు 4 నుండి 7 శాతం ఎక్సెస్, టెండర్స్ కైవసానికి దౌర్జన్యాలు, ముఠాలు రింగ్ దాడిలో శ్రీశైలం టెండర్స్, కె.సి. కెనాల్ టెండర్లలో గోల్‌మాల్, నిబంధనలకు విరుద్ధంగా కె.సి. కెనాల్ పనులు, జూరాల టెండర్లకు కాంట్రాక్టర్స్ రింగ్, ముఠా నాయకులకు 34 కోట్లు ముడుపులు, కె.సి. కెనాల్ టెండర్లలో మాయాజాలాలు, ఎస్.ఆర్.బి.సి టెండర్స్‌లో సిండికేట్ విజయం, ప్రభుత్వ ఖజానాకు ఏడు కోట్ల గండి, ఇదేమి పన్నాగం, నిఘా నివేదిక పై దగా, అవినీతి కాంట్రాక్టర్‌కు మంత్రి అండ, ఇంజనీరుకు పదోన్నతి, ఇంకొక జూరాల టెండర్లలో రింగ్, బహిరంగంగా వాగ్వివాదం, జూరాల టెండర్లలో అక్రమాలు, కె.సి.కెనాల్‌లో మళ్లీ అక్రమాలు, కె.సి. కెనాల్ లో మళ్లీ గోల్‌మాల్, అసలే ఎక్కువ ఆ పై కమీషన్, కోటి ఇరవై లక్షల హాం ఫట్, కె.సి. కెనాల్ పనులలో గోల్‌మాల్, కాంట్రాక్టర్లపై ఎం.ఎల్.ఏ ఫ్యాక్షనిస్టుల జులుం, రద్దు చేసినా, OK అన్నా క్యాష్ వచ్చింది. కాంట్రాక్ట్ ఇచ్చినా, క్యాన్సిల్ చేసినా క్యాషే అని ఈనాడులో వచ్చింది. సిండికేట్ వార్తలో వచ్చింది. కె.సి. కెనాల్ ఆధునికీకరణ పనులపై ప్రయోగాలు, కె.సి. కెనాల్ కాల్వ టెండర్లలో అధికార పార్టీ నాయకుల సిండికేటు, అక్కంపల్లికి కాంట్రాక్టర్ల రింగ్ ఇలా ఉన్నాయి. వీళ్ల భాగోతాలు ఒక కాపీ మీకు కూడా పంపిస్తాను. మీరు చేసిన దురాగతాలు గత తొమ్మిది సంవత్సరాలలో నీటిపారుదల రంగాన్ని ఏ విధంగా నాశనం చెయ్యాలో ఆ విధంగా సర్వ నాశనం చేశారు.

మ.1.30

అధ్యక్షా, వీరికి వ్యవసాయం శుద్ధ దండుగ అన్న మాజీ ముఖ్యమంత్రి గారు ఏఐబిపి., క్రింద నిధులు విడుదల చేస్తే రాష్ట్రానికి యుటిలైజ్ చేయనందున ఇప్పుడు మా ప్రభుత్వం ప్లాన్ సైజ్ కట్ చేసిన విషయం వాస్తవం కాదా అని చెప్పి మిమ్మలను అడుగుతున్నాను. ఏఐబిపి., క్రింద గత ప్రభుత్వం స్టేట్‌కి యుటిలైజ్ చేయలేదని ఈ సంవత్సరం మన ప్లాన్ సైజులో ప్లానింగ్ కమీషన్ కట్ చేసింది. CADA grants allotted by the Central Government was not utilised by the previous Chandrababu regime. అధ్యక్షా, '' కాడా '' నిధులు వస్తే, ఆ నిధులను ఉపయోగించి ఎక్కడైనా ఆయకట్టు ప్రాంతంలో రోడ్లు వేసి అభివృద్ధి చేయాలనే ఆలోచన గత ప్రభుత్వానికి లేదా అని చెప్పి నేను అడుగుతున్నాను. ఇక్కడ చిత్తశుద్ధితో మన ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు, దయచేసి మీరు కూడా ఈ పాయింట్ వినాలి. ఎవరైనా, ఏ వ్యక్తి అయినా చిత్తశుద్ధితో వున్నప్పుడు ఒక పని చేసే దానికి beg, borrow or steal. దానిని చిలవలు, పలవలు చేసి దొంగతనం అంటారా ఎవరైనా నిజంగా? వారికి ఆలోచన వుందా? అసలు ఈ రాష్ట్రం బాగుపడాలనే ఆలోచన మీకు వుందా? 'Beg, borrow or steal'. అన్న దానికి మీకు అర్థం తెలుసునా? దానిలో చిత్తశుద్ధి వుండాలనే విషయం మీకు తెలుసునా? మీరు ఈ రాష్ట్రంలో నీటి పారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. ఈ రోజు మాప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ప్రాజెక్టులను నిర్మించి, రాష్ట్రంలోని కరువు రక్కసిని శాశ్వితంగా పారద్రోలాలనే ఆలోచనతో వుంటే మీరు ప్రతి విషయాన్ని రాజకీయం చేసి గత ఆరు నెలలుగా ఈ రాష్ట్రంలో ప్రాజెక్టుల పురోగాభివృద్ధి సాధించలేక పోవడానికి కారణం మీరు కాదా అని చెప్పి నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్లు ఒకటే ఆలోచన పెట్టుకున్నట్లుగా నాకు కనబడుతుంది. ఇంత పెద్దయెత్తున ప్రాజెక్టులను చేపట్టి కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం చేపట్టి రాష్ట్రంలోని నీటి కొరతను తీర్చాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి గారికి తెలిసి అన్నారో, లేదో గాని ఆయన కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ పట్టుకొచ్చారు. కావేరి, గంగా అనుసంధానం కావాలని చెప్పిన మహానుభావుడాయన. అసలు ఆయనకు ఏమీ తెలియకుండా కావేరి, గంగా ఎట్లా అనుసంధానం చేయాలనే ఆలోచన లేకుండా కావేరీ, గంగా అనుసంధానం కావాలని చెప్పి చంద్రబాబు గారు ఈ రోజు కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్‌ను పట్టుకొని కృష్ణా, గోదావరికి అనుసంధానం వద్దని చెప్పి అంటారు. అధ్యక్షా, ఇది ఎంత అవాస్తవమో మీకు తెలియాలి. ఒకటి నేను చెప్పదలచుకున్నాను. దయచేసి మీ చేత కాకపోతే వూరుకోండి. మాకు ఏమీ సహాయం చేయవద్దు. వారు ఎంత చిత్తశుద్ధితో ఆ మాట అన్నారో మీరు అర్థం చేసుకోండి ఖ్రజ ఛౌటటౌశీ ొట ట్బ్రుజూ అని. ఎంత చిత్తశుద్ధితో వారు ఈ ప్రాజక్టుల నిర్మాణం చేపట్టి కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం పూర్తి చేసి కోస్తా ఆంధ్రాలోని అప్‌ల్యాండ్ ఏరియాలతోబాటు రాయలసీమలో నిత్యం కరువుకు గురయ్యే ప్రాంతాలను సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేయాలనే ప్రయత్నం చేస్తూ వుంటే మీరు ప్రతి రోజూ బురదచల్లే కార్యక్రమాన్ని మానుకోండి. దయచేసి మీరు ఏమీ సహాయం చేయకపోయినా మా ప్రభుత్వం చేసే జల యజ్ఞాన్ని ఆహ్వానించండి. మీకు తెలుసో, తెలియదో కాని పులిచింతల ప్రాజెక్టుకు ఆల్‌రెడీ అక్కడి ఆయకట్టు రైతులు ఎకరానికి ఒక బస్తా చొప్పున ఐదు సంవత్సరాల వరకూ ఇస్తున్నారంటే వారు ఎంత ఉత్సాహంగా ఈ జల యజ్ఞంలో పాలుపంచుకుంటున్నారో దయచేసి ఊహించండి, సహకరించండి. సుప్రీంకోర్టుకు వెళ్లండని నిన్న మీ నాయకుడు చెప్పాడు. సిబిఐ., ఎంక్వయిరీ వేయాలని అన్నారు. Everything is transparent. ఎందుకండీ సిబిఐ., ఎంక్వయిరీ? ఏముందని సిబిఐ., ఎంక్వయిరీ వేసేది? Everything is transparent. అట్లాగే మీరు సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లమని అన్నారు. ఫస్ట్ జడ్జిమెంట్ వచ్చినప్పుడు చంకలు గుద్దుకొని కూర్చొన్నారు. సెకండ్ జడ్జిమెంట్ వచ్చినప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లమన్నారు. ఈ విషయంలో మా ముఖ్యమంత్రి గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. సుప్రీం కోర్టుకు వెళితే డిలే అవుతుంది, ఈ ప్రాజెక్టులు పూర్తి కావని చెప్పి సుప్రీం కోర్టుకు వెళ్లలేదు. High powered empowered committeeని వేయమన్నారు. హైకోర్టు క్యాటగారికల్లీ చెప్పింది. ఇప్పుడు వున్న టెక్నికల్ ఎవాల్యుయేషన్ కమిటీ, ఎంపవర్డ్ కమిటీ ఏవైతే వున్నాయో ఆ రెండు కమిటీలు చక్కగా పనిచేస్తున్నాయి. ఆ కమిటీ ఆధ్వర్యంలోనే మీరు ఫ్రెష్‌గా నోటిఫికేషన్ పిలిచి పని చేయండని చెప్పి హైకోర్టు క్యాటగారికల్లీ చెప్పింది. ఎట్లా అధ్యక్షా? హైకోర్టు చెప్పిన దానికి వక్రభాష్యాలు చెబుతూ నీటిపారుదల రంగములో ఎటువంటి అభివృద్ధి సాధించవద్దనే ఆలోచన మీకు వుంటే అది తప్పు అని నేను అంటాను. నాలుగైదు పాయింట్స్ చెబుతాను. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వుండగా ఎప్పుడూ కూడా వారికి రైట్ టు ఇన్‌ఫర్‌మేషన్ ఆలోచన ఎప్పుడూ కూడా కలగలేదు. ఈ రోజున కలిగింది రైట్ టు ఇన్‌ఫర్‌మేషన్. It shows the character of a person.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: It is a bad practice. You address the Chair. You cannot distract the attention of the Members all the time.

శ్రీ డి.యల్. రవీంద్రారెడ్డి : గతంలో ఆయన నీరు-మీరు, జన్మభూమి, పనికి ఆహార పథకం, జల యజ్ఞం, జల చైతన్యమని పన్నెండు వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు. దానిలో శ్రమ దానం అనే దాని గురించి మనందరకూ తెలుసు. మనందరకూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. మీరు అందరినీ శ్రమ దానం చేయమని అన్నారు. ఇప్పుడు మన ప్రాజెక్టులకు శ్రమదానం చేస్తారంట. మీరు వూరుకుంటే చాలు. మీరు, బాబు శ్రమదానం చేయవలసిన అవసరం లేదు. మీరు మీ పలుకుబడిని ఉపయోగించి రైతాంగాన్ని ఆదుకొనేందుకు మీవంతు సహాయంగా మామీద రాళ్లు వేయకుండా వుంటే చాలు, మీ సహాయం మాకు అక్కరలేదు. మీ శ్రమదానం మాకు అవసరం లేదని కోరుకుంటూన్నాను. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో వున్నప్పుడు అని ఒక స్కీం పెట్టారు. దానిని కాంపెన్‌సేషన్ కరప్షన్ స్కీం (సిసియస్) అంటారు. ఎందుకు చెబుతున్నానంటే not in a lighter vein, in a serious way, I am telling. మనందరమూ చూశాము 1994 నుండి

1999 వరకు ఈ రాష్ట్రంలో ఏ విధంగా యల్ అండ్ టి., భూములు ఇచ్చారో, ఏ విధంగా ఈక్విటీ తీసుకున్నారో. మామూలుగా 50,50 శాతంగా ఈక్విటీ వుండాల్సింది 10 శాతం తీసుకున్నారు. ఏ విధంగా మిగతా పనులు ఇచ్చారో, ఏ విధంగా విలువైన భూములను ధారాదత్తం చేశారో. ఈ విధంగా చేస్తే ఎట్లా అని మనం అడిగాము. అప్పుడు మీరేమి చెప్పారంటే కాంట్రాక్టర్లకు లేక యల్ అండ్ టికో లేక ఇంకెవరికో వర్క్ రాకపోతే మీకు ఎందుకు ఇంకొక వర్క్ ఇప్పిస్తానంటే compensatory corruption scheme అన్నమాట. This system has been introduced by Mr.Chandrababu Naidu, not by any other person in the country. He has introduced the Compensatory Corruption Scheme. మీకు చిత్తశుద్ధి లేకనే మేము చేసిన ప్రయత్నాన్ని వమ్ము చేయాలనే పద్ధతిలో భాగంగా కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఈ రోజున తెచ్చారు మీరు. ఎప్పుడూ ముఖ్యమంత్రి గారు కృష్ణా, గోదావరి నదీ జలాల అనుసంధానం చేస్తామని చెబితే అనుసంధామని చేస్తామని మీరు ఎప్పుడూ కూడా చెప్పలేదు. ఈ రోజున మీ స్టాండ్, మీ డొల్లతనం బయటపడింది. మేము కృష్ణా, గోదావరి నదుల అనుసంధానానికి వ్యతిరేకమని చెప్పారు. తొమ్మిది సంవత్సరాలు మీరు అధికారంలో వున్నారు, మీరు ఎప్పుడూ చేయలేదు. హోస్పేట నుండి హెచ్.యల్.సికి వచ్చే కెనాల్‌కు ఫ్రీక్వెంట్‌గా గండ్లు పడుతున్నాయని వాళ్లు 2,800 క్యూసెక్కులు వదిలినా మన బోర్డర్‌కు వచ్చేసరికి పదిహేను, పదహారు వందల క్యూసెక్కులు వస్తున్నాయని కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడి హోస్పేట డ్యాం నుండి హెచ్‌యల్‌సి కెనాల్‌కు లైనింగ్‌కి మన ముఖ్యమంత్రి గారు ఒప్పించారు. ఆ కార్యక్రమం కూడా త్వరలోనే టేకప్ చేస్తారని చెప్పి మీ ద్వారా విన్నవించుకుంటున్నాను. అంటే మంచిపని చేసినప్పుడు మీరు అప్రిషియేట్ చేయరు. ఒక మంచి చేసినప్పుడు రైతాంగానికి మేలు చేసేందుకు ఏదైనా ప్రయత్నం చేస్తే మీరు బురద చల్లడం తప్పితే మీ జీవితంలో మీరు ఎప్పుడూ అప్రిషియేట్ చేయరు. మీరు చేసిన ఘనకార్యాలు, మీరు చేసిన అవకతవక పనులు, మీరు చేసిన అవినీతి పనులు చెబితే చర్విత చరణం అవుతుంది.

మ.1.40

అధ్యక్షా, నిన్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడడుతూ, ఒక విషయం చెప్పారు. నీటి పంపకాలు, నీటి కేటాయింపులలో అప్పుడెప్పుడో మీరంతా సర్‌ప్లస్ వాటర్ కావాలని ఎజిటేట్ చేసారని చెప్పి అన్నారు. వాస్తవమే! If the water is available, we will definitely give. నీళ్లు లేకపోతే అస్యూర్డ్ వాటర్, సర్‌ప్లస్ వాటర్ అనే చర్చ ఎందుకు వస్తుంది? 2001 నుండి ఇప్పటివరకు చూస్తున్నాం, వాళ్లు కళ్లు మూసుకొని నిద్రపోవడం వల్ల ఆల్మట్టి డ్యాం వచ్చింది. కృష్ణా ,గోదావరి డెల్టా రాయలసీమ సఫర్ అవుతోంది, దానిని అధిగమించేందుకు నీటి పంపకాల కన్నా ముఖ్యంగా ప్రస్తుతం గోదావరి నుండి సముద్రంలోకి కలసిపోయే మూడు వేల టి.యం.సిలను మనం సద్వినియోగం చేసుకున్నాము. నీటి వాటాల మట తరువాత మాట్లాడుకుందామని చెప్పి మా ముఖ్యమంత్రి గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. అది కూడా ఆలోచించకుండా దానిని దృష్టిలో పెట్టకుండా చంద్ర బాబు నాయుడు గారేమో, నీటి వాటాలు పంచకుండా ఏ ప్రాంతానికి ఏ నీటి వాటాలు వస్తాయని తెలియకుండా ఏ విధంగా డీల్ చేస్తారని అంటున్నారు. నీటి వాటా పంపకంలో వాళ్లు అప్పుడు కళ్లు తెరవ లేదా? ఆల్మట్టి కట్టినప్పుడు ఆలోచించలేదా? వారు చేసిన తప్పులకు ఈనాడు రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలనే దృక్పథంతో కృష్ణా, గోదావరి అనుసంధానం ఒక్కటే మార్గమని చెప్పి, సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని మళ్లించి తీసుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదని, ఆలోచనతో ఈ పని చేస్తున్నాం తప్ప, నీటి వాటాల ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నం అయితే చాలా ఇబ్బందులు వస్తాయని చెప్పి, ఉన్న నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పి మనవిచేస్తున్నాను. జనార్థన రెడ్డి గారు ఒక మాట చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు కోట్ చేస్తూ వార్తలో మీ ఎం.పి గిరిష్ సాంఘీ రాసాడని చెప్పి అన్నారు. అదే వార్తలో ఏ.వి.కె. ప్రసాద్ గారు రాసారు. ఎంత బాగా రాసారంటే, గతంలో జరిగిన నీటిపారుదల రంగలో జరిగిన అవినీతి, ఈ ప్రపంచంలో ఈ భారతదేశంలో ఎక్కడా జరిగి ఉండదని రాసారు.

(తెలుగు దేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన రెడ్డిచే అంతరాయం)

టెండర్స్ అవినీతిలో దేశం ఘనులు. నేను వాస్తవాలు చదువుతున్నాను.

(అంతరాయం)

ఈనాడు పత్రికలో చూస్తే, ప్రాజెక్టులకు అవినీతి ఘనులు. ఈ పేపర్‌లో క్లియర్ కట్‌గా రాసారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నాకు అర్థం కానిది ఒకటి ఉంది. జనార్థన రెడ్డి గారు మాకు స్నేహితులా లేక చంద్రబాబు నాయుడు గారికి స్నేహితులా! సాఫీగా సాగి పోయే ఉపన్యాసాన్ని ఆయన ఆపుదామన్నా ఆగనివ్వకుండా, జనార్థన రెడ్డి గారు ఐదు నిమిషాలకు ఒకసారి అడ్డం తగిలి, అది చదువు, ఇది చదువు అని అన్నీ చదివిస్తున్నారు. ఇది న్యాయం కాదు.

(అంతరాయం)

MR. SPEAKER: It was only in a lighter way.

డా.ఎన్. జనార్థన రెడ్డి: సార్, ఇప్పుడు నాకు రెండు నిమిషాలు ఇవ్వండి. ఎందుకంటే ......

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రోశయ్య గారు లైటర్ వే లో చెప్పారు. There is nothing serious.

డా.ఎన్. జనార్థన రెడ్డి: నేను కూడా లైటర్ వే లోనే చెబుతాను. వార్త పేపర్ వాళ్ల ఎం.పికి సంబంధించినది.

(అంతరాయం)

నా మీద వాళ్లు పర్సనల్ అలిగేషన్స్ చేస్తున్నారు. డి.ఎల్. రవీందర్ రెడ్డి గారు పాత పాత పేపర్లు తీసుకొచ్చి చదువుతున్నారు. మేము కూడా చెప్పాలంటే, వెంకటేశ్వరా హౌసింగ్ సొసైటీ తన ఇంటి వెనుక .........

(మైక్ కట్ చేశారు)

మిస్టర్ స్పీకర్: రవీందర్ రెడ్డి గారు కన్‌క్లూడ్ చెయ్యండి.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి: జానర్థన్ రెడ్డి గారు, మీరు ఎప్పుడూ నా మీద ఏ ఆరోపణా చేయలేరు. మీ మీదైతే కొన్ని పందలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: రవీందర్ రెడ్డి గారు కన్‌క్లూడ్ చెయ్యండి.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి: సార్, వాళ్లు వార్త చదవొద్దు, ఈనాడు చదవండి అన్నారు. వార్తలో కూడా ఉంది చదువుతాను. ఎక్కువ టైమ్ తీసుకోను. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్న తపన కొద్దీ రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు హడావిడిగా ఉన్నా, నిర్ణయాల వెనుక లక్ష్యాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు కాని, ఇళ్లు కాలుతుంటే, బొగ్గులు ఏరుకున్న చంద్రన్న వ్యవహరిస్తున్నారని రాసారు. అందుకు సిగ్గు పడాలి వాళ్లు. ఇంక ఈనాడు విషయానికొస్తే, ప్రాజెక్టులకు అవినీతి ఘనులు,

గతంలో 9 సంవత్సరాలలో అక్కడక్కడా కొన్ని చేసిన పనులకు, నీటి పారుదల ప్రాజెక్టులంటే, క్షామ పీడిత సీమల జనావళి కలల పంట, నాడు అవే వారి కంటి మీద కునుకుని దూరం చేసి కంటెదుటే పీడకలగా మెలిపెడుతుంది. సాగునీటి విషయంలో ఒడ్డులిరుసుకొని ప్రవహిస్తున్న అవినీతి మృత్యువు సదృశ్యమై సామాన్య ప్రజానీకాన్ని భూతలం చేస్తుంది, ఒకొక్క ప్రాజెక్టుకీ ఒకొక్క వ్యధ, దండలో దారంలా అన్ని అవినీతి ప్రాజెక్టులు అంతు లేని కధ, సామాజిక బాధ్యత అంటే ఏమిటో తెలియని కాంట్రాక్టర్లు, అవినీతి తప్ప అంకిత భావం ఎరుగని అధికారులు, ప్రతి పనిలో జోక్యం చేసుకొని తమ పవిత్ర హక్కుగా భావించే పార్టీ నాయకులు, ఫ్యాక్షనిస్టులు వాళ్ల ప్రయోజనాలే పరిరక్షణ పరమావళిగా పావులు కదిపే రాజకీయ ఘనులు ప్రధాన పాత్రలుగా సాగునీటి ప్రాజెక్టులలో అక్రమాలు ఉన్నాయని చెప్పి ఈనాడు పత్రికలో రాసారు. వారు అధికారంలో ఉన్నప్పుడు వారు కట్టిన ప్రాజెక్టులు కొట్టుకొని పోతున్నప్పుడు రాసారు. వారి ఘన చరిత్ర ఎవరికీ తెలియనది కాదు. అందరికీ తెలుసు. వారు చేసిన ఘనకార్యాలను గుర్తించి ప్రజలు అక్కడ కూర్చోబెట్టారు, మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. దయచేసి, రాళ్లు వేయకుండా, అప్రీషియేట్ చేయాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Non-Official Resolution by Sri J. Ranga Reddy garu.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అనధికార తీర్మానం.

(అంతరాయం)

అభివృద్ధిలో మన రాష్ట్రం అసమానతలను అధిగమించి అభివృద్ధి చెందని ప్రాంతాలలోనే ప్రజల అశాంతిని తొలగించడానికై రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో అభివృద్ధి చెందని మండలాలను గుర్తించడానికి ఒక సాధికార కమీషన్ కమిటీని నియమించి రాష్ట్రంలో సమతుల్యమైన అభివృద్ధిని సాధించేందుకు అవసరమైన బడ్జెట్ మద్దతుతో కూడిన ప్రత్యేక ప్యాకేజీని రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని ఈ సభ ముందు ఈ అనధికార తీర్మానాన్ని పెడుతున్నాను.

MR. SPEAKER: The Resolution is moved.

Now, the House is adjourned to meet again at 8.30 A.M. on Monday, the 13th December, 2004.

(The House then adjourned at 2.49 P.M. to meet again at 8.30 A.M. on Monday, the 13th December, 2004.)